

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక




ఆదివారం 15-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 273 రూ॥ 6.00




# మింగింది కక్కాలే..

# నూక లేని బియ్యం పెట్టాలే!?










చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


## కాపాడిన "సీఎం రేవంత్ రెడ్డి"ముందు మోకరిల్లాలే!

## "మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి" ని అబాసుపాలు చేయాలని చూశారు!

## "నేటిధాత్రి" దెబ్బకు మిల్లర్లు విలవిల!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## "నేటిధాత్రి" కథనానికి ఢిల్లీలో "సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్" కేంద్ర సివిల్ సప్లై శాఖ మంత్రి "ప్రహల్లాద జోషి"తో మంతనాలు.

- మిల్లర్ల తరపున సీఎం రేవంత్ రెడ్డి "కేంద్రమంత్రి" కిమాట ఇచ్చారు?
- కాపాడిన సీఎం రేవంత్ రెడ్డి ముందు మోకరిల్లాలే!
- "ఢిల్లీ"లో రాష్ట్రం పరువు తీయాలని చూసిన మిల్లర్లు.
- రాష్ట్రంలో ప్రభుత్వాన్ని మోసం చేశామని ఒప్పుకోవాలె?
- "ఎఫ్ సిఐ" మేనేజర్ తో అడ్డదారి తొక్కుదాం అనుకున్నారు.
- అడ్డంగా ఇరికిన మిల్లర్లు.. మూసుకుపోయిన దొడ్డి దార్లు?
- బియ్యం లేని మిల్లర్లకు చుక్కలు!
- మిల్లర్ల దిమ్మ తిరిగి భైర్లు కమ్మిన కళ్ళు!
- తప్పు చేశామని ఒప్పుకోవాలె!
- ఢిల్లీలో రాష్ట్రం పరువు తీయాలని చూశారు?
- మంత్రి ఉత్తమ్ కుమార్ ను అబాసుపాలు చేయాలని చూశారు!





- "ఎఫ్ సిఐ జిఎం" తో మేనేజ్ చేయాలనుకున్నారు.
- ప్లాన్ ల మీద ప్లాన్ లు వేశారు!
- కోట్లలో బేరాలు చేసుకున్నారు!
- ప్రభుత్వం పరువు తీయాలని చూశారు.
- బకాయిలు ఎగొట్టి కోట్లు ఎగనామం పెడదామనుకున్నారు.
- పోయి పోయి "నేటిధాత్రి" కంట పడ్డారు!
- అడ్డంగా దొరికిపోయారు!

- పెడతామన్నా బియ్యం ఇప్పుడు పెట్టండి?
- 5శాతం కన్నా ఎక్కువ నూక లేకుండా బియ్యం రెడీ చేసుకోండి!
- ముందు నుయ్యి వెనుక గొయ్యి తప్పుకున్నారు!
- మిల్లర్ల తరుపున సిఎం. రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు!
- నిలుపుకోవాలంటే కోట్లు కావాలి.. లేదంటే ఊచలు లెక్కించాలి?
- మిల్లులు మూసుకోవాలి.. ఆస్తుల జప్తుకు తలొగ్గాలి!

హైదరాబాద్, నేటిధాత్రి:

అత్యాశ కొంపకు చేటు అని పెద్దలు ఎప్పుడో చెప్పారు. కాని రాష్ట్రంలో బాయిల్డ్ రైస్ మిల్లర్లు పట్టించుకోలేదు. అందినంత దండుకుందా మనుకున్నారు. దోచుకుం దామనుకున్నారు. దాచుకుందా మనుకున్నారు. కోట్లు కూడబెట్టుకుందామనుకున్నారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నామన్న భయం కూడా లేకుండా బియ్యం బుక్కేశారు. అధికారుల అండతో, కావాల్సినన్ని వడ్లు పెట్టుకున్నారు. బియ్యం చేసి అమ్ముకున్నారు. కాని కేంద్రం ఏం చెబుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఏం ఆదేశాలిస్తోందన్నది అసలే పట్టించుకోలేదు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న సివిల్ సప్లయ్ అధికారుల్లో కొంత మంది అవినీతి పరుల మూలంగా ఏకంగా రాష్ట్ర ప్రభుత్వానికే చెడ్డ పేరు వచ్చేలా చేశారు. కేంద్రం ముందు రాష్ట్ర ప్రభుత్వం పరువు తీసేలా వ్యవహరించారు. దాంతో సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంజాయిషీ చెప్పుకోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. ఇది దురదృష్టకరం. బాయిల్డ్ రైస్ మిల్లరు చేసిన తప్పుకు ప్రభుత్వం సమాధానం చెప్పుకోవాల్సి రావడం విచార కరం. ఒక రకంగా చెప్పాలంటే సిఎం. రేవంత్ రెడ్డి స్ధానంలో మరే ఎవరున్నా మిల్లర్ల తాట తీసేవారు. వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపేవారు. వారి ఆస్ధులు జప్తు చేయించేవారు. మిల్లులు మూసేయించేవారు. కాని మానవత్వం ప్రదర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బాయిల్డ్ రైస్ మిల్లర్లు క్షమాపణలు చెప్పుకోవాలి. భవిష్యత్తులో అలాంటి తప్పులు చేయమని వేడుకోవాలి. కొంత మంది అక్రమ బాయిల్డ్ మిల్లర్లు చేసిన పొరపాటుకు సిఎం. రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు కేంద్రాన్ని ఒప్పించేందుకు నానా తంటాలు పడాల్సివచ్చింది. అయినా కేంద్రం ఇంకా ఒప్పుకుంటున్నందన్న నమ్మకం కూడా లేకుండా వుందని తెలుస్తోంది. అయినా కేంద్రం గత కొన్ని సంవత్సరాలుగా బాయిల్డ్ రైస్ తీసుకోమని ఖచ్చితంగా చెబుతూనే వస్తోంది. అయినా రాష్ట్రంలోని సివిల్ సప్లయ్ అదికారులు బాయిల్డ్ రైస్ మిల్లర్లకు వడ్లు ఎలా కేటాయిస్తున్నారు? ఎందుకు కేటాయిస్తున్నారు? పైగా పరిమితికి మించి ఎందుకు వారికి వడ్లు దారాదత్తం చేస్తున్నారు. ఆఖరుకు ఏమైంది. సివిల్ సప్లైశాఖ కొంత మంది మిల్లర్లకు కేటాయించిన 15లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పక్కదారి పట్టించారు. వడ్లను బియ్యం చేసి అమ్ముకున్నారు. ఎప్పటిలాగానే మొత్తం బియ్యం మాయం చేశారు. ప్రభుత్వానికి తీరిక లేదనుకుంటున్నారు. ప్రజా సమస్యల ముందు తమ విషయాలు ప్రస్తానవకు రావనుకున్నారు. బియ్యం అమ్ముకొని తిన్నా పట్టించుకోరనుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ తంతు జరుగుతూనే వుంది. కాని ఇప్పుడు మెడమీదకు వస్తుంతదని ఊహించలేదు. దాని నుంచి తప్పించుకునేందుకు ఓ ఎత్తుగడ వేశారు. ప్రభుత్వం కళ్లు కప్పి వారి బండారం బైట పడకుండా చూసుకుందామనుకున్నారు. కాని కదరలేదు. ఆ విషయం నేటి ధాత్రి దృష్టికి వచ్చింది. బాయిల్డ్ రైస్ మిల్లర్ల వ్యవహారం

మిగతా 12లో




# నేటిధాత్రి
తెలుగు వార్త పత్రిక

ఆదివారం 15-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 273 రూ॥ 6.00





21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి

# 21వ వసంతపు తోరణం

చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "20 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ "21 వ వసంతం" లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



వసంతాల అక్షరోద్యమం



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

Corporate Office Address :

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034




నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

తెలుగు వార్తా పత్రిక

21st ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం



## న్యాయవాదులకు ఆహ్వానం

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాలలో 21 సంవత్సరాల అనుభవం కలిగిన "నేటిధాత్రి" పత్రికలో "లీగల్ టీం" లో చేరడానికి జిల్లాల వారీగా ఐదు సంవత్సరాల అనుభవం కలిగిన ఆశావాహులైన న్యాయవాదులకు ఆహ్వానం.

ఆసక్తి కలిగిన న్యాయవాదులు బయోడేటాను కింది నెంబర్లకు వాట్సప్ ద్వారా పంపించగలరు.

"నేటిధాత్రి" కార్యాలయము. రోడ్ నెం. 3, బంజరహిల్స్,హైదరాబాద్

9908658888, 9989138678, 6281849354



ఆదివారం 15-02-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 21 సంచిక : 273 రూ॥ 6.00




## రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

- అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం
- ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరిగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి

04 లో

## రైతుల సంఘాల పేరుతో రాహుల్ భేటీ కృత్రిమం

### రంగస్థలం నిరర్వహించారంటూ కేంద్రమంత్రి విమర్శలు

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

లోక్‌సభ ఆవరణలో రైతు సంఘాల నేతలతో శుక్రవారం కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ సమావేశమైన సంగతి తెలిసిందే. పార్లమెంట్ భవన సముదాయంలో జరిగిన ఈ భేటీలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం, రైతులు, రైతు కూలీల జీవనోపాధిని కాపాడడంపై చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో రైతులతో రాహుల్ భేటీ.. నకిలీ సమావేశం అంటూ బీజేపీ



నేతలు విమర్శించారు. రాహుల్ నిర్వహించిన మీటింగ్ కృత్రిమమైనది, అలానే ఆధారం లేనిదంటూ బీజేపీ నేతలు

04 లో

## కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీదే



- కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం
- ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలు
- కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్, నేటిధాత్రి:

అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా

04 లో

## చక్రం తిప్పిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

### కామారెడ్డిలో హంగ్‌తో అస్పష్టత



నిజామాబాద్, నేటిధాత్రి:

టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సొంత మండలం భీంగల్‌లో చక్రం తిప్పారు. రెండు రోజుల ముందు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దీంతో ప్రజాపాలనకు జనం జైకొట్టారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి భీంగల్ మున్సిపాలిటీని సవాల్‌గా తీసుకున్నా సక్సెస్ కాలేకపోయారు. బీఆర్ఎస్ నాలుగు స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆర్మూర్ మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరేయడానికి ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి సర్వశక్తులు ఒడ్డినా 8 చోట్ల మాత్రమే గెలుపు సాధించగలిగారు. 19 స్థానాలు దక్కించుకొని కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్ సొంతం చేసుకుంది. రెబెల్స్ పోటీలో లేకుంటే మరో మూడు వార్డులు

04 లో

## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు



- ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే
- అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం
- మీడియాతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్

04 లో

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు.

## రైతుభరోసా విడుదలకు రంగం సిద్ధం

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ ప్రభుత్వం త్వరలోనే రైతులకు శుభవార్త చెప్పనుంది. మున్సిపల్ ఎన్నికల పక్రియ ముగిసిన వెంటనే రైతు భరోసా పథకం కింద పెట్టుబడి సాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయాలని నిర్ణయించింది. యాసంగి సీజన్‌కు సంబంధించి.. రైతు భరోసా నిధుల విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఎకరానికి రూ.6,000 చొప్పున అర్హులైన రైతులకు ఈ సాయాన్ని అందించనున్నారు. ఇందుకు ఫిబ్రవరి 17 తేదీని ముహూర్తంగా నిర్ణయం చేసినట్లు తెలుస్తోంది. రైతు భరోసా నిధుల విడుదలతో పాటు స్థానిక ఎన్నికలకు సంబంధించిన అంశాలపై సిఎం రేవతం చర్చించే అవకాశం ఉంది. అలాగే జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నిర్వహణకు కూడా ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు



తెలుస్తోంది. మున్సిపల్ ఎన్నికల విజయం తర్వాత కాంగ్రెస్ పార్టీ మరింత బలంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పాల్గొనేందుకు ప్రణాళికలు రచిస్తోంది.

# అభివృద్ధి సంక్షేమం జోడెడ్లలా పరుగులు




## రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు

- రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు
- మూలధన వ్యయం రూ. 53,915 కోట్లగా అంచనా
- రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు
- విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు
- రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు
- ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు
- జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు
- మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రూ.9,906 కోట్లు
- అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు
- పోలవరం రూ.6,105 కోట్లు కేటాయింపు
- విభజన సమస్యలతో పాటు, గత ఐదేళ్ల నష్టాలను అధిగమించేలా ముందుచూపు
- బడ్జెట్ అంటే కేవలం లెక్కలు మాత్రమే కాదు
- బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

అమరావతి, నేటిధాత్రి:

2026-27కు సంబంధించిన వార్షిక బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.3,32,205 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు ఏపీ అసెంబ్లీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెడ్ల



బండిల పరుగులు పెట్టించాలనే సంకల్పం లాంటిదని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. వరుసగా మూడోసారి ఆయన బడ్జెట్‌ని

## రాయలసీమ ముఖచిత్రం మార్చింది తామే

- సీమ హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయింపు
- అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీగా అబివృద్ధి
- మీడియాతో చంద్రబాబు వెల్లడి

04 లో

అమరావతి, నేటిధాత్రి:

రాయలసీమ ముఖచిత్రం మార్చింది తామేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు 30వేల కోట్లు కేటాయించడం పట్ల

## బడ్జెట్ ప్రతులకు దుర్గమ్మ సన్నిధిలో పూజలు



అమరావతి, నేటిధాత్రి:

ఏపీ అసెంబ్లీలో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిం. ఈ సందర్భంగా

05 లో

## ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ

- అది వారసత్వంగా వస్తున్న ప్రక్రియ
- ఉన్నంతలో మెరుగైన బడ్జెట్ అందించాం
- బడ్జెట్‌పై సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు

అమరావతి, నేటిధాత్రి:


ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. ఇబ్బందులు అధిగమించి ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పారు. ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ అనేది



వారసత్వంగా వచ్చింది. కేంద్ర సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం. వ్యవసాయం, సేవారంగాల

05 లో

## అభివృద్ధి జరిగితే ఆదాయం పెరగాలి



- ఆదాయం పడిపోవడం దేనికి చిహ్నాహం
- బడ్జెట్ ప్రజాసంక్షేమానికి తోడ్పడేలా లేదు
- సిపిఎం కార్యదర్శి శ్రీనివాసరావు విమర్శలు


విజయవాడ,నేటిధాత్రి:

2026-27 రాష్ట్ర బడ్జెట్‌పై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు.. తీవ్ర విమర్శలు గుప్పించారు ఈబడ్జెట్ రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయానికి తోడ్పడేలా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చెప్పిన 'వికసిత ఆంధ్రప్రదేశ్' నినాదం మాటల్లో గొప్పగా ఉన్నప్పటికీ, అమలులో శూన్యంగా ఉందని



05 లో

## బడ్జెట్ అంతా అంకెట గారడీ



- ప్రజలకు ఉపయోగపడేలా లేదు
- ప్రజల ఆసక్తిని నీరుగార్చిన బడ్జెట్
- విమర్శలు గుప్పించిన వైసిపి నేత బొత్స

అమరావతి, నేటిధాత్రి:

2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్

05 లో



# అభివృద్ధి సంక్షేమం జోడెడ్లలా పరుగులు



## రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రతిపాదనలు

- రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు
- మూలధన వ్యయం రూ. 53,915 కోట్లుగా అంచనా
- రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు
- విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు
- రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు
- ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు
- జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు
- మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రూ.9,906 కోట్లు
- అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు
- పోలవరం రూ.6,105 కోట్లు కేటాయింపు
- విభజన సమస్యలతో పాటు, గత ఐదేళ్ల నష్టాలను అధిగమించేలా ముందుచూపు
- బడ్జెట్ అంటే కేవలం లెక్కలు మాత్రమే కాదు
- బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్


అమరావతి, నేటిధాత్రి:
2026-27కు సంబంధించిన వార్షిక బ్జడెట్‌ను ప్రవేశపెట్టారు. రూ.3,32,205 కోట్లతో బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నట్లు ఏపీ అసెంబ్లీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమాన్ని జోడెడ్ల బండిలా పరుగులు పెట్టించాలనే సంకల్పం లాంటిదని మంత్రి పయ్యావుల పేర్కొన్నారు. వరుసగా మూడోసారి ఆయన బడ్జెట్‌ని ప్రవేశ పెట్టారు. ఒకసారి ఒటాన్ అకౌంట్ బడ్జెట్.. రెండు సార్లు పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రవేశ పెట్టారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన పయ్యావుల.. రెవెన్యూ వ్యయం రూ. 2,56,143 కోట్లు, మూలధన వ్యయం రూ. 53,915 కోట్లగా అంచనా వేశారు. రెవెన్యూ లోటు రూ. 22,002 కోట్లు, ద్రవ్య లోటు రూ. 75,868 కోట్లగా అంచనా వేశారు. అయితే, రాష్ట్ర రెవెన్యూ లోటు గణనీయంగా తగ్గింది అని ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. 2025-26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ. 41, 118.36 కోట్లుకు చేరింది. 2026-27 బడ్జెట్ అంచనాల ప్రకారం రెవెన్యూ లోటు రూ. 22, 002.50 కోట్లు ఉంది. 2025-26 రివైజ్డ్ అంచనాల ప్రకారం రూ. 80,567.47 కోట్ల ద్రవ్య లోటుగా నమోదు అయింది. ఇక, 2026-27బడ్జెట్ అంచనాల ప్రకారం ద్రవ్య లోటు రూ. 75,868.09 కోట్లుగా ఉండొచ్చని అంచనా. 2026-27 వార్షిక బ్జడెట్: రూ.3,32,205 కోట్లు కాగా, రెవెన్యూ వ్యయం: రూ.2,56,143 కోట్లు,మూలధన వ్యయం: రూ.53,915 కోట్లు,రెవెన్యూ లోటు: రూ.22,002 కోట్లు,ద్రవ్య లోటు: రూ.75,868 కోట్లుగా చూపారు. ప్రధానంగా రాజధాని అమరావతి నిర్మాణానికి రూ.6,000 కోట్లు, విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్లు, రోడ్లు, పోర్టు, ఎయిర్‌పోర్టులకు రూ.13,546 కోట్లు, 'వీబీ జీ రామ్ జీ'కి రూ.8,365 కోట్లు, గృహ నిర్మాణ రంగానికి రూ.5,451 కోట్లు, పరిశ్రమలకు రూ.3,161 కోట్లు కేటాయిస్తున్నట్లు తెలిపారు. సర్దుబాటు నిధి రూ.1,500 కోట్లు, స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు, ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు, జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు కేటాయించారు. మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రూ.9,906 కోట్లు, అన్నదాత సుఖీభవకు రూ.6,600 కోట్లు, పోలవరం రూ.6,105 కోట్లు, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన రూ.1,927 కోట్లు, ధరల స్థిరీకరణ నిధి రూ.500 కోట్లు, మత్స్యకార సేవలో రూ.260 కోట్లు, పంటల బీమా రూ.250 కోట్లు, పీఎం కృషి సించాయి యోజన రూ.190 కోట్లు కేటాయించారు. సంక్షేమ పథకాలు, కార్యక్రమాలకు కేటాయింపులు పరిశీలిస్తే ...ఎన్టీఆర్ భరోసా - రూ.27,719 కోట్లు,దీపం 2.0 - రూ.2,601 కోట్లు, వివిధ వర్గాలకు ఆర్థిక మద్దతు - రూ.2,320 కోట్లు, స్త్రీశక్తి - రూ.1,420 కోట్లు, వీకర్ సెక్షన్లకు సబ్సిడీ, ఉచిత విద్యుత్ - రూ.600 కోట్లు, ఆటో డ్రైవర్ల సేవలో - రూ.450 కోట్లు, తల్లికి వందనం రూ.9,668 కోట్లు
స్త్రీ, శిశు సంక్షేమం రూ.4,581 కోట్లు,ఉపకార వేతనాలు రూ.3,836 కోట్లు ,సమగ్ర శిక్ష రూ.2,946 కోట్లుఉన్నత విద్య రూ.2,566 కోట్లు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం- రూ.2,161 కోట్లు ,మనబడి మన భవిష్యత్ రూ.1,500 కోట్లు, నైపుణ్యాభివృద్ధి కిరూ.1,232 కోట్లు,పీఎం స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా రూ.707 కోట్లు, సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్రకు రూ.654 కోట్లు, యువత, క్రీడలు రూ.438 కోట్లు
కేటాయించారు. శాఖల వారిగా బ్జడెట్ కేటాయింపులు పరిశీలిస్తే... వ్యవసాయ అనుబంధ రంగాలు - రూ.13,598 కోట్లు, పంచాయతీరాజ్ శాఖ - రూ.22,942 కోట్లు, మున్సిపల్ శాఖ - రూ.14,539 కోట్లు
జలవనరుల శాఖ - రూ.18, 224 కోట్లు, పాఠశాల విద్యాశాఖ - రూ.32,308 కోట్లు, ఇంధన శాఖ - రూ.13,934 కోట్లు, సాంఘిక సంక్షేమ శాఖ - రూ.11,118 కోట్లు, కార్మిక శాఖ - రూ.735 కోట్లు, గృహ నిర్మాణ శాఖ - రూ.6357 కోట్లు, రోడ్లు, భవన నిర్మాణాల శాఖ - రూ.9,856 కోట్లు, హోం శాఖ - రూ.9,165
కోట్లు కేటాయించారు. ఇక ఇతర కేటాయింపులు పరిశీలిస్తే ..పోలీస్ శాఖకు 3 వేల కొత్త వాహనాలు కొత్త పోలీస్ అకాడమీ కోసం 94 ఎకరాలు,ఎన్టీఆర్ వైద్య సేవకు రూ.4,000 కోట్లు,జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు,స్వచ్ఛ భారత్ మిషన్‌కు రూ.1,037 కోట్లు,విశాఖ ఆర్థిక ప్రాంతానికి రూ.28,000 కోట్లు,రాయలసీమ గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌కు రూ.30,000 కోట్లు, కేటాయించారు. వరుసగా మూడోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం తన అదృష్టమని అన్నారు. స్వర్ణాంధ్ర లక్ష్యానికి అనుగుణంగా బ్జడెట్ రూపొందించినట్లు తెలిపారు. తమ దృష్టిలో బడ్జెట్ అంటే కేవలం పద్దుల ప్రకటన కాదని.. రాయలసీమ రైతుల కలలను సాకారం చేసేది బడ్జెట్ అన్నారు. కుటుంబాన్ని నడిపిస్తున్న గృహిణికి భరోసా ఇచ్చేది బడ్జెట్ అని చెప్పుకొచ్చారు.



రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల బండిలో పరుగులు పెట్టించాలనే సంకల్పం తమది అని స్పష్టం చేశారు. బ్రాండ్ చంద్రబాబు వల్లే స్వర్ణాంధ్ర సాకారమన్నారు ఆర్థిక మంత్రి . గూగుల్‌తో ఏపీ ప్రభుత్వం చేసుకుంది బాహుబలి ఒప్పందమని తెలిపారు. రైతుల కలలను నెరవేర్చేలా, యువతకు ఉద్యోగవకాశాలు కల్పించేలా, తన బిడ్డలను చక్కగా పెంచాలనే తల్లికి భరోసా ఇచ్చేలా బడ్జెట్ ఉందన్నారు. పాలన ఎలా చేయకూడదో అనేది గత ప్రభుత్వ రాష్ట్రానికి చేసిన నష్టాన్ని చూస్తే అర్థమవుతుందని తెలిపారు . గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దేలా 2024లో బడ్జెట్ ప్రవేశపెడితే... స్వర్ణాంధ్ర విజన్-2047కు బాటలు వేస్తూ 2025లో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టామని చెప్పారు. ఆర్థిక విధ్వంసం ఎదుర్కొన్న రాష్ట్రాన్ని సరిదిద్దడానికి రెండేళ్ల సమయం ఎంత మాత్రమూ సరిపోదని మంత్రి చెప్పారు. ఉరాష్ట్రానికి విభజనతో జరిగిన నష్టంతో పాటు... గత ప్రభుత్వ పాలన కూడా తీవ్ర నష్టాన్ని మిగిల్చిందన్నారు మంత్రి. చాలా సవాళ్లు ఉన్నా రాష్ట్రం చెప్పుకోదగ్గ స్థాయిలో అభివృద్ధి జరిగిందని చెప్పడానికి గర్వపడుతున్నానని అన్నారు. ఇప్పటి వరకు ఏం సాధించాం... ఇంకా ఏం సాధించాలనే అంశాల ఆధారంగా బ్జడెట్ రూపొందించామని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు అన్ని ప్రాంతాల్లోనూ అభివృద్ధి చేయాలనే సంకల్పంతో ఈ బడ్జెట్‌ను తీర్చిదిద్దామన్నారు. కాగితాలకే పరిమితం కాకుండా... క్షేత్ర స్థాయిలో సంక్షేమాన్ని అమలు చేయడమే లక్ష్యంగాబడ్జెట్ రూపొందించామని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు.

# రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినెట్ ఆమోదం

- అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం
- ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరిగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బెల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా- బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- త్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

# రైతుల సంఘాల పేరుతో రాహుల్ భేటీ కృత్రిమం

## రంగస్థలం నిరర్వహించారంటూ కేంద్రమంత్రి విమర్శలు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:
లోక్‌సభ ఆవరణలో రైతు సంఘాల నేతలతో శుక్రవారం కాంగ్రెస్ అగ్ర నేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ సమావేశమైన సంగతి తెలిసిందే. పార్లమెంట్ భవన సముదాయంలో జరిగిన ఈ భేటీలో భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం, రైతులు, రైతు కూలీల జీవనోపాధిని కాపాడడంపై చర్చ జరిగింది. ఈ నేపథ్యంలో రైతులతో రాహుల్ భేటీ.. నకిలీ సమావేశం అంటూ బీజేపీ నేతలు విమర్శించారు. రాహుల్ నిర్వహించిన మీటింగ్ కృత్రిమమైనది, అలానే ఆధారం లేనిదంటూ బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శనివారం 'ఎక్స్' వేదికగా కేంద్ర మంత్రి పియూష్ గోయల్ వీడియోను రిలీజ్ చేశారు. 'రాహుల్ గాంధీ మరోసారి రంగస్థలం నిర్వహించాడు. ఆయన నిర్వహించిన సమావేశం అత్యంత కృత్రిమమైనదిగా ఉంది. అలాగే దీని ద్వారా నకిలీ కథనాన్ని బయటపెట్టారు. ఈ సమావేశంలో కొందరు కాంగ్రెస్ నేతలు రైతులుగా నటించారు. వారితో రాహుల్ గాంధీ నకిలీ సంభాషణ నిర్వహించారు. రైతుల ప్రయోజనాలను ప్రధాని మోదీ పూర్తిగా రక్షించినా కూడా.. అమాయకపు రైతులను తప్పు దోవ పట్టించేందుకు రాహుల్ గాంధీ, ఆయన స్నేహితులు ఇలాంటి నకిలీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. వీరి నిజ స్వరూపాన్ని బయటపెడతాను' అని గోయల్ పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందంపై రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అబద్ధాలని, నిజమైన రైతులను ఆందోళనకు గురి చేస్తుందని బీజేపీ నేతలు మండిపడుతున్నారు. శుక్రవారం రాహుల్‌తో జరిగిన సమావేశంలో అమెరికాతో జరిగిన వాణిజ్య ఒప్పందాన్ని రైతు సంఘాల నేతలు వ్యతిరేకించారు. మొక్కజొన్న, సోయాబీన్, పత్తి, పండ్లు, పప్పు ధాన్యాల రైతుల బతుకుదెరువు.. ప్రమాదంలో పడుతుందని ఆందోళన వ్యక్తంచేశారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్న అభిప్రాయం వ్యక్తమైంది. ఈ ఒప్పందంతో దేశంలోకి వ్యవసాయ దిగుమతులకు తలుపులు తెరుచుకుంటాయని.. ఇతర పంటలు కూడా భారత్‌లోకి ప్రవేశిస్తాయని రాహుల్ వారికి చెప్పారని కాంగ్రెస్ ఓ ప్రకటనలో వెల్లడించింది.

# కరీంనగర్ మేయర్ పీఠం బీజేపీదే

- కాంగ్రెస్, బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలను తిప్పికొడుతాం
- ప్రజాతీర్పును కాలరాసేలా కుట్రలు
- కేంద్రమంత్రి బండి సంజయ్

హైదరాబాద్, నేటిధాత్రి:
అధికార పార్టీ కాంగ్రెస్‌తో బీఆర్ఎస్, ఎంఐఎం అనైతిక పొత్తులు పెట్టుకొని భాజపాని మున్సిపల్ ఎన్నికల్లో ఓడించాలని చూసినా.. ప్రజలు మాత్రం తమని ఆశీర్వదించారని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన ఆయన.. అత్యధిక స్థానాలు చేజిక్కించుకున్న తామే కరీంనగర్ మేయర్ పీఠం పక్కా ప్లాన్‌తో వ్యూహాత్మకంగా దక్కించుకోబోతున్నామని స్పష్టం చేశారు. ప్రజల నిర్ణయానికి వ్యతిరేకంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహరిస్తే.. వారి మధ్య ఉన్న లోపాయికారి ఒప్పందం బయట పెడతానని తేల్చి చెప్పారు. ప్రతి ఎన్నికల్లోనూ కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు అనుసంధానకర్తగా ఎంఐఎం పనిచేస్తుందని ఆరోపించారు. కరీంనగర్‌లో కార్యకర్తల కష్టం, ప్రధాని మోదీ ఆశీస్సులతో గెలవడం సంతోషంగా ఉందని కేంద్రమంత్రి హర్షం వ్యక్తం చేశారు. స్వతంత్ర అభ్యర్థులు భాజపాలో చేరారని, మేయర్ పీఠానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ దాటేశామని వెల్లడించారు. మున్సిపల్ పీఠం ఎన్నికలో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎంతో పొత్తు ఉండదని స్పష్టం చేశారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ రూ.1,400 కోట్ల పనులు చేశామని తెలిపారు. ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను గెలిపించినందుకు కరీంనగర్ ప్రజలకు బండి కృతజ్ఞతలు చెప్పారు. ఎంఐఎం రివైవల్ డే నిర్వహించడంపై కేంద్ర మంత్రి బండి సంజయ్ మండిపడ్డారు. దేనికోసం రివైవల్ డే చేస్తున్నారని ప్రశ్నించారు. రజాకర్ల రాజ్యం తెస్తారా.. మహిళలను కించపరిచి బతుకమ్మ ఆడిస్తారా.. పాత రాజ్యం తెస్తామని ఎంఐఎం రివైవల్ డే చేస్తుందా? అని నిలదీశారు. వారి ఆటలు సాగనివ్వమని స్పష్టం చేశారు. ఎంఐఎం ప్రాబల్యం ప్రతి ఎన్నికల్లో తగ్గుతుందని, భాజపా బలపడు తూ వస్తోందని చెప్పారు. రాష్ట్రంలో భాజపా జెండా ఎగరేస్తామని ధీమా వ్యక్తం చేశారు. భాజపా అభ్యర్థుల విజయం పట్ల రాష్ట్ర పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఆయన మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు.

# తొలిదశ నపార్లమెంట్ పమావేశాలు ముగింపు

డెస్క్, నేటిధాత్రి:
పార్లమెంట్ బడ్జెట్ తొలిదశ సమావేశాలు ముగిసాయి. యధావిధిగా రాష్ట్రపతి ప్రసంగం, బడ్జెట్ ప్రసంగం, రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానం వంటివన్నీ యథాలాపంగా ముగించేశారు. నానాటికి తీసికట్టు నాగంబొట్లు అన్నట్లుగా..ఈ సమావేశాలను కూడా మొక్కుబడిగానే ముగించేశారు. బడ్జెట్ కేటాయింపుల్లో పెద్దగా మెరుపేలమీ లేవు. ప్రభుత్వం చెబుతన్నదే చర్వితచరణంగా చెబుతున్నారు. ఇకపోతే స్పీకర్ ఓంబిర్లాపై అవిశ్వాస తీర్మానం ఒకటి ఈ సమావేశాల్లో ప్రధాన అంశంగా మారింది. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదన్నది ప్రధాన ప్రతిపక్షం ఆరోపణగా ఉంది. స్పీకర్, ప్రబుత్వానికి సంబంధించినంత వరకు ఇదో మరక లాంటిదే. చరిత్రలో ఫలానా స్పీకర్ తీరుపై అవిశ్వాసం పెట్టారని గుర్తుండిపో తుంది. నిజానికి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఎంతో ముఖ్యమైనవి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చలోనే అనేక విషయాలు ప్రస్తావనకు వస్తాయి. పాలక పక్షాన్ని విపక్షాలు నిలదీస్తాయి. విపక్షాలకు అలాంటి అవకాశం రావడం లేదు. అలాగే అవకాశం వచ్చేలా విపక్షం కూడా వ్యవహరించడం లేదు. చర్చ జరిగితే ప్రజల సమస్యలు దేశానికి తెలిసేవి. కానీ మొక్కుబడి సమావేశాలు సాగుతున్న తీరు దురదృష్టకరం. రాష్ట్రపతి ప్రసంగంపై రాజ్యసభలోనే ప్రధాని సమాదానం చెప్పి సరిపుచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చాక విపక్షాల సమస్యలను ఆకళింపు చేసుకోవడమో లేదా, వారినుంచి చర్చను ఆహ్వానించడమో జరగడం లేదు. అర్థవంతమైన చర్చలను చూసి పార్లమెంట్ ఎన్నో ఏళ్లు గడిచి పోతున్నాయి. పార్లమెంటుకు ప్రధాని సమాధానం ఇవ్వకపోవడం చాలా బాధాకరం. ప్రతిపక్ష నేతగా రాహుల్ ప్రసంగానికి కూడా అవకాశం ఇవ్వడం లేదు. ఇకపోతే విపక్షనేతను పార్లమెంట్‌కు అనర్హుడిని చేయాలని బిజెపి సభ్యుడు కూడా ప్రతిపాదించడం కేవలం కక్షసాధింపు చర్యగానే చూడాలి. తమ తప్పుల్ని కప్పి పుచ్చుకోవడానికి, వాటి నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి పాలకపక్షం చేస్తున్న ప్రయత్నాలు ఎంతోకాలం సాగవని గుర్తించాలి. అమెరికాతో ఒప్పందం కావచ్చు, యూరోపియన్ యూనియన్‌తో ఒప్పందం కావచ్చు..పార్లమెంటు చర్చించాల్సి ఉంది. ప్రభుత్వ తీసుకుంటున్న నిర్ణయాలపై చర్చ సాగాలి. కానీ అలా సాగడం లేదు. అధికార పార్టీ నేతలు అడుగడుగునా రాహుల్ గాంధీ నిలదీసి ప్రశ్నిస్తున్నారు. దానిబదులు అతను ఏం చెబుతాడో తెలుసుకుంటే బాగుండేది. రాహుల్ గాంధీ ఇస్తున్న వాయిదా తీర్మానాలు ఎలాగూ చర్చకు రావడం లేదు. కనీసం మరో విధంగా చర్చకు తీసుకునే అవకాశం గురించి రాహుల్ ఆలోచించడం లేదు. ఒకవేళ సమస్యలపై సిరయస్‌గానే చర్చ జరగాల్సి ఉంటే అందుకు అనేక రకాల మార్గాలు ఉన్నాయి. రూల్స్ పొజిషన్ ఉంది. అలా చర్చను కోరే అవకాశం సులువు. అమెరికాతో వాణిజ్య



ఒప్పందం పేర నడుస్తున్న ప్రహసనంలో ఏం జరిగిందో దేశ ప్రజలకు తెలియాలి. అమెరికా మధ్యంతర ఒప్పందం కారణంగా దాని ప్రభావం మనదేశ రైతాంగంపై పడుతుందన్న భావన ఉంది. అలాంటిదేమీ లేదని పాలకవర్గం చెబుతోంది. అవే విషయం పార్లమెంట్ వేదికగా చెప్పివుంటే బాగుండేది. దేశ ఉత్పత్తులపై సుంకాన్ని జీరో శాతానికి తేవడం అంటే.. ఇక్కడి చిన్న, సన్నకారు వ్యవసాయదారుల్ని, వ్యాపారుల్ని రోడ్డున పడేయడమేనని అంటున్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న అనేక సమస్యలకు పార్లమెంట్ చర్చల ద్వారా పరిష్కారం చూపాల్సి ఉంది. అమెరికాతో వాణిజ్య ఒప్పంద నిర్ణయం చిన్నవిషయం కాదు. ఇది కేవలం మోడీకి సంబంధించినది అస్సలే కాదు. పార్లమెంటును విశ్వాసం తీసుకోవాల్సింది. కీలకమైన విషయాల్లో ఈ దేశ పార్లమెంటును విశ్వాసంలోకి తీసుకోవడం అవసరం. కానీ అలా జరగడంలేదు. వాణిజ్య ఒప్పందం కోసం రష్యాతో చమురు కొనుగోళ్లు తగ్గించినా అమెరికా మనల్ని పాకిస్తాన్‌తో సమానంగా చూడడం దురదృష్టకరం. ఇప్పుడు ప్రధానిగా ఈ దేశ ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మోడీపై ఉంది. అనేక సమస్యలను చర్చించడానికి పార్లమెంట్‌కు అవకాశం కల్పించాలి. ప్రజల అనుమానాలు నివృత్తి చేయాలి. దేశ ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నట్లు వస్తున్న ఆరోపణలకు సవివరమైన సమాధానం రావాల్సి ఉంది. అప్పుడే పార్లమెంట్‌కు విలువ ఉంటుంది. ఇందుకు తాము అనుగుణంగా ఉన్నామా లేమా అన్నది ఇరుపక్షాలు బేరీజు వేసుకోవాల్సి సమయం కూడా.

# మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు



హైదరాబాద్, నేటిధాత్రి:
తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఫార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

# బడ్జెట్ అంతా అంకెల గారడీ

**ప్రజలకు ఉపయోగపడేలా లేదు**
**ప్రజల ఆసక్తిని నీరుగార్చిన బడ్జెట్**
**విమర్శలు గుప్పించిన వైసిపి నేత బొత్స**

**అమరావతి, నేటిధాత్రి:** 2026-27 ఆర్థిక సంవత్సరానికి గానూ రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్‌ను మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారు. వైసీపీ శాసనమండలి పక్ష నేత బొత్స సత్యనారాయణ బ్జడెట్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. శాసనమండలి మీడియా పాయింట్‌లో మాట్లాడిన ఆయన, ఈ బడ్జెట్ ప్రజల ఆశలను నెరవేర్చలేదని ఆరోపించారు. బడ్జెట్ కోసం ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారని, కానీ 1 నుంచి 8 పేజీల వరకూ ప్రభుత్వం తమను తాము పొగడుకోవడానికే, గత ప్రభుత్వాన్ని విమర్శించ డానికే ఉపయోగించిందని అన్నారు బొత్స? ప్రజలు అభివృద్ధి కోసం అధికారం ఇచ్చారని, కానీ బ్జడెట్‌లో మాత్రం అభివృద్ధి కంటే పేర్ల ప్రస్తావనలే ఎక్కువగా ఉన్నాయని విమర్శించారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ, సీఎం నారా చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్, నారా లోకేష్ పేర్లే పదేపదే ప్రస్తావించారని.. వాళ్ల డబ్బా కొట్టుకున్నారని బొత్స ఆరోపించారు. రైతులకు మద్దతు ధరపై ఎక్కడా స్పష్టత లేదని, సున్నా వడ్డీ రుణాలపై కేటాయింపులు కనిపించడం లేదని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో సున్నా వడ్డీ రుణాలు సమయానికి అందించామని, ఇప్పుడు వాటి ఊసే లేదని అన్నారు. పనికి ఆహార పథకానికి తగిన కేటాయింపులు లేవని కూడా విమర్శించారు. అప్పుల విషయంలో ప్రభుత్వం గణాంకాలతో గారడీ చేస్తోందని ఆరోపించారు బొత్స.. గత వైసీపీ హయాంలో రూ.3 లక్షల 20 వేల కోట్లు మాత్రమే అప్పులు చేశామని వీరే చెప్పారని, ఇప్పుడు రూ.9 లక్షల కోట్లు చేశారని చెప్పడం అబద్ధమని అన్నారు. ఈ 20 నెలల కాలంలో 20 లక్షల ఐడెంటిటీ కార్డులు ఇచ్చామని చెబుతున్నా, ఒక్క కౌలు రైతుకైనా నష్టపరిహారం అందించారా అని ప్రశ్నించారు. ఈ బ్జడెట్ వల్ల సమాజంలోని ఏ వర్గానికీ ప్రయోజనం లేదని అభిప్రాయపడ్డారు. రాబోయే రోజుల్లో ఈ అంశాలన్నింటిపై మండలిలో పోరాడతామని, అధికార పక్షాన్ని నిలదీసి సమాధానాలు రాబడతామని స్పష్టం చేశారు. దేవదేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దని చెప్పినా, ఇప్పుడు అదే విషయంపై అధికార పక్షం డిఫెన్స్‌లో పడిందని బొత్స వ్యాఖ్యానించారు. మొత్తానికి, ఈ బ్జడెట్ అంకెల గారడీతో నిండిపోయిందని, ప్రజలకు ఉపయోగపడే స్పష్టమైన ప్రణాళికలు లేవని బొత్స సత్యనారాయణ విమర్శించారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సగటు మనిషి జీవన ప్రమాణాలను పెంచే బడ్జెట్


**నిరుద్యోగులు,సామాన్యుల అవసరాలను తీర్చేందుకు దోహద పడుతుంది...**
**మహిళ సాధికారతకు అధిక ప్రాధాన్యతనిచ్చింది...**
**ఏపీ వార్షిక బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు...**
**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థతను కొనియాడిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు....**



**చిత్తూరు,నేటిధాత్రి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్.., రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సగటు మనిషి జీవన ప్రమాణాలను పెంచేందుకు దోహదం చేసేవిధంగా ఉందని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిప్రాయ పడ్డారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ముఖ్యంగా మహిళా సాధికారత, నిరుద్యోగ భృతి, రాయలసీమప్రాజెక్టుల పూర్తికి కేటాయింపులతో సామాన్యుల అవసరాలను తీర్చేలా రూపొందించబడిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థతకు నిలువుటద్దంలా నిలిచిందని, సీఎం కృషిని కొనియాడారు.ఏపీ. సీఎం. చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలోశనివారం ఏపీ అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను, కూటమి ప్రభుత్వం రూ.3,32,205 కోట్ల 3వ వార్షిక బడ్జెట్ను ప్రవేశపెట్టింది. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ సమావేశాల్లో స్వయంగా పాల్గొన్న చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు..,ఈ భారీ వార్షిక బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రగతి ప్రస్థానానికి ఈ బడ్జెట్ మరో కీలక ఘట్టాన్ని ఆవిష్కృతం చేయనుందని చెప్పారు. సామాన్యుడి రవాణా సౌకర్యాలు, గృహ నిర్మాణం, విద్యుత్ రంగాలకు పెద్దపీట వేసిందని చెప్పారు. కాలుష్య నివారణ కోసం 11 నగరాల్లో 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టేందుకు ఈ ప్రాధాన్యతనివ్వడం అభినందనీయమన్నారు.గృహ నిర్మాణ రంగానికి రూ.6,357 కోట్లు కేటాయించి, పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఈ బడ్జెట్ దోహదపడుతుందని ఆయన అన్నారు. గత జూన్ నుంచి ఇప్పటివరకు 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా, వచ్చే ఏడాదిలో మరో 6 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.ఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు, పీవీటీజీ వర్గాలకు రూ. లక్ష అదనపు ఆర్థిక సాయం అందించేందుకు ఈ ఈ బడ్జెట్లో ప్రత్యేకంగా ప్రాధాన్యతనివ్వడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ఆర్థిక భద్రతకు విద్యుత్ రంగమే ప్రాణాధారమని పేర్కొంటూ.., ఇంధన శాఖకు రూ. 13,934 కోట్లు కేటాయింపులు చేసి , ఈ వార్షిక ఆర్థిక బడ్జెట్ వ్యవసాయానికి పెద్దపీట వేసిందని చెప్పకనే చెప్పిందన్నారు. వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ కోసం ఏకంగా రూ. 11 వేల కోట్లు విడుదల చేసి 22.5 లక్షల మంది రైతులకు అండగా నిలిచిందనీ.., అదే సమయంలో ఆక్వా సబ్సిడీ కింద రూ. 890 కోట్లు కేటాయించి రైతు పక్షపాత ప్రభుత్వంగా నిరూపించిందన్నారు.మొత్తంగా మౌలిక సదుపాయాల కల్పన , సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు స్పష్టం చేశారు...

# గుండం శివాలయం వద్ద భారీ బందోబస్తు


**గుండం శివాలయం వద్ద ఏర్పాట్లను సందర్శించిన ఎస్సై రాజ్ కూమార్**




**కొత్తగూడ ,నేటిధాత్రి:** కొత్తగూడ మండలంలోని ప్రసిద్ధ గుండం శివాలయంను శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎస్ఐ రాజ్ కూమార్ సందర్శించారు. శివాలయంలో నాలుగు రోజులపాటు ఘనంగా జరగనున్న ఉత్సవాల నేపథ్యంలో భక్తుల భద్రతే ప్రధాన లక్ష్యంగా బందోబస్తు ఏర్పాట్లను ఆయన సమగ్రంగా పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, సీసీటీవీ పర్యవేక్షణ, అత్యవసర వైద్య సహాయం వంటి అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. భక్తులు శాంతియుతంగా, సురక్షితంగా దర్శనం చేసుకునేలా పోలీసు సిబ్బందికి స్పష్టమైన సూచనలు ఇస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఉత్సవాల సమయంలో భక్తుల పట్ల మర్యాదగా వ్యవహరించడంతో పాటు, పిల్లలు, వృద్ధులు, మహిళలకు ప్రత్యేక సహకారం అందించాలని సూచించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు, పోలీసు శాఖ తీసుకుంటున్న ముందస్తు చర్యలను అభినందిస్తూ, శివరాత్రి వేడుకలు ప్రశాంతంగా సాగేందుకు తమ సహకారం అందిస్తామని తెలిపారు.

# మహాశివరాత్రి ఉత్సవాలకు శైవ క్షేత్రాలు సిద్ధం

**పుష్పాలు, విద్యుత్ దీపాలంకరణలతో ముస్తాబైన శివాలయాలు.**
**శివాలయాలను పరిశీలించిన డీఎస్పీ బి ప్రసాద్**





**రామచంద్రపురం,నేటిధాత్రి:** మహాశివరాత్రి ఉత్సవాలకు శివాలయాలను నిర్వాహకులు అన్ని హంగులతో ముస్తాబు చేసి సర్వం సిద్ధం చేశారు. మండలంలోని రాయల చెరువు కట్ట కింద ఉన్న శ్రీ జలకన్టేశ్వర స్వామి, శ్రీ కామాక్షి సమేత కోటి లింగేశ్వర స్వామి, అనుపల్లి సమీపంలో ఉన్న జన్మస్థల శివాలయం, బుగ్గ మల్లేశ్వర స్వామి, పార కాలవ సమీపంలోని నవ జ్యోతి పీఠం శివాలయాలను పచ్చని పందిళ్లు, మామిడి తోరణాలు, పుష్పాలు, విద్యుపాలంకరణలతో నిర్వాహకులు సర్వాంగ సుందరంగా ఏర్పాట్లు సిద్ధం చేశారు. ఆదివారం వేకువ జామున నాలుగు గంటలకు సుప్రభాత, రుద్రాభిషేకం కార్యక్రమాలు నిర్వహించి అనంతరం శ్రీ భవాని జలకంటేశ్వర స్వామి, శ్రీ కామాక్షి సమేత కోటిలింగేశ్వర స్వామి వార్లకు ప్రత్యేక అలంకరణ చేసి సిద్ధ పూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం భక్తులకు లింగోద్భవ దర్శనం కల్పించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఉదయం 11 గంటలకు ఆలయ కళ్యాణ మండపంలో శ్రీ కామాక్షి సమేత కోటిలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం, సాయంత్రం 5గంటలకు శ్రీ భవాని జలకంఠేశ్వర స్వామివార్లకు కళ్యాణోత్సవం ఊరేగింపు కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయ అర్చకులు తెలిపారు. రాత్రి 7 గంటల నుండి ఆలయ ప్రాంగణంలో భరతనాట్యం, హరికథ కాలక్షేపాలు, 8 గంటలకు అన్నదాన కార్యక్రమాలు, రాత్రి 9 గంటలకు శ్రీ వెంకటేశ్వర నాటికల మండల వారిచే ద్రౌపదీ మాన సంరక్షణ అనే పౌరాణిక నాటకం ప్రదర్శించబడుతుందని గ్రామస్తులు తెలిపారు. శివాలయాల వద్ద ఏర్పాట్లను చంద్రగిరి డిఎస్పి బి ప్రసాద్, సిఐ సురేష్ కుమార్, ఎస్సై భక్తవత్సలం పరిశీలించి, ఆధ్యాత్మిక దైవచింతనతో శివరాత్రి ఉత్సవాలు నిర్వహించుకోవాలని నిర్వాహకులకు సూచనలు ఇచ్చారు. శివాలయాల వద్ద పోలీస్ బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తామని డి.ఎస్.పి ప్రసాద్ తెలిపారు....

# రైతును మోసం చేసిన అడ్తి దుకాణం యజమానిపై కేసు నమోదు

**ఏనుమాముల సీఐ జవ్వాజి సురేష్**

**ఏనుమాముల కాశిబుగ్గ ,నేటిధాత్రి:** వరంగల్ ఏనుమాముల మార్కెట్లో రైతులను మోసం చేసిన ఘటన మరొకటి వెలుగులోకి వచ్చింది.రైతు వద్ద పంట కొనుగోలు చేసి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తూ బెదిరించిన అడ్తి దుకాణం యజమాని,గుమాస్తాలపై కేసు నమోదు చేసినట్టు ఏనుమాముల సి ఐ జవ్వాజి సురేష్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారంఖమ్మం జిల్లా కి చెందిన రైతు తోటకూరి ఉపేందర్ రావు గత నవంబర్ లో తాను పండించిన పత్తిని వరంగల్ ఏనుమముల మార్కెట్ కి తీసుక రాగా మంచి ధరకు కొంటామని షాపు నం.03 కి సంబంధించిన వ్యాపారస్తులు అయిన ఆవుల ప్రభాకర్,తిప్పని రాజు లు చెప్పగా వారిని నమ్మి పత్తిని అమ్మగా ఖర్చులు అన్ని తీసి వేసి,కొన్ని డబ్బులు ఇచ్చి, మిగతా డబ్బులు తర్వాత ఇస్తామని పంపి,అడిగినప్పుడల్లా వరంగల్ కి వస్తే ఇస్తా అని,రాగానే రేపు మాపు అంటూ కాలయాపన చేస్తూ చివరకు డబ్బులు లేవు, ఏమి లేవు,ఇచ్చేదే లేదు, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో ఖమ్మం నుండి వచ్చి ఇక్కడ మా దగ్గర వసూలు చేసే ధైర్యం నీకు లేదు,డబ్బులు అడిగితే చంపేస్తాం అంటూ భయభ్రాంతులకు గురి చేయడం జరిగింది.ఇట్టి విషయంలో రైతు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించగా రైతు ఇచ్చిన దరఖాస్తు పై షాపు నం.03 వ్యాపారస్తులు అయిన ఆవుల ప్రభాకర్,తిప్పని రాజు ల పై కేసు నమోదు చేయడం జరిగింది అని ఏనుమాముల ఇన్స్పెక్టర్ జవ్వాజి సురేష్ తెలిపారు.

# రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సగటు మనిషి జీవన ప్రమాణాలను పెంచే బడ్జెట్

**నిరుద్యోగులు,సామాన్యుల అవసరాలను తీర్చేందుకు దోహద పడుతుంది...**
**మహిళ సాధికారతకు అధిక ప్రాధాన్యతనిచ్చింది...**
**ఏపీ వార్షిక బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేసిన వెంకటగిరి శాసనసభ్యులు మ కురుగొండ్ల రామకృష్ణ...**
**ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థతను కొనియాడిన వెంకటగిరి శాసనసభ్యులు..**



**వెంకటగిరి,నేటిధాత్రి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఆర్థిక బడ్జెట్..,రాష్ట్ర సమగ్రాభివృద్ధి, సగటు మనిషి జీవన ప్రమాణాలను పెంచేందుకు దోహదం చేసేవిధంగా ఉందని వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గారు అభిప్రాయ పడ్డారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ముఖ్యంగా మహిళా సాధికారత, నిరుద్యోగ భృతి, రాయలసీమప్రాజెక్టుల పూర్తికి కేటాయింపులతో సామాన్యుల అవసరాలను తీర్చేలా రూపొందించబడిందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమర్థతకు నిలువుటద్దంలా నిలిచిందని, సీఎం కృషిని కొనియాడారు..ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో శనివారం ఏపీ అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను, కూటమి ప్రభుత్వం రూ.3,32,205 కోట్ల 3వ వార్షిక బడ్జెట్ ను ప్రవేశపెట్టింది.రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ సమావేశాల్లో స్వయంగా పాల్గొన్న కురుగొండ్ల రామకృష్ణ ఈ భారీ వార్షిక బడ్జెట్ పై హర్షం వ్యక్తం చేశారు. నవ్యాంధ్రప్రదేశ్ ప్రగతి ప్రస్థానానికి ఈ బడ్జెట్ మరో కీలక ఘట్టాన్ని ఆవిష్కృతం చేయనుందని చెప్పారు.సామాన్యుడి రవాణా సౌకర్యాలు, గృహ నిర్మాణం, విద్యుత్ రంగాలకు పెద్దపీట వేసిందని చెప్పారు. కాలుష్య నివారణ కోసం 11 నగరాల్లో 750 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను ప్రవేశపెట్టేందుకు ఈ ప్రాధాన్యతనివ్వడం అభినందనీయమన్నారు.గృహ నిర్మాణ రంగానికి రూ.6,357 కోట్లు కేటాయించి, పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఈ బడ్జెట్ దోహదపడుతుందని ఆయన అన్నారు. గత జూన్ నుంచి ఇప్పటివరకు 3 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కాగా, వచ్చే ఏడాదిలో మరో 6 లక్షల ఇళ్లను పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.లిఎస్సీ, బీసీ లబ్ధిదారులకు రూ. 50 వేలు, ఎస్టీలకు రూ. 75 వేలు, పీవీటీజీ వర్గాలకు రూ. లక్ష అదనపు ఆర్థిక సాయం అందించేందుకు ఈ ఈ బడ్జెట్ లో ప్రత్యేకంగా ప్రాధాన్యతనివ్వడం కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. రాష్ట్ర ఆర్థిక భద్రతకు విద్యుత్ రంగమే ప్రాణాధారమని పేర్కొంటూ..ఇంధన శాఖకు రూ. 13,934 కోట్లు కేటాయింపులు చేసి , ఈ వార్షిక ఆర్థిక బడ్జెట్ వ్యవసాయానికి పెద్దపీట వేసిందని చెప్పకనే చెప్పిందన్నారు. వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ కోసం ఏకంగా రూ. 11 వేల కోట్లు విడుదల చేసి 22.5 లక్షల మంది రైతులకు అండగా నిలిచిందనీ.., అదే సమయంలో ఆక్వా సబ్సిడీ కింద రూ. 890 కోట్లు కేటాయించి రైతు పక్షపాత ప్రభుత్వంగా నిరూపించిందన్నారు.మొత్తంగా మౌలిక సదుపాయాల కల్పన , సంక్షేమాన్ని సమన్వయం చేస్తూ ఈ బడ్జెట్‌ను రూపొందించినట్లు వెంకటగిరి శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ స్పష్టం చేశారు.లి

# ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యం

**కుటుంబ సభ్యుల తీవ్ర ఆందోళన**

**హైదరాబాద్, నేటిధాత్రి:** హైదరాబాద్ బాచుపల్లిలోని ఓ ప్రైవేటు ఆస్పత్రి నుంచి మహిళ అదృశ్యమైన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. వికారాబాద్ జిల్లా యాలాల మండలం, కిష్టాపూర్ గ్రామానికి చెందిన పల్లె అనంతమ్మ (56) గత వారం రోజుల క్రితం ఈ హాస్పిటల్ నుంచి కనిపించకుండా పోయింది. ఇప్పటి వరకు ఆమె ఆచూకీ లభించలేదు. జనవరి 29న కిష్టాపూర్ గ్రామంలో హాస్పిటల్ సిబ్బంది వైద్య శిబిరం నిర్వహించారు. ఉచిత చికిత్స పేరుతో జనవరి 30న కంటి ఆపరేషన్ కోసం గ్రామస్తులను బస్సులో బాచుపల్లి హాస్పిటల్‌కు తరలించారు. కిష్టాపూర్ నుంచి 10 నుండి 15 మంది వెళ్లగా.. అంతా తిరిగి వచ్చారు. కానీ అనంతమ్మ మాత్రం తిరిగి రాలేదు. హాస్పిటల్ సీసీటీవీ ఫుటేజ్ పరిశీలనలో ఈ నెల 5వ తేదీన అనంతమ్మ హాస్పిటల్ నుంచి బయటకు వెళ్లినట్లు తెలిసింది. హాస్పిటల్ నిర్లక్ష్యం వల్లే.. ఆమె బయటకు వెళ్లి అదృశ్యమైనట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ ఘటనపై బాచుపల్లి పోలీస్ స్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. అయితే వారం రోజులు గడిచినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 'మా అమ్మ మాకు కావాలి' అంటూ హాస్పిటల్ ముందు కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. 'మా అమ్మను ఎలా తీసుకొచ్చారో అలాగే అప్పగించాలి' అని అనంతమ్మ కొడుకు డిమాండ్ చేస్తున్నాడు. మహిళ ఆచూకీ లభించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని కుటుంబ సభ్యులు హెచ్చరించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేట్టారు.

# ఆదాయం తక్కువ ఖర్చులు ఎక్కువ

**అది వారసత్వంగా వస్తున్న ప్రక్రియ ఉన్నంతలో మెరుగైన బడ్జెట్ అందించాం**
**బడ్జెట్‌పై సీఎం చంద్రబాబు వ్యాఖ్యలు**

**అమరావతి, నేటిధాత్రి:** ప్రస్తుత పరిస్థితుల్లో మెరుగైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టామని ఏపీ సీఎం చంద్రబాబు (తెలిపారు. రెండుమూడేళ్లలో మరింత మెరుగైన బడ్జెట్ ప్రవేశపెడతామన్నారు. వైకాపా విధ్వంసం నుంచి కోలుకోవడానికి ఇంకా సమయం పడుతుందని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్‌పై ఆయన స్పందిస్తూ.. ఇబ్బందులు అధిగమించి ఇప్పుడిప్పుడే ట్రాక్ ఎక్కుతున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సమస్యలు ఇంకా చాలా ఉన్నాయని చెప్పారు. ఆదాయం తక్కువ - ఖర్చులు ఎక్కువ అనేది వారసత్వంగా వచ్చింది. కేంద్ర సహకారంతో మేనేజ్ చేసుకుంటూ వస్తున్నాం. వ్యవసాయం, సేవారంగాల నుంచి ఎక్కువ ఆదాయం రావాలి. రెండుమూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుంది. అక్కడి రోడ్లను జాతీయ రహదారికి అనుసంధానిస్తున్నాం. అమరావతికి రాకపోకలు పెరిగి ఆదాయమూ వస్తుంది. అమరావతికి పశ్చిమ బైపాస్‌తో యాక్సెస్ పెరిగింది. ఇన్నర్, ఔటర్ రింగురోడ్డుతో మరింత పెరుగుతుంది. హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయించడం బాగుంది. రాయలసీమలో ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరికేది కాదు. 2014-19 మధ్య కూడా రెయిన్ గన్స్‌తో పంటలు కాపాడే పరిస్థితి ఉండేది. అప్పుడే హంద్రీనీవాను సీరియస్‌గా తీసుకున్నాం. రాయలసీమ ముఖచిత్రం మార్చింది మేమే. దేశంలోనే నాణ్యమైన పండ్లు రాయలసీమ నుంచి వస్తున్నాయి. ఇక్కడ పండే దానిమ్మకు మంచి డిమాండ్ ఉంది. ఎమ్మెల్యేలకు సీల్డ్ కవర్‌లో ఇచ్చే నివేదిక వారి పనితీరుకు నిలువుటద్దం. నేను గతంలో ఉన్నట్లు నిక్కచ్చిగానే ఉంటా. మారకపోతే వాళ్లకే నష్టం. మొత్తం 9 పారావిటర్లలో సర్వే చేయించి వారికి నివేదిక ఇస్తున్నా. వారికి తెలియని ఇంకొన్ని పారావిటర్లు కూడా నా వద్ద ఉన్నాయి. లోకేశ్ తన పని తాను చేస్తున్నాడు. నా పని నేను చేస్తున్నా. నేతలతో మానవీయ సంబంధం, మోటివేషన్.. భయం-భక్తిలా ఉండాలి. మంగళగిరి చీరలకు లోకేశ్ బాగా బ్రాండింగ్ కల్పిస్తున్నారని చంద్రబాబు తెలిపారు.

# బడ్జెట్ ప్రతులకు దుర్గమ్మ సన్నిధిలో పూజలు

**అమరావతి, నేటిధాత్రి:** ఏపీ అసెంబ్లీలో 2026-27 వార్షిక బడ్జెట్‌ను ప్రభుత్వం శనివారం ప్రవేశపెట్టిం. ఈ సందర్భంగా అంతకుముందు విజయవాడ కనక దుర్గమ్మ సన్నిధిలో బడ్జెట్ ప్రతులను ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు. వీటికి వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. బడ్జెట్ ప్రతులపై దైవానుగ్రహం ఉండాలని, రాష్ట్ర ప్రజలందరికీ ఈ పద్దు ద్వారా మేలు జరగాలని కోరుతూ.. ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూశ్ కుమార్, కార్యదర్శులు వినయ్ చంద్, రోనాల్డ్ రాస్, జాయింట్ సెక్రటరీ గౌతమ్ అల్లాడ, డిప్యూటీ సెక్రటరీ సూరజ్ గనోర్ తదితరులు దుర్గ గుడిలో పూజలు నిర్వహించారు. పూజ అనంతరం ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ నివాసానికి వెళ్లిన అధికారులు.. బడ్జెట్పత్రులను మంత్రికి అందజేశారు. ఆ ప్రతులను దేవుడి ముందు పెట్టి పూజలు నిర్వహించారు పయ్యావుల. ఆ తర్వాత బ్జడెట్ ప్రతులతో వెంకటపాలెంలోని టీటీడీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి చేరుకున్న మంత్రి.. అక్కడ మరోసారి పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు. అక్కడి నుంచి సచివాలయానికి బయలుదేరారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో మరోసారి పూజలు చేసిన అనంతరం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో జరగనున్న కేబినెట్ సమావేశానికి పద్దు ప్రతులతో హాజరయ్యారు.

# కరీంనగర్‌లో బిఆరఎస్ కుమ్మక్కు రాజకీయం

**మేయర్ పదవి కోసం కాంగ్రెస్, ఎంఐఎంతో జట్టు**
**తాజా పరిస్థితులపై ఆరా తీస్తున్న కేంద్రమంత్రి బండి**

**కరీంనగర్, నేటిధాత్రి:** కరీంనగర్‌లో మేయర్ పదవి కోసం ప్రధాన పార్టీల మధ్య రాజకీయ పరిణామాలు తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. 'మేయర' పదవి కోసం బీఆరఎస్ తన సిద్ధాంతాలను పక్కన పెట్టి కాంగ్రెస్, ఎంఐఎం కుమ్మక్కైనట్లు ప్రచారం సాగుతోంది. భారతీయ జనతా పార్టీని ఓడించేందుకు మూడు పార్టీలు ఒక్కటైనట్లు సమాచారం. బీఆరఎస్, కాంగ్రెస్, ఎంఐఎం కలిసి బీజేపీని ఓడించేందుకు వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ఇండిపెండెంట్ కార్పొరేటర్‌ను మేయర్ అభ్యర్థిగా నిలబెట్టేందుకు బీఆరఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో కాంగ్రెస్ నేతలు శుక్రవారం రాత్రి సదరు కార్పొరేటర్‌తో సమావేశమయ్యారు. అదే సమయంలో బీఆరఎస్ నేతలు కూడా కార్పొరేటర్‌తో రహస్యంగా చర్చలు జరిపినట్లు సమాచారం. ఇండిపెండెంట్లు, ఇతర కార్పొరేటర్లు, బీజేపీ సభ్యుల మద్దతు కోసం ఆఫర్లు ఇవ్వాలని కాంగ్రెస్, బీఆరఎస్ నేతలు సంకేతాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. తనకు మేయర్‌గా మద్దతిస్తే ఆర్థిక సహాయం కూడా అందిస్తానని కూడా ఆ ఇండిపెండెంట్ కార్పొరేటర్ సంప్రదింపులు జరుపుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఈ పరిణామాలను కమలం పార్టీ తీవ్రంగా పరిగణిస్తోంది. తమ పార్టీ కార్పొరేటర్లను ప్రలోభాలకు గురిచేయడాన్ని ప్రజాస్వామ్య విరుద్ధమైన చర్యగా బీజేపీ అభివర్ణిస్తోంది. కాంగ్రెస్, బీఆరఎస్, ఎంఐఎం మధ్య రహస్య ఒప్పందం ఉందని, ఇది ప్రజలను మోసం చేయడమేనని బీజేపీ ఆరోపిస్తోంది. ఈ మొత్తం ఎపిసోడ్‌పై కేంద్రమంత్రి, బీజేపీ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ విపక్షాల డ్రామాలను ఆధారాలతో సహా ఎండగట్టేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు సమాచారం. కరీంనగర్ మేయర్ పీఠం చుట్టూ జరుగుతున్న ఈ పరిణామాలు కేవలం ఒక నగరానికి పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాల్లో కొత్త సవికరణాలకు దారితీసేలా ఉన్నాయి. బండి సంజయ్ విడియా సమావేశం తర్వాత ఈ వ్యవహారం మలుపులు తిరిగే అవకాశం ఉంది.

# గ్రామశక్తి ఫైనాన్స్ తరపున ఉచిత పశు వైద్య శిబిరం



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా జరా సంఘం మండలం పరిధిలోని చీలపల్లి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించబడినది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ పి మల్లారెడ్డి ఉపసర్పంచ్ కొత్వద్దీన్ ప్రారంభించినారు మరి ఇందులో భాగంగా గ్రామశక్తి ఫైనాన్స్ తరపున బ్రాంచ్ మేనేజర్ మలిపటేల్ విశ్వనాథ్ మరియు టీ ఎస్ ఎం రాజ్ కుమార్ మరియు ఏ యూఎం ప్రవీణ్ కుమార్ మరియు ఎం ఐఆర్ ఓ బృందం విజేందర్,కరుణాకర్ బి సీ ఎం.రాథోడ్ విజయ్ మరియు ఎం ఐఆర్ ఓ ప్రవీణ్ కుమార్ విజేందర్, శశిధర్ రెడ్డి, ప్రదీప్ కుమార్ మరియు పశు వైద్య నిపుణులు డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి మరియు డాక్టర్ సునీల్ దత్తు వైద్య పరీక్షలు నిర్వహించినారు, చుడి పరీక్షలు 38 సాధారణ చికిత్సలో 24 కృత్రిమ గర్భధారణ 4 సాధారణ చికిత్సలు 18 లేక దూడలకు నట్టల నివారణ మందులు 43 గోపాలమిత్ర సూపర్వైజర్, అర్జునయ్య, రాములు గూూూ, శివకుమార్ ఓఎస్, కృష్ణయ్య ఓఎస్, గోపాలమిత్ర అశోక్ పాడి రైతులతో డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పాడి పశువులు చూడి కట్టి ఉండాలి లేదా రైతుకు పాలు ఇస్తూ ఉండాలి పుట్టిన లేగా దూడలకు నెలకు ఒకసారి ఆరు మాసాలు క్రమం తప్పకుండా నట్టల నివారణ మందులు తాపు కోవాలని రాబోయే రోజులలో పాలకు చాలా డిమాండ్ ఉంటుందని ప్రతి కుటుంబంలో ఒకటి రెండు పశువులు పెంచుకోవాలని ఆ కుటుంబంలో ఆర్థికంగా ఎదుగుతుందని సూచించారు ఈ కార్యక్రమంలో పాడి రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,

# నియమక పత్రాలు అందజేత



**కరీంనగర్, నేటిధాత్రి:**కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పీకాకోలో అఖిల భారత మానవ హక్కుల పరిషత్ సమావేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వల ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా నూతనంగా ఎన్నికైన సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా జెట్టి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులుగా అట్ల శ్రీనివాస్, కోహెడ మండల అధ్యక్షులుగా గౌరవోయిన రవిలకు ఐడి కార్డులు, నియామక పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ అఖిల భారత మానవ హక్కుల పరిషత్ గురించి వారికి సూచనలు సలహాలు మరియు అవగాహన కల్పించడం జరిగినది.

# బడంపేట రాచన్న స్వామి జాతర 22న ప్రారంభం



**జహీరాబాద్,నేటిధాత్రి:**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం కోహీర్ మండలం బడంపేట రాచన్న స్వామి జాతర మహోత్సవం ఈనెల 22న ప్రారంభం కానుంది. ఆలయ అర్చకులు పి. జగదీశ్వర్ స్వామి తెలిపిన వివరాల ప్రకారం, 22న స్వామి వారికి కి రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన జరుగుతుంది. 23న సోమవారం పల్లకి సేవ, అగ్నిగుండం ఏర్పాటు, అగ్నిగుండం ప్రదక్షిణ ఉంటాయి. మంగళవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం జరగనుంది. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్ల ఆశీస్సులు పొందాలని అర్చకులు సూచించారు.

# గ్రామ అభివృద్ధియే నా ధ్యేయం సర్పంచ్ వినోద బాలరాజ్



**జహీరాబాద్,నేటిధాత్రి:**ఝరాసంగం గ్రామ సర్వతోముఖాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నూతన సర్పంచ్ వినోద బాలరాజ్ అన్నారు,ఈ సందర్భంగా సర్పంచ్ వినోద బాలరాజ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి గెలిపించిన గ్రామ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని హామీ ఇచ్చారు, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు, ముఖ్యంగా మురికి నమున్య వ్యవస్థను మెరుగుపరచడం, స్వచ్ఛమైన తాగునీరు అందించడం, వీధి దీపాల ఏర్పాటు మరియు సి.సి. రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తూ, పక్షపాతం లేని పారదర్శక పాలన అందిస్తానని పేర్కొన్నారు, ?గ్రామస్తులకు ఏ చిన్న సమస్య వచ్చినా నేరుగా తనను సంప్రదించవచ్చని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ప్రజా సేవకుడిగా బాధ్యత నిర్వహిస్తానని తెలిపారు, తన విజయం కోసం సహకరించిన యువతకు, మహిళలకు, పెద్దలకు మరియు గ్రామ ప్రజలందరికీ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, గ్రామంలోని ఏడవ వార్డులో నూతన విద్యుత్ లైన్ ను వేయడం తో పాటు కరెంట్ ఏఈ మరియు గ్రామ సర్పంచ్ వినోద బాలరాజ్ లైన్మెన్ రమేష్ కరెంటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# కొండూరు విద్యార్థుల ప్రతిభ

## మండల స్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్‌లో అగ్రస్థానాలు సాధించిన విద్యార్థులు



**రాయపర్తి, నేటిధాత్రి:**వరంగల్ జిల్లా, రాయపర్తి మండలంలో నిర్వహించిన మండల స్థాయి ఫిజికల్ సైన్స్ ఫోరం టాలెంట్ టెస్ట్‌లో కొండూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ కార్యక్రమానికి రాయపర్తి మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాయపర్తి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి అధ్యక్షత వహించగా, గాదె ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.పరీక్షల్లో మొదటి స్థానం కొండూరు విద్యార్థిని కొమ్ము శిరీష సాధించగా, రెండవ స్థానం కొండూరు విద్యార్థిని మండల శ్రావ్య దక్కించుకున్నారు. మూడవ స్థానాన్ని మైలారం విద్యార్థి సిహెచ్ సుహాస్ రాజ్ పొందారు.ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ, “కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే బంగారు భవిష్యత్తు సాధ్యమవుతుంది” అని విద్యార్థులను ప్రోత్సహించారు. విజేతలను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు కటకం రఘు, శంకర్ యాకయ్య, వీరస్వామి, రాజు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల విజయంతో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు.

# చైర్మన్ రేసులో 14వార్డు కౌన్సిలర్ శ్వేత ప్రభాకర్

## జంగేడు 14వ వార్డు ప్రజల కోరిక మేరకు చైర్మన్ రేస్ లో ఉన్నాను

**భూపాలపల్లి,నేటిధాత్రి:** భూపాలపల్లి మున్సిపాలిటీ ఎన్నికల్లో అధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. 30 స్థానాలకు గాను 16 కాంగ్రెస్ గెలుపొందగా పార్టీకి అనుబంధంగా పోటీ చేసిన సిపిఐ అభ్యర్థి కూడా గెలుపొందారు. దీంతో చైర్మన్ స్థానానికి మార్గం సుగమ మయింది. భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ స్థానం బీసీ జనరల్ కు కేటాయించడంతో ఇక్కడ పోటీ నెలకొంది. రిజర్వేషన్ సీట్లతోపాటు జనరల్ స్థానాల్లో కూడా బీసీలు పోటీ చేశారు. దీంతో చైర్మన్ పీఠానికి పోటీపడే వ్యక్తుల సంఖ్య కూడా పెరిగిందని వాదనలు వినిపిస్తున్నాయి. అయితే ప్రధానంగా కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి 14వ వార్డు నుంచి గెలిచిన మాకోటి శ్వేత ప్రభాకర్ చైర్మన్ పీఠం కోసం పోటీ పడనున్నారు. ఆమెతోపాటు మరో ఇద్దరు ఉన్నప్పటికీ అధిష్టానాన్ని ఒప్పించి మెప్పించేందుకు సిద్ధంగా ఉన్నట్లు పార్టీ వర్గాలు చర్చించుకుంటున్నాయి. భూపాలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ కావాలని 14వార్డు ప్రజలు ఆశిస్తున్నారు




# ఓటమెరుగని యోధుడు



**నేటిధాత్రి,యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట మున్సిపాలిటీ చైర్మన్ అభ్యర్థి శ్రీమతి గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ పదవ వార్డులో ఏకగ్రీవంగా ఎన్నికవ్వడంతోపాటు కాంగ్రెస్ పార్టీ ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆశీస్సులతో ఏకగ్రీవ ఎన్నిక మిగతా కౌన్సిలర్స్ గెలుపుకు పరోక్షంగా ఎంతగానో కారణం అయింది. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భరత్ గౌడ్ గారు తన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లను ముందుండి వారి విజయమే తన విజయం గా భావించి గెలిపించుకున్నాడు. జననేత భరత్ గౌడ్. కాబోయే యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ శ్రీమతి గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ గారికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, బంధువులు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేయుచున్నారు.

# ఇల్లు కాలిపోయిన నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన

## ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతీ



**గణపురం,నేటిధాత్రి:**గణపురం మండలం నగరంపల్లి గ్రామానికి చెందిన అజ్మీర జగ్గులు గుడిసె ప్రమాదవశాత్తు కాలిపోవడంతో వారి నిరుపేద పరిస్థితి గురించి తెలియగానే వెంటనే స్పందించిన జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి కుటుంబానికి మనోధైర్యం కల్పించి వారికి నిత్యవసర సరుకులు, 25 కిలోల బియ్యం బస్తా, బట్టలను పంపిణీ చేయడం జరిగింది అలాగే కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో ఎండి మహబూబ్ తన్మికొండ నాగరాజు పాల్గొన్నారు

# జహీరాబాద్ మున్సిపాలిటీ మేయర్ పీఠాన్ని ఎవరికి దక్కుతుంది కాంగ్రెస్ టిఆర్ఎస్



**జహీరాబాద్,నేటిధాత్రి:**రెండు రోజుల క్రితం జరిగిన మున్సిపాలిటీ ఎన్నికలలో జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లతో, బి ఆర్ఎస్ 15 సీట్లతో అత్యధిక మెజార్టీ గల పార్టీగా ఆవిర్భవించినప్పటికీ, చైర్మన్ స్థానానికి మ్యాజిక్ ఫిగర్ కు నాలుగు సీట్ల దూరంలో టిఆర్ఎస్, ఐదు సీట్ల దూరంలో కాంగ్రెస్ ఉన్నాయి. ఇది ఇలా ఉండగా బిజెపి నుంచి ముగ్గురు అభ్యర్థులు విజయం సాధించడం, స్వతంత్ర కాంగ్రెస్ రెబల్స్ ,అభ్యర్థులుగా ముగ్గురు అభ్యర్థులు విజయం సాధించడం, ఎంఐఎం పార్టీ తరపున ఇద్దరు విజయం సాధించడం జహీరాబాద్ రాజకీయ నాయకులకి ఒక సవాలు విసిరారు. మరి కాంగ్రెస్ పార్టీతో ఎంఐఎం పార్టీ కౌన్సిలర్లు కలిస్తే 16 ఓట్లు మరో ఎంపీ ఎక్స్ అఫీషియో ఓట్ కలిస్తే 17 ఓట్లు, కాంగ్రెస్ రెబల్గా ఇండిపెండెంట్ గా గెలిచిన ముగ్గురు అభ్యర్థులు కాంగ్రెస్కే సపోర్ట్ చేసినట్లయితే 20 మందితో మేయర్ పీఠాన్ని దక్కించుకునే అవకాశం అధికార కాంగ్రెస్ పార్టీకి ఉంటుంది. ఇది ఇలా ఉండగా టిఆర్ఎస్ విషయానికొస్తే 15 సీట్లు, ఒకవేళ ముగ్గురు బిజెపి కౌన్సిలర్లు మద్దతిస్తే 18 ఎమ్మెల్యే ఎక్స్ అఫీషియో ఓటుతో 19కి చేరుకుంటుంది .మ్యాజిక్ ఫిగర్ కి కావలసింది 19 సీట్లు మరి టిఆర్ఎస్ కి 19, కాంగ్రెస్ కి 20 అవుతున్నాయి మున్సిపల్ చైర్మన్ ఏ పార్టీకి దక్కే అవకాశం ఉంది. అధికారికంగా ఒకవేళ బి ఆర్ఎస్ బిజెపి కౌన్సిలర్లు టిఆర్ఎస్కు మద్దతు పలికితే టిఆర్ఎస్ లో ఉన్న ముస్లిం కౌన్సిలర్లు ఒప్పుకునే అవకాశం ఉంటుందా? యాంటీ బీజేపీగా ఉన్న ముస్లిం మెజార్టీ ఓటర్స్ మరి జహీరాబాద్ మున్సిపాలిటీ చైర్మన్ విషయంలో అధిష్టానం బిజెపి మద్దతు తీసుకున్నట్లయితే టిఆర్ఎస్ లో ఉన్న ముస్లిం కౌన్సిలర్లు అంగీకరిస్తారా లేదా ? అధికారం కోసం ఏ పార్టీ తోనైనా కలవడానికి సిద్ధంగా ఉన్నామని ప్రజలకు మెసేజ్ ను పంపుతారా? ఇప్పటి కలయికతో ఒకవేళ టిఆర్ఎస్, బిజెపి కలిసి చైర్మన్ రేసులో ఉంటే వచ్చే రాజకీయ భవిష్యత్తు ఎలా ఉంటుంది అని ఆలోచించుకుంటారా? ఏది ఏమైనాప్పటికీ జహీరాబాద్ నియోజకవర్గంలో మునిసిపాలిటీ చైర్మన్గా అధికార కాంగ్రెస్ పార్టీకే బిఆర్ఎస్దక్కే అవకాశం ఎవరికి ఉందని. జహీరాబాద్ లో ఉన్న ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రాజకీయ నాయకులు కలిసికట్టుగా చైర్మన్ పీఠాన్ని దక్కించుకుంటేనే తమరి యొక్క పేరు ప్రతిష్టలు రాష్ట్రస్థాయిలో ఉంటాయని. జహీరాబాద్ కాంగ్రెస్ అధిష్టానం ఒక ఫేస్ నాయకుడిగా ఉంచి అతడి నాయకత్వంలో ఎన్నికలలో పాల్గొంటే ఫలితాలు మరోలా ఉండేవి ఏమో నా అభిప్రాయం. తలో దారిలో పోవడం మూలంగానే ఫలితాలు కొంత నిరాశ జనకంగా ఉన్నాయని, అట్ల విషయంలో కూడా ఏకంగా ముగ్గురు కాంగ్రెస్ రెబల్స్ ఇండిపెండెంట్గా గెలవడం కూడా ఆలోచించదగ్గ విషయం ఉంది. ఏది ఏమైనప్పటికీ అధికార కాంగ్రెస్ పార్టీకి సపోర్ట్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని. గతంలో స్వర్గీయ బాగా రెడ్డి పార్లమెంట్ సభ్యులుగా జహీరాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారని. తుదానంతరం మాజీ మంత్రివర్యులు మొహమ్మద్ ఫరీదోద్దీన్ కూడా తన శాయశక్తుల జహీరాబాద్ అభివృద్ధికి కృషి చేశారు. అంతరం మాజీ మంత్రివర్యులు గీతారెడ్డి పెద్దపెద్ద ప్రాజెక్టుల్ని ,నిమ్స్ లాంటివి తీసుకొచ్చి జహీరాబాద్ అభివృద్ధికి ఎంతగానో కృషి చేశారు. షుగర్ ఫ్యాక్టరీని వీటన్నిటిని కూడా కాంగ్రెస్ పార్టీ చేసిందనిఅంటున్నారు అలాగే బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్సరాల జహీరాబాద్ కు అభివృద్ధి దిశగా వెళ్తుండగా సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చింది అదేవిధంగా జహీరాబాద్ ప్రజలు మున్సిపాలిటీ మేయర్ పీఠాన్ని ఎవరికి దక్కుతుందని ఎదురుచూస్తున్నారు,

# కోటగుళ్ళ శివ కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం



గణపురం,నేటిధాత్రి: గణపురం మండల కేంద్రంలో ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళు లోఈ నెల 15న నిర్వహించనున్న శివ కళ్యాణ మహోత్సవానికి గణపురం మండల కేంద్రంలోని దేవాలయాలు మండల అధికారులకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వాన పత్రికలనుశనివారం అందజేశారు. మండల కేంద్రంలోని గ్రామదేవతలు, పోచమ్మ తల్లి, శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయం, దక్షిణముఖ ఆంజనేయ స్వామి సాయిబాబా దేవాలయాల్లో వేద పండితులు గోవర్ధన దుర్వాస ఆచార్యులు, వేణుగోపాలచార్యులు వినయ్ లకు గణపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్ స్థానిక సిఐ కరుణాకర్ రావు తహసిల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి ఎంపీడీవో లంకపెల్లి భాస్కర్ ఎస్ఐ రేఖ అశోక్, రెండవ ఎస్ఐ గైకవాడ అమూల్య , గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ అల్లూరి అనూష విద్యుత్ శాఖ ఏఈ వెంకటరమణలకు కోటగుళ్ళ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కళ్యాణ ఆహ్వాన పత్రికలను అందజేశారు. సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు అందజేశారు.





# ఝరాసంఘం, ఏడుపాయల భక్తులకు శుభవార్త జాతరకు స్పెషల్ బస్సులు



**జహీరాబాద్,నేటిధాత్రి:**జహీరాబాద్ డిపో నుంచి వివిధ జాతరకు స్పెషల్ బస్సులను డీపో వర్గాలు ఏర్పాటు చేశాయి. ఝరాసంఘం, ఏడుపాయల స్పెషల్ బస్సులను ఎస్ఐ. వినయ్ కుమార్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించు కొని జహీరాబాద్ డిపో నుంచి కేతకి సంగమేశ్వర (ఝరాసంఘం) స్వామి ఆలయానికి ఏడుపాయల వనదుర్గామాత జాతరకు డీపో నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. శనివారం జహీరాబాద్ టౌన్ ఎస్ఐ. వినయ్ కుమార్ జాతర బస్సులకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఎస్ఐ. వినయ్ కుమార్ మాట్లాడుతూ.. ఆర్టీసీ కల్పించిన సదావకాశాన్ని భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రత్యేక బస్సులో సురక్షితంగా ప్రయాణించి దైవదర్శనం చేసుకోవాలని సూచించారు. జాతర కోసం శనివారం నుండి 18 వరకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు స్థానిక డిపో మేనేజర్ టీ.స్వామి పేర్కొన్నారు. ప్రత్యేక బస్సు సౌకర్యాన్ని భక్తులు వినియోగించుకోవాలన్నారు. ఆటో తదితర ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించి ఇబ్బంది పడొద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్వేత , గ్యారేజ్ ఇంచార్జ్ తిరుమలేష్, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాడిచెట్టు పై నుంచి పడి గీత కార్మికుడు మృతి



**వీణవంక, నేటిధాత్రి:**వీణవంక మండల పరిధిలోని కొండపాక గ్రామం మానేరు ఒడ్డు సమీపంలో గల్ల పొలంలో ప్రమాదశాత్తు తాడిచెట్టు పైనుంచి పడి గట్టు ఐలయ్య ( 55) అనే గీత కార్మికుడు మృతి చెందాడు స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.... గ్రామానికి చెందిన గట్టు ఐల్లయ్య రోజు వారి మాదిరిగానే శనివారం రోజున కల్లు గీత కోసం మానేరు సమీపంలో పొలంలో ఉన్న తాడిచెట్టు ఎక్కుతున్న కొద్ది సేపట్లోనే కనిపించకుండా పోవడంతో గీత కార్మికుడు పిలుచుకుంటూ వెళ్లేసరికి చెట్టు కింద పొలంలోనే పడిపోయి ఉన్నాడు ఈ ఘటన గమనించిన తోటి గీత కార్మికుడు ఇతరుల సహాయంతో పొలం గట్టు చేర్చి పరిశీలించగా అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు అనంతరం పోలీసులకు సమాచారం ఇవ్వగా మృతుని భార్య రాజేశ్వరి ఇద్దరు కుమారులు ఉన్నారు పెద్ద కుమారుడు శ్రీకాంత్ ఫిర్యాదు మేరకు ఎస్సై ఆవుల తిరుపతి మృతుని ఘటన స్థలానికి చేరుకొని మృతుడిని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

# మహానందికి పోటెత్తిన భక్తులు

**మహానంది, నేటిధాత్రి:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నంద్యాల జిల్లా మహానంది పుణ్యక్షేత్రానికి పలు ప్రాంతాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. ఈ క్రమంలో శనివారం మహానందిలోని పవిత్ర పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. అనంతరం గంగా కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఆలయ ఈవో నల్ల కాలువ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. పండితుల వేదమంత్రాల నడుమ మహానంది క్షేత్రంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# సేవాతీర్థ్ ప్రారంభంపై చంద్రబాబు అభినందనలు

**అమరావతి, నేటిధాత్రి:** ఢిల్లీలో నూతనంగా నిర్మించిన ప్రధానమంత్రి కార్యాలయం సేవా తీర్థ్ , సెంట్రల్ సెక్రటేరియెట్(కర్తవ్య భవన్) భవనాలను ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఘనంగా ప్రారంభించారు. ఇక నూతన కార్యాలయంలో తొలి రోజున ప్రధాని ఓ కొత్త సంక్షేమ పథకాన్ని ప్రారంభించారు. రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సాయం అందించేందుకు పీఎం-రాహత్ పేరుతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టింది కేంద్ర ప్రభుత్వం. ఈ చరిత్రాత్మక సందర్భాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'ఎక్స్' వేదికగా ప్రధానికి, కేంద్ర ప్రభుత్వానికి తన అభినందనలు తెలియజేశారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన కాంగ్రెస్

## నైతిక విజయం తమదే అన్న వేముల

**నిజామాబాద్, నేటిధాత్రి:** మామున్సిపల్ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని హత్య చేసి గెలిచిందని మాజీ మంత్రి,ఎమ్మెల్యే వేముల ప్రశాంత రెడ్డి తెలిపారు. ఈ ఎన్నికల్లో నైతిక విజయం బీఆరఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలదే అని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నామని నిబంధనలకు విరుద్ధంగా అధికార యంత్రాంగాన్ని దుర్వినయోగం చేశారని అన్నారు. రాత్రింబవళ్లు నోట్ల కట్టలు పంపిణీ చేశారని, మద్యాన్ని ఏరులై పారించారని ఆరోపించారు. కొన్నిచోట్ల రిగ్గింగ్ చేయడంవల్లే అక్కడ గెలిచారని తెలిపారు. అధికార బలాన్ని ఉపయోగించి ఎన్నికల్లో గెలిస్తే అది విజయం కాదని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ తీరును గమనిస్తున్నారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించామని కాంగ్రెస్ నాయకులు చెప్పుకుంటున్నప్పటికీ, ఆ పార్టీ సాంకేతికంగా విజయం సాధించిందే తప్ప నైతికంగా గెలిచింది బీఆరఎస్ పార్టీ అని అన్నారు. కాంగ్రె స్ పార్టీ అధికార దుర్వినియోగం చేస్తూ, మద్యం, డబ్బులు, చీర లు పంపి ణీ చేసిందని, అన్ని అవాంతరాలను ఎదుర్కొని బీఆరఎస్ అభ్యర్థులు వీరోచితంగా పోటీలో నిలిచారన్నారు.ఎన్నికల్లో గెలుపోటములు సహజమని, ఓడినా, గెలిచినా తాము ఎప్పటికీ ప్రజల పక్షమేనని ఎమ్మెల్యే అన్నారు. అధికార పార్టీ అభ్యర్థులకు బీఆరఎస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారని పేర్కొన్నారు. అధికార దుర్వినియోగం, మద్యం, డబ్బు పంపకాలతో కాంగ్రెస్ పార్టీ ఓటర్లను ప్రలోభాలకు గురిచేసిందని ఆరోపించారు. అయినప్పటికీ మెజార్టీ సీట్లు సాధించలేకపోయిందని తెలిపారు.

# చక్రం తిప్పిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

## కామారెడ్డిలో హంగ్‌తో అస్పష్టత

**నిజామాబాద్, నేటిధాత్రి:** టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ సొంత మండలం భీంగల్‌లో చక్రం తిప్పారు. రెండు రోజుల ముందు వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. దీంతో ప్రజాపాలనకు జనం జైకొట్టారు. ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి భీంగల్ మున్సిపాలిటీని సవాల్‌గా తీసుకున్నా సక్సెస్ కాలేకపోయారు. బీఆరఎస్ నాలుగు స్థానాలతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఆర్మూర్ మున్సిపాలిటీలో బీజేపీ జెండా ఎగరేయడానికి ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి సర్వశక్తులు ఒడ్డినా 8 చోట్ల మాత్రమే గెలుపు సాధించగలిగారు. 19 స్థానాలు దక్కించుకొని కాంగ్రెస్ మ్యాజిక్ ఫిగర్ సొంతం చేసుకుంది. రెబెల్స్ పోటీలో లేకుంటే మరో మూడు వార్డులు కాంగ్రెస్ కు దక్కేవి. బీఆరఎస్ 5 స్థానాలు, మజ్లిస్ ఒక చోట గెలువగా ఇండిపెండెంట్‌లుగా పోటీ చేసిన ముగ్గురు రెబెల్స్ విజయం సాధించారు. 38 వార్డులున్న బోధన్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ 17 వార్డులు కైవసం చేసుకుంది. రెబెల్స్‌తో కొన్ని వార్డుల్లో పార్టీకి నష్టం వాటిల్లింది. మజ్లిస్ గత వైభవాన్ని చాటుతూ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 3 వార్డులకే పరిమితమైంది. బీఆర్?ఎస్? ఐదు వార్డులు గెలువగా కాంగ్రెస్ రెబెల్ ఒకచోట విజయం సాధించారు. బాన్సువాడ, ఎల్లారెడ్డి, బిచ్‌కుంద మున్సిపాలిటీల్లో కాంగ్రెస్‌కు స్పష్టమైన మెజార్టీ వచ్చింది. బాన్సువాడలో 19 వార్డులకుగాను 11 , ఎల్లారెడ్డి వార్డులకు 10, బిచ్‌కుందలో 12 వార్డులకు 10 వార్డులను కాంగ్రెస్ కైవసం చేసుకుంది. కామారెడ్డి మున్సిపాలిటీల్లో ఓటర్లు విలక్షణ తీర్పు ఇచ్చారు. మ్యాజిక్ ఫిగర్ చేరుకునేందుకు ఏ పార్టీకి స్పష్టమైన మెజార్టీ రాలేదు. చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఆయా పార్టీలకు ఇండిపెండెంట్లు, ఎక్స్ అఫిషియో సభ్యులు కీలకం కానున్నారు.

# పార్టీ మారిన పలువురికి తప్పని ఓటమి

## ఓటుతో ప్రజలు దూరం పెట్టిన వైనం

**హైదరాబాద్, నేటిధాత్రి:** పదవుల కోసం ఇష్టారీతిన పార్టీలు మారిన నేతలకు ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఓటర్లు గట్టిగా బుద్దిచెప్పారు. పలు జిల్లాల్లో పార్టీ మారిన వారిని ప్రజలు తిరస్కరించారు. బీఆరఎస్ పార్టీలో పదవులు అనుభవించి, అవసరాలు తీరగానే అధికార పార్టీలకు వెళ్లిన పలువురికి ఈ ఎన్నికల్లో ఓటర్లు షాకిచ్చారు. నల్లగొండ జిల్లా చౌటుప్పల్‌కు చెందిన వెన్‌రెడ్డి రాజు గతంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ నుంచి బీఆరఎస్ తరఫున కౌన్సిలర్‌గా గెలిచారు. దాంతో ఆతడికి బీఆరఎస్ పార్టీ చైర్మన్ పదవి కట్టబెట్టింది. పార్టీలో మున్సిపల్ చైర్మన్ పదవి అనుభవించిన అతను ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ఆయన తన భార్య వెన్‌రెడ్డి సంధ్యను కౌన్సిలర్ బరిలో దింపారు. 16వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగిన ఆమెను ఏకంగా 374 ఓట్ల తేడాతో ఓడించి రాజుకు దిమ్మతిరిగేలా చేశారు. మెదక్ జిల్లా గజ్వేల్ మున్సిపాలిటీలో బీఆరఎస్ పార్టీ తరఫున కౌన్సిలర్‌గా గెలిచిన గాడిపల్లి భాస్కర్‌ను చైర్మన్ పదవి కూడా వరించింది. 2014 నుంచి 2020 వరకు ఏకంగా ఆరేళ్ల మున్సిపల్ చైర్మన్ పదవి అనుభవించారు. అవసరం తీరిన తర్వాత బీఆరఎస్‌ను వదిలేసి బీజేపీలో చేరారు. ఈ ఎన్నికల్లో ఆయన భార్య గాడిపల్లి కళ్యాణిని బీజేపీ అభ్యర్థిగా బరిలో దింపారు. కానీ ఓటర్లు దిమ్మతిరిగేలా షాకిచ్చారు. ఏకంగా 529 ఓట్ల తేడాతో ఓడించారు. బీఆరఎస్ అభ్యర్థి గోలి మమత ఆమెపై ఘన విజయం సాధించారు. ఎన్నికల్లో బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ప్రచారం చేసినా బీజేపీ అభ్యర్థికి ప్రయోజనం దక్కలేదు. బీఆరఎస్ పార్టీలో ఉన్నప్పుడు చైర్మన్ పదవి అనుభవించి, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆ పార్టీలోకి జంప్ అయిన వ్యక్తికి ఓటర్లు బుద్ధిచెప్పారు. నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీలో మల్లెల రాజశ్రీ బీఆరఎస్ పార్టీ నుంచి కౌన్సిలర్‌గా గెలిచారు. ఆ తర్వాత వైస్ చైర్మన్ పదవి దక్కింది. బీఆరఎస్‌లో పదవి అనుభవించిన మల్లెల రాజశ్రీ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆ పార్టీలోకి జంప్ అయ్యారు. ఈ ఎన్నికల్లో కూడా భీంగల్ మున్సిపాలిటీలోని 9వ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దిగారు. అయితే ఓటర్లు ఆమెకు షాకిచ్చారు. ఆమెపై బీఆరఎస్ అభ్యర్థి రవి నీలం 75 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.

# సిపిఐ నేత గిరిప్రసాద్ సతీమణి కమలాదేవి మృతి

## సంతాపం ప్రకటించిన ఎమ్మెల్యే కూనంనేని

**హైదరాబాద్, నేటిధాత్రి:** సీపీఐ అగ్ర నాయకులు, కామ్రేడ్ నల్లమల గిరిప్రసాద్ సతీమణి నల్లమల కమలాదేవి (87) ఇకలేరు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె శనివారం ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లో కన్నుమూశారు. కమలాదేవి భౌతిక కాయాన్ని బంధువులు, పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు, శ్రేయోభిలాషుల సందర్శనార్థం జూబ్లీహిల్స్‌లోని ఆమె పెద్ద కుమార్తె నివాసంలో ఉంచనున్నారు. సాయంత్రం 4 గంటల వరకు అక్కడే ఉంచి తరవాత సాయంత్రం 5-00 గంటలకు జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. నల్లమల కమలాదేవి మృతిపట్ల సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సంతాపం ప్రకటించారు. నల్లమల కమలాదేవి తన భర్త గిరిప్రసాద్‌కు అనునిత్యం వెంట నడిచి ఆయన పోరాటంలో భాగస్వాములయ్యారని అన్నారు. వారి కుటుంబసభ్యులతో తనకు ప్రత్యేకమైన అనుబంధం ఉందని అన్నారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# మున్సిపల్ ఎన్నికల్లో దౌర్జన్యాలు

## ▶▶ కాంగ్రెస్ అక్రమాలతో గెలుపు ▶▶ మాజీమంత్రి తలసాని శ్రీనివాసయాదవ్

**సిద్దిపేట, నేటిధాత్రి:** మున్సిపల్ ఎన్నికల్లో అధికార పార్టీ పలు దౌర్జన్యాలకు పాల్పడిందని, డబ్బులు, మద్యం ఏరులై పారించిందని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విడియా సమావేశంలో మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ అబద్దాల పునాదులు విద పుట్టి అన్ని దొంగ హావిలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసులను అడ్డుపెట్టుకొని అధికారం నడిపిస్తుందని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల్లో గుడ్డిలో మెల్లలాగా కాంగ్రెస్ గెలిచిందన్నారు. బీఆరఎస్ కార్యకర్తలు ధైర్యంగా పోరాటం చేసి గెలుపొందారని కొనియాడారు. రాజకీయ వ్యవస్థలో ప్రభుత్వాలు ఎపుడు కూడా శాశ్వతం కాదు. ప్రజలు శాశ్వతం. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కి సరైన గుణపాఠం చెబుతారని జోస్యం చెప్పారు. కాంగ్రెస్ ఎక్కడ ఒక్క ప్రాజెక్ట్ నిర్మించిన దాఖలాలు లేవని పేర్కొన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఫ్రీ టికెట్ పెట్టి పురుషులకు డబుల్ రెట్లు పెంచారని ఆరోపించారు.కేసీఆర్ పాలనలో ఎన్నో అద్భుతాలు చూశారని, రాష్ట్రం సాధించడం ఒక్క అద్భుతమైన ఘట్టమని, తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేయాలని అనేక ప్రాజెక్ట్ లు నిర్మించారని తెలిపారు. గతంలో నీరు, విద్యుత్ లేక రైతులు ఇబ్బంది పడ్డారని, పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఇబ్బంది పడితే కేసీఆర్ పంట సహాయం చేశారని గుర్తు చేశారు.తాను టీడీపీ లో ఉన్నపుడు 5గంటలకు మించి విద్యుత్ రాకపోయేదని వివరించారు. రియల్ ఎస్టేట్ రంగం కాంగ్రెస్ ప్రభుత్వంలో కుదేలయింది ని, కేసీఆర్ హయాంలో భూముల ధరలు ఆకాశాన్ని అంటితే కాంగ్రెస్ హయాంలో భూముల ధరలు పడిపోయాయని అన్నారు. సిద్దిపేటను హరీష్ రావు బాగా అభివృద్ధి చేశారని ప్రశంసించారు.

# ప్రజా బడ్జెట్: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, నేటిధాత్రి:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజల ఆశలను నెరవేర్చే బడ్జెట్ అని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. సంక్షేమం, అభివృద్ధికి అధిక ప్రాధాన్యత బడ్జెట్ కేటాయింపులు చేశారని ఆయన చెప్పారు. శనివారం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టిన బడ్జెట్ 2047 స్వర్ణాంధ్ర లక్ష్యాలకు అనుగుణంగా ఉందని ఆయన తెలిపారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్ గా మార్చేందుకు ముప్పయ్ వేల కోట్లు కేటాయించడం గొప్ప ముందడుగని ఆయన అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి రాయలసీమ అభివృద్ధిపట్ల ఉన్న అంకిత భావాన్ని తెలుపుతుందని ఆయన చెప్పారు. అలాగే రాష్ట్ర అభివృద్ధి 10.75 శాతంగా ఉంటుందని ఆర్థిక శాఖ అంచనా నిజం అవుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంపై సుమారు పది లక్షల అప్పు పెట్టి వెళ్ళిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన విధ్వంశాన్ని సరిదిద్దుతూ అభివృద్ధి, సంక్షేమం వైపు రాష్ట్రాన్ని పరుగులు పెట్టించేందుకు ఈ బడ్జెట్ దోహదపడుతుందని ఆయన చెప్పారు.

# కామిడీతో కూడిన ఎమోషనల్ చిత్రం 'నవాబ్ కేఫ్




**తిరుపతి, నేటిధాత్రి:** ఆశిన్ సురేష్ ఎంటర్టైన్మెంట్ లో ప్రమోద్ హర్ష దర్శకత్వంలో రూపొందిన నవాబ్ దీక్ష మంచి కామెడీ లవ్ ఎమోషనల్ తో కూడుకున్న చిత్రమని ఆ చిత్ర హీరో, హీరోయిన్ శివా కందుకూరి, తేజ అశ్విని తెలిపారు. తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్లో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఫ్యామిలీ డ్రామాతో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 20వ తేదీన విడుదలవుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి జీవితానికి దగ్గరగా ఇమడగల చిత్రం ఇది అని వెల్లడించారు. మొదట్లో ఈ చిత్రానికి చాయ్ వాలా అనే పేరు పెట్టిన షూటింగ్ పూర్తి అయిన తర్వాత చిత్ర కథకనుగుణంగా నవాబు కేప్ పేరును ఖరారు చేశామన్నారు. ఈ చిత్రాన్ని ప్రతి ఒక్కరు ఆదరించి, విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ప్రైవేట్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో చిత్రం ట్రైలర్ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో దర్శకులు ప్రమోద్ హర్ష, కో ప్రొడ్యూసర్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఝరాసంగం మండల ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు

## ఝరాసంగం మండల అధ్యక్షులు షైక్ రబ్బానీ



**జహీరాబాద్, నేటిధాత్రి:** ఝరాసంగం మండల ప్రజలకు ఎంఐఎం పార్టీ మండల అధ్యక్షులు షైక్ రబ్బానీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలంతా భక్తి, శద్ధలతో ఉపవాస దీక్షలు, జాగరణ నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. హిందూ పండుగల్లో మహాశివరాత్రికి ప్రత్యేకత ఉంది. ఏటా మాఘ బహుళ చతుర్దశి నాడు చంద్రుడు శివుని జన్మ నక్షత్రమైన ఆరుద్ర యుక్తుడైనప్పుడు మహా శివరాత్రి వస్తుంది. శివపురాణం ప్రకారం.. పరమేశ్వరుడు ఈ రోజే లింగాకారంగా ఆవిర్భవించాడని చెబుతారు. ఆదిదేవుడిగా, సర్వజ్ఞుడిగా, భోళాశంకరుడిగా, పరమశివునిగా కీర్తించబడే పరమాత్మయే ఈశ్వరుడు. మహా శివరాత్రిని పురస్కరించుకుని ఝరాసంగం మండల ప్రజలకు పరమేశ్వరుడి ఆశీర్వాదులు దక్కాలని ప్రార్థిస్తున్నట్టు షైక్ రబ్బానీ పేర్కొన్నారు..

# శివరాత్రి రుద్రుడికి ప్రీతకరం

## ఉపవాసంతో స్వామికి అర్చన మంచిది

**ద్రాక్షారామం, నేటిధాత్రి:** శివుడికి ఎంతో ప్రీతికరమైన రోజు మహా శివరాత్రి. హిందువులు పెద్ద పండుగల్లో శివరాత్రి ఒకటి. పార్వతీదేవిని శివుడు పెళ్లాడిన రోజునే ఈ పండుగగా జరుపుకుంటారు. అలాగే శివపురాణంలో మహాశివరాత్రికి సంబంధించి ఇంకొన్ని కథలు కూడా ఉన్నాయి. మాఘమాసంలోని కృష్ణ పక్ష చతుర్దశి రోజున మహా శివరాత్రి వస్తుంది. ఈ రోజున శివుడిని భక్తి, పూజలతో కొలిస్తే అంతా మంచి జరుగుతుందని నమ్ముతారు. ఈ ఏడాది అలాంటి పవిత్రమైన రోజు ఫిబ్రవరి 15న వచ్చింది. దేశమంతటా శివాలయాల్లో పెద్ద ఎత్తున శివరాత్రి సంబరాలు జరుగుతుంటాయి. శివరాత్రి అనగానే అందరికీ వెంటనే గుర్తొచ్చేది. ఉపవాసం, జాగరణ. ఈ రోజున ఉపవాసం ఉండి, రాత్రి జాగరణ చేస్తే పుణ్యం దక్కుతుందని భక్తులు ప్రగాఢంగా నమ్ముతారు.శివరాత్రి నాడు తెల్లవారుజామునే లేచి, స్నానం చేసి ఆ తర్వాత శివరాత్రి వ్రతాన్ని మొదలుపెట్టాలి. ఈ వ్రతం చేసేటప్పుడు ఉపవాసం, జాగరణం, బ్రహ్మచర్యం అనే నియమాలు పాటించాలి. ఇంట్లోనే గానీ, ఆలయంలోగానీ వ్రతాన్ని ఆచరించవచ్చు. రాత్రంతా జాగరణం ఉండి, ఉదయాన్నే స్నానం చేశాక మళ్లీ పూజ చేసి వ్రతాన్ని విడవాలి. అన్నం లాంటి రోజూ తీసుకునే ప్రధాన ఆహారం కాకుండా పాలు, పండ్లు మాత్రమే, అదీ సాయంత్రం పూటనే తీసుకోవాలి. ఇతరులతో దైవ సంబంధమైన మాటలనే ఎక్కువగా మాట్లాడితే మంచిది. ఓం నమః శివాయ మంత్రాన్ని జపిస్తూ ఉండాలి.అనారోగ్యంతో ఉన్నప్పుడు ఉపవాసం ఉండకండి.మహా శివరాత్రి నాడు భక్తులు ఉపవాస దీక్షను పాటిస్తారు. చాలామంది కఠినంగా ఉండి.. కనీసం నీరు కూడా తాగరు. దీనిని నిర్జల ఉపవాసం అంటారు. కొంతమంది పాలు పండ్లు లాంటి సాత్విక ఆహారం తీసుకుంటారు. ప్రస్తుతం జీవన ప్రమాణాల దృష్ట్యా పెరుగు, మజ్జిగ, కొబ్బరి నీరు డ్రై ఫ్రూట్స్ వంటివి కూడా తినవచ్చు. శివరాత్రి మరుసటి రోజు సూర్యోదయం అయిన తరువాత ఉపవాస దీక్షను విరమించాలి. మహాశివరాత్రి ఉపవాస సమయంలో కొన్ని ఆహారాలను ఖచ్చితంగా తినకూడదు. వీటిలో గోధుమలు, బియ్యం, పప్పులు మరియు పప్పుధాన్యాలు వంటి ధాన్యాలు ఉన్నాయి. ఉల్లిపాయలు, వెల్లుల్లి , ఉడికిన పదార్థాలను తినకూడదు. ఇంకా వీటితో పాటుగా మద్యం, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండాలని పండితులు చెబుతున్నారు. శివరాత్రికి చేసే జాగరణ మనలో ఉన్న శివత్వాన్ని జాగృతం చేస్తుంది. జాగరణం మనలో ఉన్న శివుడిని జాగృతం చేస్తుంది, తమస్సును తొలగిస్తుంది. సినిమాలు చూస్తునో, పిచ్చి కబుర్లు చెప్పుకుంటూనో, కాలక్షేపం చేస్తూనో చేసే జాగరణకు అది జాగరణ అవ్వదు, కాలక్షేపం మాత్రమే అవుతుంది. అప్పుడు పుణ్యం రాకపోగా, ఆ సమయంలో మట్లాడిన చెడు మాటల వలన పాపం వస్తుంది. శివరాత్రి మరునాడు ఉదయం శివాలయాన్నిసందర్శించి, ప్రసాదం తీసుకుని, ఇంటికి వచ్చి భోజనం చేసి ఉపవాస వ్రతం ముగించాలి. అందరూ గుర్తుపెట్టుకోవలసిన ముఖ్య విషయం, శివరాత్రి నాడు ఉపవాసం, జాగరణ చేసినవారు, తరువాత రోజు రాత్రి వరకు నిద్రించకూడదు. అప్పుడే సంపూర్ణఫలం దక్కుతుందని చెప్తారు.

# అమెరికాలో భారత విద్యార్థి అదృశ్యం

## కొనసాగుతున్న గాలింపు చర్యలు

**బెంగళూరు, నేటిధాత్రి:** అమెరికాలో భారత విద్యార్థి అదృశ్యమయ్యాడు. కర్ణాటకకు చెందిన సాకేత్ శ్రీనివాసయ్య (22) ఫిబ్రవరి 9 నుంచి కన్పించకుండా పోయాడు. దీంతో అతడి కోసం పోలీసులు గాలింపుచర్యలు చేపట్టారు.సాకేత్ బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో చదువుతున్నాడు. అతడు చివరిసారిగా క్యాంపస్‌కు కిలోమీటరు దూరంలో ఉన్న లేక్ అంజా సమీపంలో కన్పించినట్లు తెలుస్తోంది. అక్కడ అతడి పాస్‌పోర్టు, ల్యాప్‌టాప్ ఉన్న బ్యాక్‌ప్యాక్‌లను అధికారులు గుర్తించారు. అతడిని గుర్తించేందుకు స్నేహితులతో కలిసి స్థానిక అధికారులు గాలిస్తున్నారు. ఈ ఘటనపై శాన్‌ఫ్రాన్సిస్కోలోని భారత రాయబార కార్యాలయం స్పందించింది. సాకేత్ కుటుంబసభ్యులతో మాట్లాడుతున్నామని, వారికి అన్నివిధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చింది. అమెరికా అధికారులతోనూ నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపింది.

# కరువు ప్రాంతాలైన రాయలసీమ ప్రాంత అభివృద్ధి,హార్టికల్చర్ హబ్ కోసం 30 వేల కోట్లు కేటాయించిన

## యువతలో దాగివున్న స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కోసం 1232కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు

## ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు హర్షం వ్యక్తం చేసిన

## రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్

## చంద్రన్నకు బీసీలకు పట్ల ఉన్న ప్రేమ తెలియజేస్తుంది




**తిరుపతి, నేటిధాత్రి:** ఆర్థిక మంత్రివర్యులు పయవుల కేశవ్ 2026-27 బడ్జెట్ ని అసెంబ్లీలో 3,32,205 కోట్లతో ప్రవేశపెట్టడం జరిగిందని శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ చెప్పారు. ఇది అన్ని వర్గాలను,ప్రజలు మెచ్చే బడ్జెట్ అని, ఇటువంటి బడ్జెట్ను ప్రవేశపెట్టినటువంటి ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు అన్నారు.వెనుకబడిన కులాల కోసం,బీసీ సంక్షేమానికి 51,021 కోట్లు,ఎస్సీ సంక్షేమ అభివృద్ధికి 20644కోట్లు, మైనార్టీ సంక్షేమానికి 6090 కోట్లు, మహిళా సంక్షేమానికి 4582 కోట్లు,వైద్య,ఆరోగ్యం కోసం 19360 కోట్లు, అమరావతి డెవలప్మెంట్ కోసం 6000 కోట్లు,పోలవరం నిర్మాణానికి 6105 కోట్లు, కరువు ప్రాంతాలైన రాయలసీమ ప్రాంత అభివృద్ధి,హార్టికల్చర్ హబ్ కోసం 30 వేల కోట్లు,విశాఖ తూర్పు చుట్టుప్రక్కల ప్రాంతాల అన్నీ కలుపుకొని అభివృద్ధి కోసం 30 వేల కోట్లు ఎంతో ఆనందమని చెప్పారు. పట్టణాలు,పరిశ్రమలు అభివృద్ధి చెందితే యువతకు ఉద్యోగ అవకాశాలు ఎక్కువ ఉంటాయన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలు చదువుకొనే గురుకులాలు,హాస్టల్స్ లలో విద్య ప్రమాణాలు మెరుగు కోసం 300 కోట్లు కేటాయించడం,మౌలిక సదుపాయాలు పెట్టుబడుల కోసం 1128కోట్లు, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్య వ్యాప్తి,విద్యకు ప్రాధాన్యతనిస్తూ పాఠశాలల అభివృద్ధి కోసం 32,308 కోట్లు కేటాయించడం ఎంతో ఆనందం అన్నారు. ఆర్థికంగా తిరోగమన వైపు ఎదగటానికి పరిశ్రమలకు3162 కోట్లు, మహిళా అభివృద్ధి కోసం శిశు సంక్షేమ శాఖకు4582కోట్లు, విద్యుత్ రంగానికి 13934 కోట్లు, గ్రామాలలో మౌలిక వసతులు రోడ్లు నిర్మాణాలకి పంచాయితీరాజ్ శాఖ కి 22 942 కోట్లు బడ్జెట్లో కేటాయించడం హర్షదాయకమన్నారు.అటవీ శాఖకు 714కోట్లు,రోడ్ల మరమ్మత్తు కోసం,రవాణా సౌకర్యం కోసం9,856కోట్లు కేటాయించారన్నారు. యువతలో దాగివున్న స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కోసం 1232కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. పేదల ఇండ్ల నిర్మాణం కోసం గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు పక్కా గృహాల నిర్మాణం కోసం 5451 కోట్లు, గతంలో ఎన్నడు లేని విధంగా ఎన్టీఆర్ పింఛన్ భరోసా కార్యక్రమానికి27719 కోట్లు, ఒకరోజు ముందుగానే ఇంటి వద్దకు పింఛను ఇచ్చే కుటమి ప్రభుత్వానికి ప్రజలు రుణపడి ఉంటారన్నారు.దీపం పథకం 2కి 2601కోటి, స్రి శక్తి కి 1420కోట్లు,ఆటో డ్రైవర్లకి 450కోట్లు,గత ఐదేళ్ల కాలంలో విధ్వంస పాలన కొనసాగిందని,ఇప్పుడు పెట్టుబడుల కోసం చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్,నారా లోకేష్, ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణధామంగా చేస్తున్నారన్నారు.ఇచ్చిన హామీలో భాగంగా నేతన్నలకు ఉచిత విద్యుత్ కోసం 600కోట్లు,కెటాయిస్తూ వాళ్ళ అభివృద్ధికి ప్రభుత్వం ముందు ఉంటుందని అన్నారు.తిరుపతిని పంచ పర్యాటక కేంద్రంగా, టెంపుల్ సిటీ,పర్యాటక రంగానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. తిరుపతి ఈఎస్ఐ హాస్పిటల్స్ లో కార్మికుల కోసం 50 పడకల ఉండి 100 పడకలకు చేసామన్నారు. పెట్టుబడిదారులకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామం గా ఉందన్నారు.భావితరాలకు బంగారు బాట వేయడంలో తూర్పున విశాఖ ప్రాంతాలు అభివృద్ధి,పడమట రాయలసీమను కరువు రహిత ప్రాంతంగా అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్, ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి ప్రతేక ధన్యవాదాలు చెప్పారు.

# జన్మదినం వేళ 'సేవ'తో మనసు చాటుకున్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి కుమార్తె గెహిని రెడ్డి



## మా నాన్న తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి సేవా దృక్పథమే నాకు స్ఫూర్తి.. డాలర్స్ దివాకర్ రెడ్డి కుమార్తె గెహిని రెడ్డి...



**తిరుపతి, నేటిధాత్రి:** తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాలర్స్ దివాకర్ రెడ్డి కుమార్తె గెహిని రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని శనివారం తిరుపతిలోని స్విమ్స్ ఆసుపత్రిలో విశేష సేవా కార్యక్రమాలు నిర్వహించారు.ఆడంబరాలకు పోకుండా, సమాజానికి ఉపయోగపడే రీతిలో రోగులకు సేవ చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.స్విమ్స్ ఆసుపత్రికి వచ్చే వృద్ధులు, వికలాంగులు మరియు నడవలేని స్థితిలో ఉన్న రోగుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, వారి కోసం ప్రత్యేకంగా వీల్ చైర్లను అందజేశారు.ప్రాణం విలువ – రక్షణ అవసరం' అనే సందేశంతో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లను పంపిణీ చేసి, రహదారి భద్రతపై అవగాహన కార్యక్రమం.ద్విచక్ర వాహనదారుల భద్రత ప్రాముఖ్యతను వివరిస్తూ స్విమ్స్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు పలువురికి హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు.రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఈ సందర్భంగా కోరారు.ఈ సందర్భంగా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ. నా కుమార్తె గెహిని రెడ్డి జన్మదినాన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం



సంతోషంగా ఉంది. ఆపదలో ఉన్న వారికి సాయం చేయడమే నిజమైన వేడుక," అని పేర్కొన్నారు.తన కుమార్తె పుట్టినరోజున ఇటువంటి మంచి కార్యక్రమాల్లో పాల్గొన్న అధికారులకు మరియు ఆశీస్సులు అందించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.పుట్టినరోజు సందర్భంగా తోటి వారికి సహాయపడటం, ముఖ్యంగా రోగుల అవసరాలను తీర్చడం నాకు ఎంతో సంతృప్తినిస్తోంది కుమారి గెహిని రెడ్డి అన్నారు.స్విమ్స్ డైరెక్టర్ ఆర్ వి కుమార్ సాధారణంగా పుట్టినరోజులను ఆడంబరంగా జరుపుకోవడం చూస్తుంటాం. కానీ, డాలర్స్ దివాకర్ రెడ్డి కుమార్తె గెహిని రెడ్డి స్విమ్స్ ఆసుపత్రిని వేదికగా చేసుకుని రోగుల అవసరాలను గుర్తించడం చాలా గొప్ప విషయం.రవాణా శాఖ అధికారి మురళి మాట్లాడుతూ: "పుట్టినరోజు అంటే పార్టీలు, విందులు మాత్రమే కాదు.. సామాజిక బాధ్యత అని గెహిని రెడ్డి నిరూపించారు. రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ హెల్మెట్లు పంపిణీ చేయడం అభినందనీయం. ఇది ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుంది."తిరుపతి టౌన్ డీఎస్పీ భక్తవస్తలం మాట్లాడుతూ"పోలీస్ శాఖ ఎప్పుడూ ప్రజల రక్షణ కోసం పాటుపడుతుంది. ఒక ప్రజా ప్రతినిధి కుమార్తెగా గెహిని రెడ్డి హెల్మెట్ పంపిణీని ఎంచుకోవడం సమాజానికి మంచి సందేశాన్ని ఇస్తుంది. అలాగే ఆసుపత్రికి వీల్ చైర్స్ అందించడం రోగులకు గొప్ప ఊరట అని అన్నారు.స్విమ్స్ అధికారులు మరియు సిబ్బంది ఈ చొరవను అభినందిస్తూ, చైర్మన్ కుటుంబానికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెహికల్ ఇన్స్పెక్టర్ స్విమ్స్ ఉద్యోగ సంఘాలు నేతలు,ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ ఉద్యోగస్తులు,మరియు అభిమానులు పాల్గొని గెహిని రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# 2వ వార్డ్ నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సానియా ఖదీర్ ఘన విజయం సాధించారు.



**జహీరాబాద్, నేటిధాత్రి:** ప్రజల నమ్మకాన్ని సంపూర్ణంగా గెలుచుకుని భారీ మెజార్టీతో కౌన్సిలర్గా ఎన్నికైన సానియా ఖదీర్కు వార్డ్ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎన్నికల ప్రచారంలో ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కార హామీలు ఇచ్చిన ఆమె నిజాయితీ, సేవాభావం ఈ విజయానికి కారణమని స్థానికులు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విధానాలను ఇంటింటికి తీసుకెళ్లి ప్రజల మద్దతు కూడగట్టడంలో ఆమె కీలక పాత్ర పోషించారని పార్టీ నాయకులు ప్రశంసించారు. విజయం అనంతరం మాట్లాడిన సానియా ఖదీర్ తనపై నమ్మకం ఉంచిన ప్రతి ఓటరికి కృతజ్ఞతలు తెలుపుతూ, వార్డ్ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం ప్రజల సేవలో ఉంటానని హామీ ఇచ్చారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, మహిళలు యువతకు ఉపాధి అవకాశాలు వంటి మౌలిక సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తానని తెలిపారు. ఈ ఘనవిజయంతో జహీరాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరిగిందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రభుత్వ పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ విరాళం

## సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య



**నర్సంపేట,నేటిధాత్రి:** చెన్నారావుపేటలోని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో తాగునీటి ఇబ్బందుల పట్ల హెడ్ మాస్టర్, విద్యార్థుల విన్నపం మేరకు గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణచైతన్య రెడ్డి, రూ.30 వేల విలువైన వాటర్ ప్యూరిఫైయర్ను విరాళంగా అందజేశారు. పాఠశాలలో శుద్ధమైన మరియు సురక్షితమైన తాగునీరు అందుబాటులో ఉండేలా ఈ ప్యూరిఫైయర్ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దీని ద్వారా విద్యార్థులు ప్రతిరోజూ పరిశుభ్రమైన నీటిని పొందగలరని తెలిపారు. ఈ సందర్భంగా హెడ్ మాస్టర్ మానుపాటి పాపమ్మ ,ఉపాధ్యాయులు విద్యార్థులు సర్పంచ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తీసుకున్న ఈ నిర్ణయం అభినందనీయమని వారు పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి మరియు విద్యార్థుల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతాయని సర్పంచ్ తెలిపారు.

# 33 వ వార్డు కౌన్సిలర్ ఎస్ ఎల్ ఎన్ మాధవి రమేష్ ను సన్మానం చేసిన అభిమానులు



**వనపర్తి, నేటిధాత్రి:** వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి ఆర్యవైశ్య సంఘము మాజీఉపాధ్యక్షుడు నాచీ మాధవిరమేష్ ను అప్పాయపల్లి మాజీ ఉప సర్పంచ్ కాంగ్రెస్ పార్టీసీనియర్ నేత ఆనంద్ రావు శ్రీకృష్ణ ప్రింటర్స్ యజమాని ఆర్యవైశ్య దుశాలువతో సన్మానించారు ఈ సందర్భంగా 33 వ వార్డులో ప్రజలు మున్సిపల్ కౌన్సిలర్ గా ఆర్యవైశ్య మహిళా ను గెలిపించి నందుకు వారు 33 వ వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు

# పుల్వామా అమరవీరుల త్యాగం చిరస్మరణీయం డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్




**శేరిలింగంపల్లి, నేటిధాత్రి:** దేశ రక్షణ కోసం పుల్వామా దాడిలో ప్రాణాలర్పించిన వీర జవాన్ల త్యాగాలు వెలకట్టలేనివని డివిజన్ నాయకులు ఆంజనేయులు సాగర్ అన్నారు. 2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన సైనికులకు నివాళిగా, సిద్ధిక్ నగర్లో సైనిక్ టీం నాగరాజు ఆధ్వర్యంలో 'బ్లాక్ డే' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంజనేయులు సాగర్ అమరవీరుల చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన సైనికుల పట్ల ప్రతి ఒక్కరూ కృతజ్ఞతతో ఉండాలని, వారి స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సైనిక్ టీం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కూల్ బ్యాగులను ఆంజనేయులు సాగర్ గారు స్థానిక పిల్లలకు పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం ద్వారా అమరవీరుల జ్ఞాపకార్థం సహాయం చేయడం అభినందనీయమని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు లక్ష్మీబాయి, గువ్వల రమేష్, సాగర్, ఆనంద్, సైనిక్ టీం సభ్యులు మరియు సిద్ధిక్ నగర్ యువకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు

# వ్యవసాయంతోనే ఆర్థికరంగం బలోపేతం

▶▶దేశ వ్యవసాయ రంగంలో ఏపి వాటా 10 శాతం ▶▶వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధింపు ▶▶పీఎం కిసాన్ పథకం కింద రూ.6,600 కోట్లు ▶▶వ్యవసయా బడ్జెట్ ప్రవేశ పెట్టిన అచ్చన్నాయుడు

**అమరావతి, నేటిధాత్రి:** 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వ్యవసాయ బడ్జెట్ను మంత్రి అచ్చెన్నాయుడు ఏపీ అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. వ్యవసాయం లాభసాటిగా మారితేనే గ్రావిణ ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుందని, దాని ద్వారానే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని వివరించారు. రైతులను రాజులుగా చేయడమే లక్ష్యంగా 'రైతన్న వి కోసం' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టామని అచ్చెన్నాయుడు తెలిపారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటల సాగు, అగ్రి టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభంగా వ్యవసాయ రంగాన్ని గుర్తించామన్నారు. యువత వ్యవసాయం వైపు మళ్లాలంటే రంగం లాభదాయకంగా మారాలని మంత్రి చెప్పుకొచ్చారు. అధిక పోషక విలువలు ఉండే పంటల సాగుతో రైతులకు మెరుగైన ఆదాయం కల్పిస్తామని చెప్పారు. దేశ వ్యవసాయ రంగంలో ఆంధ్రప్రదేశ్ వాటా 10 శాతం ఉందని, 11 పంటలను గ్రోత్ ఇంజిన్లుగా గుర్తించామని వెల్లడించారు. వ్యవసాయ రంగం వృద్ధి రేటు 7.83 శాతం సాధించిందని తెలిపారు. పంటలను కాపాడేందుకు రైతులకు అన్ని విధాలుగా సాయం అందిస్తామని తెలిపారు. సాగునీటి సౌకర్యాల కల్పనకు బిందు సేద్యంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామన్నారు మంత్రి. ప్రభుత్వం రైతులకు వివిధ రూపాల్లో సాయం అందిస్తోందని వివరించారు. 24 గంటల్లో 9 వేల కోట్ల రూపాయలకు పైగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. పీఎం కిసాన్ పథకం కింద రూ.6,309 కోట్లు చెల్లించామన్నారు. 2026-27లో దానిని రూ.6,600 కోట్లకు పెంచామని చెప్పారు. ధాన్యం సేకరణ బకాయిలుగా రూ.1,674 కోట్లు చెల్లించామని తెలిపారు. భూసార పరీక్షల ద్వారా 6 లక్షల భూసార పరీక్ష పత్రాలు అందజేశామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. 'పొలం పిలుస్తోంది' కార్యక్రమంతో 18 లక్షల మంది రైతులకు విస్తరణ సేవలు అందించామని పేర్కొన్నారు. పెట్టుబడి రాయితీ కింద రూ.310 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. యాంత్రీకరణలో 50 శాతం రాయితీతో రూ.136 కోట్లు కేటాయించామని వివరించారు. 80 శాతం రాయితీతో రూ.90.4 కోట్లతో.. 1,130 డ్రోన్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. గతేడాది రూ.182 కోట్ల రాయితీతో విత్తనాల సరఫరా చేశామని మంత్రి పేర్కొన్నారు.

# విద్యార్థిని కుటుంబానికి ఆర్థిక సహాయం



**మల్లాపూర్, నేటిధాత్రి:** ఫిబ్రవరి3 2026 న జరిగిన ట్రాక్టర్ ప్రమాదంలో మరణించినటువంటి మొగిలిపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాల లో ఆరవ తరగతి చదువుతున్న రోడ్డ వైష్ణవి మరణించడంతో వారి కుటుంబ సభ్యులకు జడ్పీహెచ్ఎస్ మొగిలిపేట ఉపాధ్యాయ బృందం 13100 ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొగిలిపేట గ్రామ సర్పంచ్ గోల్కొండ కళా రమేష్ ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మన్న గారు ఉపాధ్యాయులు టీ లింగన్న, రాధ, జె విజయ, ఎస్ డి ఇమ్రాన్ ,పి కన్నయ్య, జి జ్యోతి రాణి, ఎం సుమలత, ఎం సంతోష కవిత తో పాటు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహణ



**జహీరాబాద్, నేటిధాత్రి:** న్యాల్కల్, సంగారెడ్డి జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్నిశనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరోజు పాటు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో పాఠాలు బోధించారు. నాయకత్వ లక్షణాలను ప్రదర్శిస్తూ తోటి విద్యార్థులకు బోధించిన విద్యార్థుల ప్రతిభను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# మెట్పల్లిలో చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల ఏర్పాట్ల పరిశీలన



**మెట్పల్లి, నేటిధాత్రి:** నూతన పాలకవర్గం ఎన్నికైన కౌన్సిలర్స్ పరోక్ష ఎన్నిక, చైర్మన్,వైస్ చైర్మన్ ఎన్నిక ఏర్పాట్లను ఆర్డిఓ ఎన్ శ్రీనివాస్ మున్సిపల్ కమిషనర్ టి మోహన్ పరిశీలించారు ఈ కార్యక్రమంలో మేనేజర్ వెంకటలక్ష్మి, డి ఈ నాగేశ్వరరావు, టిపిఓ రాజేంద్రప్రసాద్, సానిటరీ ఇన్స్పెక్టర్ అక్షయ్ కుమార్, ఎస్సై కిరణ్ కుమార్ టిఎంసి సోమిడి శివ, వెంకటేష్,ముజీబ్ పాల్గొన్నారు

# పుల్వామా అమరులకు నివాళులు.



**జహీరాబాద్, నేటిధాత్రి:** జహీరాబాద్ పట్టణంలో అమర జవాన్ స్థూపం వద్ద పుల్వామా అమరులకు నివాళులు అర్పించారు. మన దేశాన్ని నిరంతరం రక్షణ గా ,భద్రంగా ప్రతి జవాను కాపల కాస్తుంటారు. ఎన్నో కష్టాలు భరించి ,ఎడారుల్లో ఎండల్లో ఉండే జవానులపై జరిగిన దాడి ఫిబ్రవరి 14, 2026 నాటికి సరిగ్గా ఏడేళ్లు పూర్తయ్యాయి. 2019, ఫిబ్రవరి 14న జరిగిన ఈ అతిపెద్ద ఉగ్రవాద దాడిలో 40 మంది భారత జవాన్లు వీరమరణం పొందారు. ఈ దాడికి ప్రతీకారంగా, పాకిస్థాన్పై భారత్ కఠిన చర్యలు చేపట్టింది. భారత సైన్యం పాకిస్థాన్లోకి చొరబడి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఈ సంఘటనలు ప్రతి భారతీయుడిలోనూ ఆగ్రహాన్ని రేకెత్తించాయి. ఈ పుల్వామా అమర జవాను ల ను నేటి యువత కు స్ఫూర్తి గా ఉండాలని పలువురు సూచించారు. ఈ కారిక్రమంలో ఎస్సి ఎస్టి, బిసి జాక్ చైర్మన్ డా.పెద్దగొల్ల నారాయణ, వశిష్ఠ డిగ్రీ కళాశాల డైరెక్టర్ మారుతీరావు,సర్పంచ్ రవి పాటిల్,బుడగజంగం నాయకులు మాదినం శివప్రసాద్,జనసేన నాయకులు శంకర్ సాగర్,మహింద్రా కార్మికులు కదిర్,సజ్జపూరం గోపాల్,మల్కపురం బాలకృష్ణ,బోయిని గోపాల్ ,గంజీ మహేష్,సాయి బండారి,గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్లో అడ్వకేట్ దారుణ హత్య

▶▶కిరాతకంగా హత్య చేసిన బావమరుదులు

**హైదరాబాద్, నేటిధాత్రి:** నగరంలోని అత్తాపూర్లో అడ్వకేట్ మహమ్మద్ ఖదీర్ దారుణ హత్యకు గురయ్యారు. సులేమాన్ నగర్లోని తన సొంత ఆఫీసులో అడ్వకేట్పై కత్తులతో దాడి చేశారు. ఖదీర్ను మొదటి భార్య తమ్ముళ్లు అతి కిరాతకంగా చంపేశారు. పలుమార్లు కత్తితో పొడవడంతో తీవ్రంగా గాయపడిన ఖదీర్.. సంఘటనా స్థలంలోనే మృతి చెందారు. దాడి జరిగిన వెంటనే నిందితులు పరారయ్యారు. అడ్వకేట్ ఖదీర్కు రెండు పెళ్లిళ్లు జరిగాయి. రెండో పెళ్లి చేసుకోవడంతో.. ఖదీర్ మొదటి భార్య ఇంటికి రావడం మానేశాడు. ఈ కోపంతో బావ ఖదీర్పై.. ఇద్దరు బామ్మర్దులు ఈ దారుణానికి పాల్పడ్డారు. ఖదీర్ ఆఫీస్లో ఉన్న సమయంలో అక్కడకు వచ్చిన వారు.. మొదట రాడ్తో దాడి చేశారు. తలపై బలంగా కొట్టడంతో మహమ్మద్ ఖదీర్ కుప్పకూలిపోయాడు. ఆపై కత్తులతో ఆరుసార్లు పొడిచారు. దీంతో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు.. తక్షణమే ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. క్లూస్ టీమ్ ఆధారాల సేకరిస్తోంది. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజ్ను పరిశీలిస్తున్నారు. అడ్వకేట్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. నిందితుల కోసం విస్తృ?తతంగా గాలిస్తున్నారు.

# పిల్లల ఆరోగ్యంపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు డీఎంహెచ్వో డాక్టర్ ఎ. అప్పయ్య



**హన్మకొండ, నేటిధాత్రి:** రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం అమలులో భాగంగా విధుల పట్ల నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ. అప్పయ్య హెచ్చరించారు. శనివారం జిల్లా ఆరోగ్యశాఖ కార్యాలయంలో ఐదు ఆర్బీఎస్కే బృందాల వైద్యాధికారులు, సిబ్బందితో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశలోనే పిల్లల ఆరోగ్య సమస్యలను గుర్తించి, వారికి మెరుగైన వైద్యం అందించడమే ఆర్బీఎస్కే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. 2025 జనవరి నుండి ఇప్పటివరకు టీంల వారీగా అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు మరియు కళాశాలల సందర్శనపై క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ ఏడాది ఇప్పటివరకు వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 2,163 మంది పిల్లలను తదుపరి చికిత్స కోసం జిల్లా ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ కు రిఫర్ చేసినట్లు తెలిపారు. పీహెచ్సీలకు మరియు డైక్ సెంటర్లకు రిఫర్ చేసే విద్యార్థుల వివరాలను వేర్వేరు రిజిస్టర్లలో నమోదు చేయాలని ఆదేశించారు. పాఠశాలలు లేదా అంగన్వాడీలకు వైద్య పరీక్షల నిమిత్తం వెళ్లేటప్పుడు, ఒకరోజు ముందుగానే సంబంధిత యాజమాన్యానికి సమాచారం అందించాలని సూచించారు. వినికిడి లోపంతో ఇబ్బంది పడుతున్న 21 మంది విద్యార్థులకు వినికిడి యంత్రాలను అందించేలా జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. అవగాహన మరియు అంగన్వాడీ కేంద్రాల్లో తీవ్ర పోషకాహార లోపం మధ్యస్థ పోషకాహార లోపం ఉన్న పిల్లలను నిరంతరం పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే కౌమారదశలో ఉన్న బాలబాలికలకు ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక అవగాహన సదస్సులు నిర్వహించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం రిఫర్ చేసిన కేసుల వివరాలను సంబంధిత వైద్యాధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఆర్బీఎస్కే వైద్యాధికారులు డాక్టర్ దుర్గాప్రసాద్, డాక్టర్ కుమారస్వామి, డాక్టర్ రవీందర్, డాక్టర్ కవిత, డాక్టర్ ప్రతాప్ రెడ్డి, డాక్టర్ ప్రణతి, డాక్టర్ మధు, డాక్టర్ క్రాంతి కుమారి మరియు ఫార్మసిస్టులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# రాయలసీమ ముఖచిత్రం మార్చింది తామే

▶▶సీమ హార్టికల్చర్ హబ్కు 30వేల కోట్లు కేటాయింపు
▶▶అమరావతి గ్రీన్ ఫీల్డ్ సిటీగా అబివృద్ధి... ▶▶విడియాతో చంద్రబాబు వెల్లడి

**అమరావతి, నేటిధాత్రి:** రాయలసీమ ముఖచిత్రం మార్చింది తామేనని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. రాయలసీమ హార్టికల్చర్ హబ్కు 30వేల కోట్లు కేటాయించడం పట్ల ఎమ్మెల్యేలంతా సంతోషంగా ఉన్నారని సీఎం అన్నారు. సీఎం చంద్రబాబు అసెంబ్లీ లాబీలో విడియాతో మాటామంతీ జరిపారు. ఈ సందర్భంగా అమరావతి అభివృద్ధిపైనా, ప్రకాశం, రాయలసీమ అభివృద్ధి విద కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం ఇంకా వైసీపీ పాలనలో వచ్చిన విధ్వంసం నుంచి పూర్తిగా కోలుకోవడానికి సమయం పడుతుందన్న చంద్రబాబు.. ప్రస్తుత బడ్జెట్ మెరుగైనది అయినప్పటికీ సమస్యలు ఎన్నో ఉన్నాయని అన్నారు. అమరావతి విషయంలో చంద్రబాబు మాట్లాడుతూ, రెండు, మూడేళ్లలో అమరావతికి ఒక రూపు వస్తుందని, రాజధానిని జాతీయ రహదారులకు అనుసంధానిస్తున్నామని చెప్పారు. దీంతో రాకపోకలు పెరిగి ఆదాయం వస్తుందని వివరించారు. రాజధాని అమరావతికి పశ్చిమ బైపాస్ వల్ల యాక్సెస్ పెరిగిందని, ఇన్నర్ రింగ్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్లతో మరింత యాక్సెస్ మెరుగుపడుతుందని సీఎం పేర్కొన్నారు. 'ఇది అమరావతిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ఉంటుంది. ఇది కేవలం రాజధాని నగర అభివృద్ధి మాత్రమే కాదు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కీలకం'. అని చంద్రబాబు చెప్పారు. కూటమి ప్రభుత్వం అమరావతిని గ్రీన్ఫీల్డ్ సిటీగా తీర్చిదిద్దుతోందని సీఎం తెలిపారు. ఇటీవల క్వాంటం వ్యాలీ భవనాలకు శంకుస్థాపన చేసి, అమరావతిని క్వాంటం టెక్నాలజీ హబ్గా మార్చాలనే లక్ష్యం ప్రకటించామని.. ఇది హైదరాబాద్ ఐటీ రివల్యూషన్తో పోల్చదగిన మరో విప్లవం అవుతుందని ఆయన అన్నారు. ప్రపంచంలో టాప్-3 క్వాంటం వ్యాలీల్లో అమరావతి ఒకటిగా నిలవాలనేది మన దీర్ఘకాలిక దృష్టి అని చంద్రబాబు తెలిపారు. అదే సమయంలో, రాయలసీమను హార్టికల్చర్ హబ్గా మార్చడంపై సీఎం సంతోషం వ్యక్తం చేశారు. ఒకప్పుడు పశువులకు నీరు కూడా దొరకని రాయలసీమలో ఇప్పుడు దేశంలోనే ఉత్తమ పండ్లు ముఖ్యంగా దానిమ్మ పండుతున్నాయని, అప్పుడు తెచ్చిన హంద్రీ-నీవా ప్రాజెక్టు ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని చెప్పారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను గ్లోబల్ హార్టికల్చర్ హబ్గా తీర్చిదిద్దేందుకు.. 500 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామని చంద్రబాబు వెల్లడించారు. వచ్చే 2-3 ఏళ్లలో మరింత మెరుగైన బ్జడెట్ ప్రవేశపెడతామని, రాష్ట్రం పూర్తిగా గాడిలో పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. వ్యవసాయం, సేవా రంగాల నుంచి ఆదాయం పెరగాలని, ఒంగోలు పాలు, అనంతపురం పండ్లకు మంచి డిమాండ్ ఉందని చంద్రబాబు అన్నారు.

# అభివృద్ధి జరిగితే ఆదాయం పెరగాలి

▶▶ఆదాయం పడిపోవడం దేనికి చిహ్నాహం ▶▶బడ్జెట్ ప్రజాసంక్షేమానికి తోడ్పడేలా లేదు ▶▶సిపిఎం కార్యదర్శి శ్రీనివాసరావు విమర్శలు

**విజయవాడ, నేటిధాత్రి:** 2026-27 రాష్ట్ర బడ్జెట్పై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు.. తీవ్ర విమర్శలు గుప్పించారు ఈబడ్జెట్ రాష్ట్రాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయానికి తోడ్పడేలా లేదని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చెప్పిన 'వికసిత ఆంధ్రప్రదేశ' నినాదం మాటల్లో గొప్పగా ఉన్నప్పటికీ, అమలులో శూన్యంగా ఉందని విమర్శించారు. గత రెండేళ్లుగా రాష్ట్ర ఆదాయం క్రమంగా పడిపోతుందని, అభివృద్ధి జరిగితే ఆదాయం పెరగాలని అన్నారు. రాష్ట్ర స్వంత పన్ను ఆదాయం తగ్గడం ప్రజల ఆదాయాలు పడిపోతున్న సంకేతమని పేర్కొన్నారు. కేంద్రం నుంచి రావాల్సిన గ్రాంట్లు, జీఎస్టీ పన్నుల వాటా తగ్గిందని తెలిపారు. బ్జడెట్లో 98 వేల కోట్లు పెట్టుబడి వ్యయం చూపించగా, అందులో 76 వేల కోట్లు మార్కెట్ అప్పులేనని విమర్శించారు. రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో 36? అప్పులేనని, బ్జడెట్లో 18 శాతంవడ్డీలకే వెళ్తోందని అన్నారు. ఈ భారం మొత్తం ప్రజలపై పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు వి. శ్రీనివాసరావు.. ఇక, వ్యవసాయ రంగానికి కేవలం 4శాతం మాత్రమే కేటాయించడం రైతులకు అన్యాయం అని అన్నారు. ధరల స్థిరీకరణకు 3 వేల కోట్లు అవసరం కాగా, కేవలం 500 కోట్లు మాత్రమే కేటాయించారని విమర్శించారు. పంటల బీమాను రైతులకు ఉపయోగకరంగా మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని పేర్కొన్నారు. వెలిగొండ, హంద్రీనీవా, వంశధార వంటి ప్రాజెక్టులకు తగిన నిధులు కేటాయించలేదని, ప్రాజెక్టులు ఎప్పుడు పూర్తవుతాయో స్పష్టత లేదని అన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తి శాతంపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యారంగానికి కేటాయింపులు 10.8 శాతం నుంచి 10.5 శాతానికి తగ్గాయని, ఇప్పటికే 1700 పాఠశాలలు మూసివేశారని విమర్శించారు శ్రీనివాసరావు. సంక్షేమ రంగానికి కూడా కేటాయింపులు తగ్గాయని అన్నారు. మొత్తం విద ఈ బ్జడెట్ తిరోగమన దిశలో ఉందని, ప్రజలపై అదనపు భారం మోపే ప్రమాదం ఉందని వి. శ్రీనివాసరావు పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధికి దోహదపడే కీలక రంగాల్లో కోతలు విధించడం నిరాశ కలిగిస్తోందని వ్యాఖ్యానించారు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు..

# మెట్పల్లిలో మున్సిపల్ ఫలితాల పై బీజేపీ నాయకుల ధన్యవాదాలు



**మెట్ పల్లి, నేటిధాత్రి:** మెట్ పల్లి మున్సిపల్ ఎన్నికల్లో నమ్మకంతో అధిక స్థానాల్లో బీజేపీ అభ్యర్థులను గెలిపించిన పట్టణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నామని, పట్టణ సమగ్రాభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు పేర్కొన్నారు. గత రెండు రోజుల క్రితం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అభ్యర్థులు మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్న సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అభ్యర్థుల గెలుపుతో మెట్ పల్లికి పూర్వ వైభవం వచ్చిందన్నారు. మెట్ పల్లి పట్టణంలో తమ అంచనా ప్రకారం 26 వార్డులకు 14 వార్డులు గెలుస్తాం అనుకున్నామని, కానీ పది స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. బీజేపీ గతంలో మెట్ పల్లికి కంచుకోటగా ఉందని, ఇక్కడి నుండి సీనియర్ నాయకులు చెన్నమనేని విద్యాసాగర్ 4 సార్లు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ వాదం ఉన్నప్పుడు రెండు దఫాలు కోరుట్ల నియోజకవర్గ వర్గ ప్రజలు బీఆర్ఎస్ కు మొగ్గు చూపారని, ఇప్పుడు మళ్లీ బీజేపీకి ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో మెట్ పల్లిని స్మార్ట్ సిటీగా మార్చుకోవడానికి అవసరమైన ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. తెలంగాణలో మార్పు మెట్ పల్లి నుంచే మొదలయిందని, త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ హవా ఉంటుందని పేర్కొన్నారు. కాగా మెట్ పల్లిలో తమతో కలిసి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి సహకరించే మైనారిటీలకు వైస్ చైర్మన్ ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకు ఇతర ఏ పార్టీ కూడా మైనారిటీలకు వైస్ చైర్మన్ పదవి ఇస్తామని చెప్పలేదని అన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన మైనారిటీ కౌన్సిలర్లు టచ్ లో ఉన్నారని తెలిపారు. ధర్మపురి అరవింద్ నేతృత్వంలో తమకు సహకరించే మైనార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు వైస్ చైర్మన్ ఇస్తామని మాకు ఆదేశాలు ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మెట్ పల్లి ఎన్నికల ఇంచార్జీ అమ్మాపూర్ రాజేష్, పోలీస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ పార్టీ ని ఓడించడం కోసం కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీ లు లోపాయి కారి ఒప్పందం



▶▶ డా జాడి రామరాజు నేత

ఏటూరునాగారం, నేటిధాత్రి: శనివారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రం లో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత మాట్లాడుతూ కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీ లు బీజేపీ పార్టీని ఓడించడం కోసం లోపాయి కారి పొత్తుకరణంగానే బీజేపీ పార్టీ ములుగు మున్సిపాలిటీ 2వ స్థానం లో ఉన్నదాని అన్నారు అదేవిధంగా ప్రజలు ఇచ్చిన తీర్పు ను స్వాగతిస్తున్నామని అన్నారు అదేవిధంగా ప్రజల సమస్యలపై పోరాడుతూనే బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ చీకటి ఒప్పందాన్ని బట్టబయలు చేస్తామని అన్నారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఇద్దరి ఒప్పందం మేరకు ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి గా 4000వేల జనాభా కలిగిన సామాజిక వర్గాలు ముదిరాజ్ పద్మశాలి బెస్త వాళ్లను సర్పంచ్ అభ్యర్థి గా బరిలో ఉంచకుండా బి ఆర్ ఎస్ కాంగ్రెస్ ఒప్పందం మేరకు 30 మంది కలిగిన సామాజిక వర్గానికి టికెట్ ఇచ్చి ప్రచారం చేసినట్లు అట్లాగే ఓటింగ్ తో ప్రజలను నమ్మించి దొంగబాబు ను సర్పంచ్ ను చేసే చరిత్ర లో నిలిచిందని అన్నారు అదేవిధంగా నాటి ఒప్పందం మేరకు నేడు ములుగు మున్సిపాలిటీ చైర్మన్ ను లోపాయికారి పొత్తు తో మంత్రి కి గిఫ్ట్ గా బి ఆర్ ఎస్ అధ్యక్షులు ఇచ్చారని అన్నారు ఇప్పటికైనా ములుగు జిల్లా ప్రజలు మేధావులు కాంగ్రెస్ బి ఆర్ ఎస్ సిపిఎం సిపిఐ ఎం ఐ ఎం పార్టీ లు ఒక్క గూటి పక్షులే అని గుర్తించాలని అన్నారు అదేవిధంగా ములుగు జిల్లాలో ఉన్న ఏజెన్సీ ప్రాంతాలని ఎడారి గా మారుస్తున్నా నాడు బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ప్రకటన చేసి జీవో రిలీజ్ చేసినప్పటికి ఏటూరునాగారం మంగపేట తద్వాయి కన్నాయిగూడెం కాంగ్రెస్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఎందుకు రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందకుండా అడ్డుకుంటున్నా ఎందుకు మాట్లాడటంలేదో ఒక్కసారి ఈ ప్రాంత ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు అదేవిధంగా బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి కి గూడా దారి గా వ్యవస్థా పాక్షిక మాట్లాడుకొని ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ కోసం గొంతు విప్పక పోవడానికి ప్రధాన కారణం అన్నారు అదేవిధంగా ఏటూరునాగారం రెవిన్యూ డివిజన్ ఆమోదం పొందకుండా అడ్డుకుంటున్నా బి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలు ఎక్కడికి అక్కడ నిలతీయ్యాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు డా జాడి రామరాజు నేత అన్నారు

# అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్ట్ అమలు చెయ్యాలి



▶▶ చేవెళ్ల న్యాయవాదుల నిరవధిక నిరాహార దీక్ష

▶▶ న్యాయవాది కీ. శే. స్వప్నకుమారి చిత్రపటానికి నివాళిలు

చేవెళ్ల, నేటిధాత్రి: న్యాయవాదులకు రక్షణ చట్టం అమలు చెయ్యాలని చేవెళ్ల బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు చేవెళ్ల మున్సిపల్ పట్టణకేంద్రంలో కోర్టు ముందు 6 రోజులుగా న్యాయవాదులు నిరవధిక నిరాహార దీక్ష చేపట్టారు. ప్రముఖ న్యాయవాది (టీ ఆర్ పి) మండల అధ్యక్షుడు కునుకుర్తి అశోక్ తోటి న్యాయవాదులు నిరాహార దీక్షకు సంఘీభావం తెలిపారు. ఈ నెల 4న మొయినాబాద్ కేతిరెడ్డిపల్లిలో దారుణ హత్యకు గురై స్వర్గస్థులైన తోటి మహిళా న్యాయవాది కీ. శే.స్వప్నకుమారి చిత్రపటానికి న్యాయవాదులతో కలిసి ఘననివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ న్యాయవాదులకు రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయిందని ప్రభుత్వం వెంటనే న్యాయవాద రక్షణ చట్టం అమలు చెయ్యాలని డిమాండ్ చెయ్యాలని, ఒకవేళ అమలు చేయకపోతే రాష్ట్రవ్యాప్త ఆమరణ నిరాహార దీక్షలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో ఎంతో మంది న్యాయవాదులపై హత్యలు, దాడులు జరుగుతున్నప్పటికి ప్రభుత్వం చోద్యం చూస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం న్యాయవాదులకు ప్రత్యేక చట్టం తీసుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో న్యాయవాదులు బురాన్ సత్యనారాయణ, జైపాల్, డి శ్రీనివాస్, తలారి ప్రకాశం, సి హెచ్ రవీందర్, సాయి రామ్, ఎమ్ మహేష్, బి.ఆనంద్, గుట్టల శేఖర్, తెలుగు శ్రీనివాస్ పాల్గొన్నారు.

# వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి.



▶▶ సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ,

▶▶ సెంట్రల్ బ్యాంక్ నూతన భవనంలో విధుల నిర్వహణ ప్రారంభం

▶▶ ప్రజలకు అందుబాటులో సెంట్రల్ బ్యాంక్ సేవలు

నర్సంపేట, నేటిధాత్రి: సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వివిధ ఖాతాదారుల సేవలతోపాటు రైతుల పట్ల వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ స్పష్టం చేశారు. నర్సంపేట పట్టణంలో గల సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సంపేట బ్రాంచ్ ను నూతన హంగులతో పట్టణంలోని అంగడి రోడ్డులో పూర్తిస్థాయిలో బ్రాంచ్ కార్యాలయాన్ని బ్రాంచ్ మేనేజర్ శ్రీధర్ అధ్యక్షతన సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ హైదరాబాద్ జోనల్ ముఖ్య అధికారి ధరమ్ సింగ్ నాయక్, వరంగల్ రీజినల్ ముఖ్య అధికారి కృష్ణ మోహన్, వరంగల్ జిల్లా నాబార్డు డిడిఎం టి.రవి, ఎంఎస్ఎంఈ క్లస్టర్స్ ఫౌండేషన్ డైరెక్టర్ ఏఎస్ కె శర్మలు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం వ్యవసాయ రుణ వితరణ కార్యక్రమం పట్టణంలోని రెడ్డి ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. అలాగే సెంట్రల్ బ్యాంకు ఆఫ్ ఇండియా నిర్వహిస్తున్న సెంట్ అగ్రిగోల్డ్ లోన్, సెంట్ ఫుడ్ ప్రొడక్షన్ ప్లస్ రైస్ మిల్లు, సెంట్ జిఎస్టి, సెంట్ తనాఖ వ్యాపారం రుణం, తోపాటు వివిధ పథకాలపై రైతులకు, మహిళా సంఘాల ప్రతినిధులకు, వివిధ రకాల వ్యాపారస్తులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజలతో నిత్యం ఉంటూ సేవలు అందించడమే మా లక్ష్యం అని అన్నారు. రుణాలు తీసుకొని సకాలంలో చెల్లిస్తూ ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. రైతులు సామూహికంగా సెంటు కోల్డ్ స్టోరేజ్, సెంటు ఫుడ్ ప్రాసెసింగ్ సెంటర్ వంటి పథకాలను వినియోగించుకో

కోవాలని సూచించారు. వ్యవసాయం కోసం విద్యుత్తును ఉపయోగించుకోకుండా ప్రైమ్ మినిస్టర్ కుసుం యోజన సౌర శక్తి పథకం వలన రైతు అన్ని విధాల ఆర్థికంగా ఎదగచ్చని సూచించారు. సెంటు రైస్ మిల్లు ద్వారా అభివృద్ధి కోసం ఐదు కోట్ల నుండి 100 కోట్ల వరకు తక్కువ వడ్డీతో

ఈ పథకం ప్రారంభించుకోవచ్చని సెంట్రల్ బ్యాంకు ముంబై సెంట్రల్ ముంబై ఆఫీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వి మురళీకృష్ణ రైతులకు సూచించి వలు పథకాలపై అవగాహన పెంచారు.

ఈ కార్యక్రమంలో వరంగల్ రీజనల్ కార్యాలయం అధికారులు సాంబయ్య, రాజారాం,శ్రీకాంత్, నర్సంపేట బ్రాంచ్ అసిస్టెంట్ మేనేజర్ తనుశ్రీ,సిబ్బంది ఉజ్మ,మౌనిక,సాదిక్, గోల్డ్ అప్రైజర్ వీరభద్రయ్యాచారి తో పాటు పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# వరుసగా రెండవసారి చేతిరాతలో రాష్ట్ర ఉత్తమ పాఠశాలగా నవత



చందుర్తి, నేటిధాత్రి: అక్షర ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన లుసిడ చేతిరాతలో మండల కేంద్రంలోని నవత ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఈసారి కూడా ఉత్తమ పాఠశాల అవార్డు పొందినది... గత డిసెంబర్ నెలలో అక్షరా ఫౌండేషన్ అధినేత మీరజ్ మహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన చేతిరాత పరీక్షలో దాదాపు 30 వేల మంది పిల్లలు పాల్గొనగా, నవత పాఠశాల నుండి 140 మంది పిల్లలు పరీక్షకు హాజరయ్యారు... అందులో నాలుగు సౌత్ ఇండియా సూపర్ స్టార్, 19 స్టేట్ అవార్డ్స్, 46 స్పార్క్ అవార్డ్స్, 65 సర్టిఫికెట్ అవార్డ్స్ పొందడం జరిగింది... ఇట్టి అవార్డుల ప్రధానోత్సవం హైదరాబాదులోని గాంధీభవన్ ప్రకాశం హాల్లో నిర్వహించగా ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది... గత ఏడాది తొ పాటు ఈ ఏడాది వరుసగా రెండుసార్లు రాష్ట్ర ఉత్తమ పాఠశాల అవార్డు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రొఫెసర్ కోదండరాం పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగరాజును ప్రశంసించారు... గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ అభినందించారు...

# ఓడిన బీ ఆర్ ఎస్ కౌన్సిలర్

## అభ్యర్థులకు ధైర్యం చెప్పిన మాజీమంత్రి



వనపర్తి, నేటిధాత్రి: వనపర్తి లో ఓడిన బీ ఆర్ ఎస్ మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థులకు మాజి మంత్రి నిరంజన్ రెడ్డి ధైర్యం చెప్పారని జిల్లా మీడియా సెల్ ఇంచార్జీ నంది మల్ల అశోక్ తెలిపారు.వనపర్తి మున్సిపల్ ఎన్నికల్లో ఓడిన అభ్యర్థుల.నివాసలకు వెళ్లి కుటుంబసభ్యులకు ధైర్యాన్ని కల్పించారని తెలిపారు నిరంజన్ రెడ్డి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ లు బోలెమోని.లక్ష్మయ్య, పలుస రమేష్ గౌడ్,బీ ఆర్ ఎస్ నేతలు వాకిటి.శ్రీధర్,కురుమూర్తి యాదవ్,చిట్యాల.రాము ఉన్నారని అశోక్ ఒక ప్రకటన లో తెలిపారు

# హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 171 వారం అన్నదానం

శేరిలింగంపల్లి, నేటిధాత్రి: హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్ సేవలు భేష్ అని, సమాజాన్ని తనవంతుగా కొంత సేవ చేయాలనే మానవత దృక్పథంతో అన్న దానంతో పాటు అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని వారికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు స్థానిక ప్రజలు అన్నారు. ఈ సందర్భంగా హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరవహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా శనివారం 171వ వారం అన్న ప్రసాదం స్థానికుల తో కలిసి కొండ విజయ్ కుమార్ వడ్డించారు. ఈ సందర్భంగా





వారు మాట్లాడుతూ... ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి భోజనాలు చేయడం చేయాలా అరుదుగా జరుగుతుందాని అన్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా హోప్ సభ్యులు అన్ని జాగ్రత్తలు తీసుకొని వారికి ఏలోటు లేకుండా చేసుకోవటం గొప్ప విషయమని తెలిపారు. అనేక సేవకార్యక్రమలు చేస్తున్న హోప్ ఫౌండేషన్ చర్మన్ తో పాటు సభ్యులను అభినందించారు... ఈ కార్యక్రమంలో హోప్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల జాగా కోసం పోరుకు సిద్ధం




**ప్రభుత్వం ఇళ్ల పట్టాలు ఇచ్చేవరకు ఇంచు కూడా కదలొద్దు....**

**సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**

చేవెళ్ల, నేటిధాత్రి: పేదల జాగా కోసం పోరుకు సిద్ధం కావాలని, ఇండ్ల జాగా వచ్చేవరకు ఇంచు కూడా కదలకుండా ఉద్యమించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమకుల జంగయ్య పిలుపునిచ్చారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ పట్టణంలోని 75వ సర్వే నంబర్ లోని భూపోరాట కేంద్రంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు చేవెళ్ల నియోజకవర్గం ఇన్చార్జికి కే రామస్వామి అధ్యక్షతన జరిగిన భూపోరాటం మూడు సంవత్సరాల వార్షికోత్సవ సభకు సీపీఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి భుక్తి విముక్తి కోసం నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ నేడు పేదల కోసం బడుగు జీవుల కోసం జానెడు జాగ కోసం ఎర్రజెండా పార్టీ పేదల తరపున పోరాడుతున్నదని జంగయ్య తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమ్యూనిస్టు పార్టీలను ఎర్రజెండాను గొప్పగా కీర్తించడం సంతోషం కానీ అదే పార్టీలు పేదల తరపున పోరాడుతుంటే పోలీసు కేసులు పెట్టించడం లేదా భూ పోరాటాలు నిర్వహిస్తున్న మహిళలపై దౌర్జన్యాలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. చేవెళ్ల పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలుగా పేదలు జానెడు జాగా కోసం ప్రభుత్వం భూమి సర్వే నెంబర్ 75 లో గుడిసెలు వేసుకొని అక్కడే జీవిస్తున్నారని, అక్కడ కరెంటు సౌకర్యం లేకపోయినా మంచినీళ్ల సౌకర్యం లేకపోయినా అవస్థలు పడుతూ పేదలు పోరాడుతుంటే ప్రభుత్వ అధికారులు కానీ స్థానిక ఎమ్మెల్యేగాని వారిని పట్టించుకోకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. సిపిఐ మాజీ జిల్లా కార్యదర్శి రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు వార్షికోత్సవ సందర్భంగా పార్టీ పతక ఆవిష్కరణ చేశారు. ఈ సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు పానుగంటి పర్వతాలు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. ప్రభు లింగం, జిల్లా కార్యవర్గ సభ్యులు వడ్ల సత్యనారాయణ, మండల కార్యదర్శి ఎం సత్తిరెడ్డి, జిల్లా సమితి సభ్యులు మంజుల, జే అంజయ్య, సుధాకర్ గౌడ్, స్వామి, కార్యకర్తలు బాబురావు, యాదగిరి, నర్సింలు, శ్రీను, రవి,లలిత,పెంటయ్యా,వెంకటమ్మ, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట మున్సిపల్ చైర్మన్ గా గౌడ్ ను నియమించాలి



**మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్ డిమాండ్**

నర్సంపేట, నేటిధాత్రి: నర్సంపేట నియోజకవర్గంలో బీసీలో అత్యధిక ఓటు బ్యాంకు కలిగిన గౌడ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పదవిగా నియమించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మొక్కిదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ అన్నారు.నర్సంపేట పట్టణ గౌడ సంఘ భవనంలో మోకుదెబ్బ ముఖ్య నాయకుల సమావేశం శనివారం జరిగింది.ఈ సందర్బంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 40 వేలకు పైగా గౌడ కులస్తులన్నారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సైతం అత్యధికంగా సర్పంచ్ లు గౌడ కులస్తులు ఎన్నిక కావడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో మెజారిటీ గౌడ కులస్తులు కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలిచామని చెప్పారు.నియోజకవర్గ కేంద్ర మైన నర్సంపేట మున్సిపల్ చైర్మన్ గా గౌడ కులస్తుని నియమించడం వల్ల రాబోయే ఎం పిటీసీ, జెడ్పిటీసీ ఎన్నికల్లో గౌడ సామాజిక వర్గం మద్దతుతో మెజారిటీ స్థానాలు గెలుపుకు గౌడ సంఘం మద్దత్తు తెలుపుతుందని వివరించారు.ఈ నెల 16 న జరిగే నర్సంపేట మున్సిపాలిటీ చైర్మన్ ఎన్నికలో గౌడ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని రమేష్ గౌడ్ తెలిపారు.

ఈ సమావేశం లో మోకుదెబ్బ రాష్ట్ర నాయకులుసొల్తీ సారయ్య గౌడ్,గండి లింగయ్య గౌడ్,రామగోని సుధాకర్ గౌడ్, గోడిశాల సదానందం గౌడ్,గోపగాని వెంకట్ గౌడ్, కందుల శ్రీనివాస్ గౌడ్,జనగాం మల్లికార్జున్ గౌడ్, పుల్లూరి కుమారస్వామి గౌడ్, పోశాల రాజు కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటి.నీట్ ఫౌండేషన్ లో ఆదర్శవాణి విద్యార్థుల ప్రతిభ



నర్సంపేట, నేటిధాత్రి: శ్రీ ఆదర్శవాణి హై స్కూల్ దుగ్గొండి బ్రాంచ్ కి చెందిన విద్యార్థులకు డిసెంబర్ 27న నిర్వహించిన ఐఐటి నీట్ లో ప్రతిభ కనబర్చారు.ఐఐటి నీట్ లో ఎక్సమ్ లీడ్ అకాడమిక్ అడ్వైజర్ శ్యామ్ సుందర్ దేశవ్యాప్తంగా 300 పాఠశాలల లో ఎంఓవై ఐఐటి నీట్ ఎగ్జామ్స్ నిర్వహించగా శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల దుగ్గొండి బ్రాంచ్ కి చెందిన విద్యార్థులు కుశాల్ ,అన్వేష్ ,బిట్టు శ్రీ వేదలు ప్రతిభ కనబర్చి మొదటి స్థానంలో నిలిచారు.ఈ సందర్భంగా శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థలు చైర్మన్ నాగనబోయిన రవి, డైరెక్టర్ కవిత బిక్షపతి,ప్రిన్సిపాల్ స్రవంతి పాల్గొని విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రధానం చేసి సర్టిఫికెట్స్ అందజేశారు. 2025 - 2026 సంవత్సరంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లీడ్ ఫౌండేషన్ కరికులంని విజయవంతంగా నిర్వహించడంలో ఉపాధ్యాయుల పాత్ర అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ శ్యామ్ సుందర్ , ఐఐటి నీట్ ఫౌండేషన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా 'రూట్స్ రోబోట్స్'

## సైన్స్ ఎక్స్‌పో విద్యార్థుల మేధస్సుకు నిదర్శనం



పఠాన్‌చెరువు, నేటిధాత్రి: స్థానిక బీరంగూడ త్రివేణి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన 'రూట్స్ టు రోబోట్స్' సైన్స్ ఎక్స్‌పో సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. సుమారు 250 వర్కింగ్ మోడల్స్‌తో విద్యార్థులు తమ అసాధారణ ప్రతిభను చాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఇక్రిశాట్ సైంటిఫిక్ ఆఫీసర్ సంతోష్ కుమార్ రాజా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు.ముఖ్య అతిథి సందేశం: ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు గ్లోబల్ సైన్స్ పోకడలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. భవిష్యత్తులో విప్లవాత్మక మార్పులు రానున్న క్వాంటం సైన్స్, పర్యావరణ హితమైన గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీల ప్రాధాన్యతను ఆయన వివరించారు. పుస్తక జ్ఞానంతో పాటు పరిశోధనాత్మక చింతన కలిగి ఉండాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.సృజనాత్మకతకు వేదిక: పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి భవాని మాట్లాడుతూ, విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు 250కు పైగా వర్కింగ్ మోడల్స్‌ను ఈ ఎక్స్‌పోలో ప్రదర్శించినట్లు తెలిపారు. చిరు ప్రాయం నుంచే పరిశోధనా దృక్పథాన్ని అలవాటు చేయడమే స్కూల్ ప్రధాన లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.ఈ ప్రదర్శనలో భారతీయ సంస్కృతికి మరియు ఆధునిక విజ్ఞాన శాస్త్రానికి ఉన్న అనుసంధానాన్ని విద్యార్థులు తమ నమూనాల ద్వారా అద్భుతంగా వివరించారు.?పాల్గొన్న ప్రముఖులు:ఈ కార్యక్రమంలో త్రివేణి స్కూల్స్ డైరెక్టర్ డాక్టర్ జి వీరేంద్ర చౌదరి, సైన్స్ ఆఫీసర్ సుబ్బారావు, సి ఆర్ ఓ సాయి నరసింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు అధిక సంఖ్యలో తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు తమ ప్రాజెక్టులను వివరించిన తీరుపై సందర్శకులు ప్రశంసల జల్లు కురిపించారు.



# క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల,నేటిధాత్రి: క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు అలవాడతాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో కొనసాగుతున్న సి.ఎం.కప్ 2025 పోటీలకు జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి,జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి అధికారులు, క్రీడాకారులతో కలిసి హాజరయ్యారు. ఈహాసందర్భంగా జిల్లా కలెక్టర్హా మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సి ఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు.

క్రీడల ద్వారా శారీరక,మానసిక ఆరోగ్యం కలుగుతుందని ,క్రీడలతో ప్రశాంతత అలవాటు అవుతుందని తెలిపారు.నాయకత్వ లక్షణాలతో టీం వర్క్ ప్రాధాన్యత తెలుస్తుందని, కలిసి పని చేయడంతో ఏదైనా సాధించవచ్చు తెలిపారు.క్రీడలలో గెలుపు,ఓటములు సామాన్యమని,క్రీడా స్ఫూర్తితో ఆటలలో పాల్గొనాలని తెలిపారు.



ఒకసారి ప్రయత్నించి రాలేదు అని నిరుత్సాహపడకుండా సాధించే వరకు ఫలితం ఆశించకుండా ప్రయత్నిస్తూనే ఉండాలని తెలిపారు.సి.ఎం. పోటీలలో భాగంగా గ్రామీణ, మండల,నియోజకవర్గస్థాయి స్థాయి పోటీలను పూర్తి చేసుకుని జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని,ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఈ పోటీలకు జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్,బెల్లంపల్లి నియోజకవర్గాల నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు హాజరయ్యారని, అథ్లెటిక్స్,బాస్కెట్బాల్,జిమ్నాస్టిక్స్,రూలర్ స్కేటింగ్,స్విమ్మింగ్,రెజ్లింగ్, సైక్లింగ్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఎన్నికల సమయంలో సిబ్బంది సహకారం తక్కువగా ఉన్నప్పటికీ జిల్లాలో క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు.ఒలంపిక్స్ లో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.క్రీడల కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా సాధించవచ్చు అని,క్రీడాకారులు ఏకాగ్రతతో శిక్షణ పొంది క్రీడలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోహాహాసంబంధిత అధికారులు,వివిధ క్రీడ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# నేటిధాత్రి 9 NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
"నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో "23 వసంతాల" అనుభవం
కలిగిన "నేటిధాత్రి" తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు "నేటిధాత్రి 9" యూట్యూబ్ ఛానల్‌ని
"పాఠక దేవుళ్ళ కోసం" "శక్తి బ్రాడ్ కాస్టింగ్స్" ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాము.

"నేటిధాత్రి" పత్రికను ఆదరించిన
విధంగానే "నేటిధాత్రి 9"
"యూట్యూబ్ ఛానల్" కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**



# జోరు వర్షంలో.మొక్కజొన్నతో ఇలా ట్రై చేయండి!



**నేటిధాత్రి,డెస్క్:**
చిటపట వర్షంతో వాతావరణం కాస్త ఆహ్లాదకరంగా హాయిగా ఉంటుంది. ఈ చలిలో చక్కగా వేడి వేడి పకోడీలు లేదా అప్పుడే కాల్చిన మొక్కజొన్న కంకిలు తింటుంటే సామిరంగా..ప్రాణం భలే హాయిగా ఉంటుంది. ప్రస్తుతం ఉరుకులు పరుగులు జీవితం కారణంగా అలాంటి ఆనందాలే మరిచిపోతున్నాం. దీనికి తోడు అందరూ ఉద్యోగాలు, చదువులు పేరుతో పట్టణాల బాటపట్టడంతో..అవన్నీ మర్చిపోవాల్సి వస్తుంది.
ఐతే పట్టణాల్లో వాటి ప్లేస్లో మార్కెట్లో ఎక్కువగా స్వీట్కార్న్లు వచ్చాయి. కనీసం వీటితో ఈ జోరు వానలో నాటి జ్ఞాపకాలను నెమరువేసుకోవచ్చు హాయిగా. ఈ స్వీట్ నాటు మొక్కజొన్నలు స్థానంలో వచ్చిన ఈ స్వీట్ కార్న్తో అలనాటి ఆ సంతోషాన్ని ఆస్వాదిద్దామా! ఇక ఆలస్యం ఎందుకు వాటితో చేసే స్నాక్ ఐటెం ఏంటో చూసేద్దాం
స్వీట్ కార్న్ వడలు తయారీ విధానం
కావాల్సిన పదార్థాలు
స్వీట్ కార్న్ పెద్దది–ఒకటి
జీలకర్ర– 1 టేబుల్ స్పూన్
ఎండు మిర్చి పొడి–1 టేబుల్ స్పూన్
సెనగపిండి– 3 టేబుల్ స్పూన్
బొంబాయి రవ్వ–1 టేబుల్ స్పూన్
బియ్యపిండి–1 టేబుల్ స్పూన్
సన్నగా తరిగిన కొత్తిమీర, వెల్లుల్లి, పచ్చిమిర్చి, క్యాప్సికమ్ (సరిపడా) తయారీ విధానం: స్వీట్కార్న్ఉడికించుకుని వలిచి మెత్తగా రుబ్బుకోవాలి. ఆ తర్వాత పైన చెప్పినవి ఓ మిక్సింగ్ బౌల్లోకి తీసుకుని, రుబ్బిన స్వీట్కార్న్ మిశ్రమంలో కలుపుకోవాలి.,రుచికి సరిపడా ఉప్పు వేసి వడలు మాదిరిగా చేసుకోవాలి. ఆ తర్వాత వాటిని డీప్ ఫ్రై చేసుకోవాలి లేదా నాన్స్టిక్ పాన్లో కొద్ది మోతాదు. ఆయిల్ వేసుకుని డీప్ ఫై చేసుకోవాలి. ఆ తర్వత వాటిని టమాటా, పుదీనా చెట్నీ గానీ, టమాటా కెచప్తో గాని తింటుంటే ఆ రుచే వేరబ్బా!

## స్వీట్కార్న్.. మొక్కజొన్న.. రెండింటిలో ఏవి మంచివంటే..

దేశీబుట్ట అంటే మనకు వర్షాకాలంలో లభించే మొక్కజొన్న కంకులు అని అర్థం. అసలు చాలా మందిలో ఈ కంకులు తింటే మంచిదేనా అనే అనుమానం కలగడం సహజం. వీటితో పాటు స్వీట్కార్న్ కూడా ఎక్కువగా లభిస్తాయి.. ఈ రెండింటిలో ఏవి ఆరోగ్యానికి మంచివంటే..

### హైలైట్:

మొక్కజొన్నలో చాలా రకాలు స్వీట్ కార్న్, మొక్కజొన్నలో ఏది ఆరోగ్యమంటే..
మొక్కజొన్న కంకుల బిజినెస్ కూడా విస్తరిస్తుంది. చాలా చోట్ల రహదారుల పక్కన మొక్క జొన్న కంకులను అమ్ముతూ ఉంటారు. ఈ మొక్క జొన్న కంకులలో కూడా రెండు రకాలు ఉంటాయి. అవి 1) స్వీట్ కార్న్ 2) దేశీబుట్టా. స్వీట్ కార్న్ అనేది ఏడాది పొడవునా, సీజన్ లతో సంబంధం లేకుండా మనకు లభిస్తూ ఉంటుంది. కానీ దేశీబుట్టా మాత్రం మనకు కేవలం వర్షాకాలం సీజన్ లో మాత్రమే లభిస్తుంది. కావున అనేక మంది వర్షాకాలం సీజన్ లో దేశీబుట్టా మొక్క జొన్న కంకులను తినేందుకు ఆసక్తిని చూపిస్తారు. ఈ మొక్క జొన్న కంకులకు ధర కూడా అంతలా ఉండకపోవడంతో అనేక మంది ఈ వర్షకాలం సీజన్ లో వీటిని ఖరీదు చేసి రకరకాల ఆహార పదార్థాలు, పాయసాలు చేసుకుంటూ ఉంటారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు మొక్క జొన్న కంకులు తినేందుకు ఎదురుచూస్తూ ఉంటారు. ఈ మొక్క జొన్న కంకులతో మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి పెద్దగా ఎవరూ పట్టించుకోరు. కేవలం ఈ మొక్క జొన్న కంకులను ఒక్క రోజు మాత్రమే తింటారు కనుక ఎటువంటి ఆందోళనలు, భయాలు పెట్టుకోకుండా తృప్తిగా వాటిని ఆరగిస్తారు. ఈ రెండు రకాల మొక్క జొన్న కంకులతో అనేక రకాల వెరైటీలను చేసుకోవచ్చు. కంకులతో పిండిలా చేసుకుని గారెలు లేదా వాటిని రుబ్బుకుని పాయసంలా చేసుకుని ఆరగిస్తారు. అంతే కాకుండా వేరే రకాల ఆహార పదార్థాలను కూడా చేసుకుంటారు.
కానీ కొంత మందిలో ఒక రకమైన సందేహం కలుగుతుంది. అసలు స్వీట్ కార్న్ మరియు దేశీబుట్టా జాతులలో ఏది ఆరోగ్యానికి మంచిది? అని. ఈ ప్రశ్నకు న్యూట్రీషియనిస్టులు ఏం చెప్పారో ఇప్పుడు చూద్దాం.
మనకు ఏడాది పొడవున లభించే స్వీట్ కార్న్ కానీ కేవలం వర్షాకాలంలో మాత్రమే లభించే దేశీబుట్టాను కానీ తీసుకున్నపుడు దేని ప్రయోజనాలు దానికే ఉంటాయి. దేని ఆకర్షణ విధానాలు దానికే ఉంటాయి. కావున ఈ రెండు వెరైటీలలో ఏది ఉత్తమం అని చాలా మంది ఆలోచిస్తారు. ఒక వ్యక్తి రెండు రకాల వెరైటీలను తీసుకున్నపుడు ఏ వెరైటీ ఉత్తమంగా పని చేస్తుందనే విషయం గురించి ప్రముఖ సెలబ్రెటీ న్యూట్రీషియనిస్ట్ ఒకరు ఈ విధంగా చెప్పుకొచ్చారు. ఆయన సోషల్ మీడియా వేదిక ఇన్స్టాగ్రామ్లో ఒక సుదీర్ఘ పోస్టును పంచుకున్నారు. ఆయన చెప్పిన దాని ప్రకారం..
స్వీట్ కార్న్ ను హైబ్రిడ్ విత్తనాల నుంచి పండిస్తారు. ఈ జాతి మొక్క జొన్న కంకులు పెరిగేందుకు చాలా రకాల పోషకాలు అవసరం ఉంటాయి. ఇది చాలా తీపిగా ఉండడం వలన దీనిలో ఉండే పోషకాల సాంద్రత కూడా తక్కువగా ఉంటుంది. ఇది పండేందుకు మనం చాలా రకాల పురుగు మందులను వాడాల్సి వస్తుంది. ఇది పెద్ద మొత్తంలో పండించడం వలన దానిలో ఉండే పోషక విలువలు దెబ్బతింటాయి. ఇలా పురుగు మందులను అధికంగా వాడడం వలన పర్యావరణం దెబ్బ తింటుంది. మరియు వీటిల్లో ఉండే పోషక విలువలు హరించుకుపోతాయి. మరియు ఇందులో అధిక మొత్తంలో షుగర్ కంటెంట్, తక్కువ మొత్తంలో ఫైబర్ కంటెంట్ ఉంటుంది. ఈ విషయాన్ని అంతగా ఎవరూ పట్టించుకోరని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు.
మన దేశీయ మొక్క జొన్న రకం దేశీ బుట్టా విషయానికి వస్తే మాత్రం ఈ మొక్క జొన్న రకంలో దాదాపు 3000పై చిలుకు వెరైటీలు ఉన్నాయి. అంతే కాకుండా ఈ జాతి మొక్క జొన్న పంటను పెంచడం చాలా సులువు. ఇది కేవలం నీరు, ఎరువు లతో సులభంగా పెరుగుతుందని న్యూట్రీషియనిస్ట్ వివరించారు. ఈ మొక్క జొన్న జాతిని ఇతర పంటలలో అంతర పంటగా కూడా వేస్తారు. ఇలా అంతర పంటగా వేయడం వలన ఇవి ఎటువంటి తెగుళ్ల సోకకుండా ఉండేందుకు సహాయపడతాయి. కావున వీటికి పురుగుమందులు ఎక్కువగా పిచికారీ చేయాల్సిన అవసరం ఉండదు. ఈ మొక్క జొన్న పొత్తులు స్వీట్ కార్న్లా కాకుండా పరిపక్వత చెంది ఉంటాయి. ఇందులో ఉండే పోషకాల వలన శరీరంలోని బ్లడ్ షుగర్ అదుపులో ఉంటుంది. స్వీట్ కార్న్ లో అధికంగా ఉండే షుగర్ స్థాయిలు ఈ జాతి మొక్క జొన్న కంకులలోకి వచ్చేసరికి కాంప్లెక్స్ స్టార్చ్గా మార్చబడతాయి.



దేశీ బుట్టాలో ఉన్న అధిక ఫైబర్ కంటెంట్ వలన మన రక్తంలో ఉన్న గ్లూకోజ్ లెవల్స్ కూడా ఇంప్రూవ్ అవుతాయి. దీనివలన మన జీర్ణక్రియ కూడా మెరుగుపడుతుందని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు. స్వీట్ కార్న్ అనేది ఏడాది మొత్తం పాటు లభిస్తుంది. కానీ దేశీ బుట్టా అనేది కేవలం రెయినీ సీజన్ లో మాత్రమే లభిస్తుంది కావున ఈ రెయినీ సీజన్ లో దేశీ బుట్టా మొక్క జొన్న కంకులను తినేందుకు మొగ్గు చూపమని న్యూట్రీషియనిస్ట్ తెలిపారు. స్వీట్ కార్న్ తో పోల్చుకుంటే, దేశీ బుట్టా జాతి కంకులతో శరీరానికి మాత్రమే కాకుండా పర్యావరణానికి కూడా మేలు కలుగుతుంది. అందువలన ఈ రెయినీ సీజన్ లో స్వీట్ కార్న్ కన్నా దేశీ బుట్టా కంకులను తీసుకోవడమే ఉత్తమంఅని న్యూట్రీషియనిస్టులు తెలిపారు.



స్వీట్ కార్న్ అనేది కేవలం రుచికరమైన స్నాక్ మాత్రమే కాదు, ఆరోగ్యానికి మేలు చేసే పోషక ఆహారంగా గుర్తింపు పొందింది. ఇందులో న్యూట్రిషన్ పరంగా ఎన్నో విలువైన అంశాలు ఉన్నాయి, ఇవి మన శరీరాన్ని శక్తివంతంగా, ఆరోగ్యంగా ఉంచేందుకు సహాయపడతాయి. శరీరానికి అవసరమైన పోషకాలు స్వీట్ కార్న్లో మెగ్నీషియం, ఐరన్, కాపర్, జింక్ వంటి ముఖ్యమైన ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలో హార్మోన్ల సమతుల్యత, రక్త సంచారం, కండరాల పనితీరు వంటి అనేక ప్రాథమిక కార్యకలాపాలను సజావుగా కొనసాగించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. జీర్ణక్రియకు సహాయపడుతుంది స్వీట్ కార్న్లో ఫైబర్ అధికంగా ఉండటం వలన జీర్ణక్రియ మెరుగవుతుంది. మలబద్ధకం, గ్యాస్, ఆమ్లపిత్తం వంటి సమస్యలను ఇది తగ్గించడంలో సహాయపడుతుంది. పేగుల ఆరోగ్యాన్ని బలోపేతం చేస్తుంది. ఎముకలు, గుండె, కిడ్నీలకు మేలు ఇందులో ఉన్న ఖనిజాలు ఎముకల బలాన్ని పెంచుతాయి. గుండె ఆరోగ్యంగా పనిచేయడానికి అవసరమైన పోషకాల్ని అందిస్తాయి. కిడ్నీల పనితీరుపైనా మంచి ప్రభావం చూపుతాయి. బరువు పెరగాలనుకునేవారికి ఉత్తమం ఒక కప్పు స్వీట్ కార్న్లో సుమారు 342 క్యాలరీలు ఉంటాయి. అధిక శక్తి అవసరమవుతున్నవారు లేదా బరువు పెరగాలనుకునే వారు తమ డైట్లో దీనిని చేర్చుకోవచ్చు. క్యాన్సర్ రిస్క్ తగ్గిస్తుంది స్వీట్ కార్న్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండటంతో శరీరంలో ఫ్రీ రాడికల్స్ ప్రభావాన్ని తగ్గించి, కోలన్ క్యాన్సర్ వంటి వ్యాధులను నివారించడంలో సహాయపడతాయి. షుగర్ ఉన్నవారికి ఉపయోగపడుతుంది స్వీట్ కార్న్లో ఉండే ఫైటోకెమికల్స్ రక్తంలో గ్లూకోజ్ స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. పేషెంట్లు తగిన పరిమితిలో తీసుకుంటే మంచి ఫలితాలు పొందవచ్చు. రోజువారీ ఆహారంలో స్వీట్ కార్న్ను చేర్చుకుంటే రుచి మాత్రమే కాదు, ఆరోగ్యానికి అనేక రకాల లాభాలు కూడా పొందవచ్చు. శక్తివంతమైన శరీరం, బలమైన ఇమ్యూనిటీ కోసం ఈ ఆరోగ్యకరమైన ఆహారాన్ని తప్పనిసరిగా డైట్లో చేర్చండి.

# వెల్లుల్లి రెబ్బలను ఇలా తయారు చేసి తాగండి



వెల్లుల్లిపాయలను మనం రోజూ వంటల్లో వేస్తుంటాం. వీటి వల్ల వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. వెల్లుల్లి వంటకాలకు రుచిని అందించడమే కాదు, మనకు ఆరోగ్య ప్రయోజనాలను కూడా ఇస్తుంది. అందుకనే రోజూ ఉదయం 2 పచ్చి వెల్లుల్లి రెబ్బలను తినాలని చెబుతుంటారు. అయితే వెల్లుల్లి ఘాటుగా ఉంటుంది కనుక దాన్ని తినడం చాలా మందికి కష్టంగా ఉంటుంది. కానీ వెల్లుల్లి రెబ్బలను నీటిలో వేసి మరిగించి డికాషన్లా తయారు చేసి తాగవచ్చు. ఇందులోనే అవసరం అనుకుంటే రుచి కోసం కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఈ వెల్లుల్లి రెబ్బల టీని రోజుకు ఒక కప్పు మోతాదులో తాగాలి. దీన్ని తాగడం వల్ల అనేక లాభాలు కలుగుతాయి. మనకు కలిగే పలు వ్యాధులను నయం చేయడంలో వెల్లుల్లి ఎంతగానో పనిచేస్తుంది.

# సపోటా పండ్లలో అనేక పోషకాలు



ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని వైద్యులు చెబుతుంటారు. అందులో భాగంగానే మనకు ఏడాది పొడవునా లభించే పండ్లతోపాటు సీజన్లను బట్టి లభించే పండ్లు కూడా మార్కెట్లో అందుబాటులో ఉంటాయి. అయితే కొన్ని రకాల పండ్లను చాలా మంది తినేందుకు అంతగా ఇష్టపడరు. అలాంటి పండ్లలో సపోటా పండ్లు కూడా ఒకటి. ఇవి తియ్యగా ఉన్నప్పటికీ చాలా మంది వీటిని తినరు. కానీ సపోటా పండ్లను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. సపోటా పండ్లలో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. 100 గ్రాముల సపోటా పండ్లను తింటే సుమారుగా 140 క్యాలరీల శక్తి లభిస్తుంది. పిండి పదార్థాలు 34 గ్రాములు, చక్కెరలు 15 గ్రాములు, ఫైబర్ 9 గ్రాములు, ప్రోటీన్లు 1 గ్రాము, కొవ్వులు 2 గ్రాములు లభిస్తాయి.

# మన వంటల్లో చింతకాయలను ఉపయోగిస్తే ఎక్కువ మేలు

చింత పండను మనం వంటల్లో ఉపయోగిస్తూనే ఉంటాం. పప్పు, చారు, సాంబార్ వంటి వంటలతోపాటు పులిహొర, స్వీట్లు, పులసు వంటి వంటల్లోనూ చింత పండును వేస్తుంటారు. ఇది చాలా పుల్లగా ఉంటుంది కనుక వంటల్లో వేసి పులుపు కోసం ఉపయోగిస్తుంటారు. చింత పండును వేస్తే వంటలకు చక్కని రుచి వస్తుంది. అయితే మీకు తెలుసా..? చింత పండు కన్నా చింత కాయల్లోనే అధిక ఔషధ గుణాలు ఉంటాయని ఆయుర్వేదం చెబుతోంది. మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు చింతకాయల్లో ఉంటాయి. చింతపండు కన్నా చింతకాయలను ఉపయోగిస్తేనే ఎక్కువ మేలు జరుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. చింత కాయలను నేరుగా తినలేరు. కానీ వీటిని వంటల్లో ఉపయోగించవచ్చు. వీటితో పచ్చడి, సూప్. కూరలు, పులిహొర వంటివి చేసి తినవచ్చు. దీంతో పలు ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

**అధికంగా విటమిన్ సి..**
చింతపండులో కన్నా చింతకాయల్లోనే విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. అందువల్ల చింత పండు కాస్త తియ్యగా ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ కాయ మాత్రం చాలా పుల్లగా ఉంటుంది. అందుకు అందులో ఉండే విటమిన్ సి నే కారణం అని చెప్పవచ్చు. విటమిన్ సి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లా పనిచేస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తుంది. చర్మం ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్ను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. దీంతో రక్తం తయారవుతుంది. రక్తహీనత తగ్గుతుంది. మహిళలకు చింతకాయలు ఎంతగానో మేలు చేస్తాయి. అందుకనే గర్భంతో ఉన్న మహిళలను చింతకాయలు తినాలని చెబుతుంటారు. వారికి కూడా
ఆ సమయంలో పుల్లగా ఏమైనా తినాలని అనిపిస్తుంది. అందువల్ల
ఆ సమయంలో చింతకాయలను తింటే మేలు జరుగుతుంది.

**మలబద్దకానికి చెక్..**
చింతకాయలను తింటే ఫైబర్ అధికంగా లభిస్తుంది. చింత పండులో ఇది తక్కువగా ఉంటుంది. చింతకాయలను తింటే పేగుల్లో మలం సులభంగా కదులుతుంది. దీంతో మలబద్దకం తగ్గిపోతుంది. చింతకాయల్లో కార్మినేటివ్ గుణాలు ఉంటాయి. ఇవి గ్యాస్, పొట్ట ఉబ్బరాన్ని తగ్గిస్తాయి. చింతకాయలు సహజసిద్ధమైన లాక్సేటివ్గా కూడా పనిచేస్తాయి. ఎంతటి తీవ్ర మలబద్దకాన్ని అయినా సరే తగ్గిస్తాయి. ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. చింతకాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ముఖ్యంగా చింత పండు కన్నా ఆకుపచ్చ రంగులో ఉండే కాయల్లోనే అధికంగా యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. కాయ పండుగా మారే కొద్దీ అందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ల శాతం తగ్గుతుంది. చింతకాయల్లో ఉండే ఫ్లేవనాయిడ్స్, ఫినోలిక్ సమ్మేళనాలు యాంటీ ఆక్సిడెంట్ల మాదిరిగా పనిచేస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ను నిర్మూలిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి తగ్గేలా చేస్తాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**వాపులు, నొప్పులకు..**
చింతకాయల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు కూడా ఉంటాయి. ఇవి శరీరంలోని వాపులను తగ్గిస్తాయి. నొప్పుల నుంచి ఉపశమనం లభించేలా చేస్తాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. చింతకాయల్లో ఉండే సమ్మేళనాలు షుగర్ లెవల్స్ను తగ్గిస్తాయని సైంటిస్టుల అధ్యయనాల్లో తేలింది. ఈ కాయల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు షుగర్ను నియంత్రిస్తాయి. అందువల్ల డయాబెటిస్
ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఈ కాయల్లో యాంటీ మైక్రోబియల్, యాంటీ ఫంగల్ గుణాలు ఉంటాయి. అందువల్ల వీటిని తింటే ఇన్ఫెక్షన్లు తగ్గిపోతాయి. చింతకాయల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు లివర్ను సంరక్షిస్తాయి. ఈ కాయల్లో ప్రొ సయనైడిన్స్ అధికంగా ఉంటాయి. ఇవి లివర్లో ఉండే వ్యర్థాలను బయటకు పంపి లివర్ను క్లీన్ చేస్తాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. ఇలా చింతకాయలను తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలను పొందవచ్చు. అయితే కొందరికి ఈ కాయలను తింటే గ్యాస్ సమస్య రావచ్చు. అలాంటి వారు చింతకాయలకు దూరంగా ఉండాలి.

# దానిమ్మ ఆకుల నీళ్లను రోజూ తాగితే ఎన్నో లాభాలు..

దానిమ్మ పండ్లు మనకు ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తాయి. చూసేందుకు ఈ పండ్లు ఎంతో ఆకర్షణీయంగా ఉంటాయి. చాలా మంది ఈ పండ్లను ఎంతో ఇష్టంగా తింటుంటారు. అయితే దానిమ్మ పండ్లు మాత్రమే కాదు, దానిమ్మ ఆకులు కూడా ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ ఆకుల్లో ఎన్నో ఔషధ విలువలు ఉంటాయి. దానిమ్మ ఆకులను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతుంటే ఎంతో లాభం కలుగుతుందని ఆయుర్వేద వైద్యులు చెబుతున్నారు. ఈ నీళ్లను తాగడం వల్ల పలు వ్యాధులను నయం చేసుకోవచ్చని అంటున్నారు. దానిమ్మ ఆకుల్లోనూ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇవి మనకు పోషణను అందించడంతోపాటు రోగాల నుంచి బయట పడేలా చేస్తాయి. దానిమ్మ ఆకుల నీళ్లను రోజూ ఒక కప్పు మోతాదులో తాగినా అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయని అంటున్నారు.



**నిద్రలేమి సమస్యకు..**
దానిమ్మ ఆకుల నీళ్లను తాగితే జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఈ ఆకుల్లో ఉండే సమ్మేళనాలు పొట్టలో ఉండే అసౌకర్యాన్ని తొలగిస్తాయి. కడుపు నొప్పి నుంచి బయట పడేలా చేస్తాయి. ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే విరేచనాలు తగ్గుతాయి. అజీర్తి, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. దానిమ్మ ఆకుల నీళ్లను తాగడం వల్ల ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. దీంతో నిద్ర చక్కగా పడుతుంది. రాత్రి పూట పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. దానిమ్మ ఆకుల్లో అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ ఆకులు యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలను కూడా కలిగి ఉంటాయి. అందువల్ల ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగితే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్లు తగ్గుతాయి. ముఖ్యంగా సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు, గొంతు నొప్పి వంటి సమస్యలు తగ్గిపోతాయి.

**చర్మ సంరక్షణకు..**
దానిమ్మ ఆకుల్లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ ఆకులతో పేస్టను తయారు చేసి రాస్తుంటే చర్మంపై కలిగే అసౌకర్యం, దురద, గజ్జి, తామర, మొటిమలు వంటి చర్మ సమస్యలు తగ్గుతాయి. చర్మం వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. చర్మంపై ఉండే ఎరుపుదనం పోతుంది. దానిమ్మ ఆకుల నీళ్లను తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్లు బయటకు పోతాయి. దీంతో కణాలు పునరుత్తేజం చెందుతాయి. ముఖ్యంగా చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు. ఈ ఆకుల్లో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో క్యాన్సర్, గుండె పోటు వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

**షుగర్ నియంత్రణకు..**
ఈ ఆకులతో తయారు చేసిన నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ప్రీ డయాబెటిస్ లేదా టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి ఈ నీళ్లు మేలు చేస్తాయి. రోజూ ఈ నీళ్లను తాగుతుంటే షుగర్ను అదుపులో ఉంచుకోవచ్చు. దానిమ్మ ఆకులతో నీళ్లను తయారు చేసిన తరువాత గోరు వెచ్చగా ఉన్నప్పుడు సేవించాలి. అవసరం అనుకుంటే రుచి కోసం తేనె, నిమ్మరసం కలుపుకోవచ్చు. గర్భిణీలు, పాలిచ్చే తల్లులు ఈ నీళ్లను తాగకూడదు. చిన్నారులకు ఈ నీళ్లను తాగించకూడదు. అలర్జీలు ఉన్నవారు కూడా ఈ నీళ్లను తాగడం మంచిదికాదు. దానిమ్మ ఆకులు చాలా శుభ్రంగా ఉండేవి తీసుకుని నీళ్లను తయారు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా ఈ నీళ్లను తాగితే అనేక లాభాలను పొందవచ్చు.

# బాదం టీ తో అనేక లాభాలు

రోజూ ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి మళ్లీ నిద్రించే వరకు చాలా మంది టీ, కాఫీలను సేవిస్తుంటారు. టీ, కాఫీలను తాగడం వల్ల మైండ్ రిలాక్స్ అవుతుంది. శరీరం ఉత్తేజంగా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. తల నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. అయితే టీ, కాఫీలను అతిగా తాగడం ఆరోగ్యానికి అంత మంచిది కాదు. అందుకు బదులుగా ఆరోగ్యకరమైన పానీయాలను తాగాల్సి ఉంటుంది. అలాంటి వాటిల్లో బాదం టీ కూడా ఒకటి. బాదం పాలతో లేదా బాదం పొడితో బాదం టీని తయారు చేస్తారు. ఇది రుచిగా ఉండడమే కాదు, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. ముఖ్యంగా బయట కాకుండా ఇంట్లో బాదం టీని తయారు చేసి తాగితే దాంతో అనేక లాభాలను పొందవచ్చు. బాదంపప్పును పోషకాలకు గనిగా చెబుతారు. అందువల్ల బాదం టీ ని తయారు చేసి తాగితే రుచికి రుచి, పోషకాలకు పోషకాలను పొందవచ్చు.



**చర్మ సంరక్షణకు..**
బాదంపప్పులో విటమిన్ ఇ అధికంగా ఉంటుంది. ఇది యాంటీ ఆక్సిడెంట్గా పనిచేస్తుంది. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తుంది. కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. శరీరంలో అంతర్గతంగా ఉండే వాపులు తగ్గిపోతాయి. దీంతో గుండె పోటు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ లభిస్తుంది. విటమిన్ ఇ శరీర రోగ నిరోధక శక్తిని సైతం పెంచుతుంది. దీంతో సీజనల్ గా వచ్చే దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే జ్వరం నుంచి కూడా త్వరగా కోలుకుంటారు. క్యాన్సర్ కణాలను నాశనం చేసే శక్తి విటమిన్ ఇ కి ఉంటుంది. ఇది చర్మాన్ని సైతం సంరక్షిస్తుంది. చర్మంపై ఉండే ముడతలు, మచ్చలను తొలగిస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారి కాంతివంతంగా ఉంటుంది. యవ్వనంగా కనిపిస్తారు.

**మెదడు ఆరోగ్యానికి..**
బాదంపప్పులో మెగ్నిషియం అధికంగా ఉంటుంది. ఇది నాడీ మండల వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. దీంతో మెదడు చురుగ్గా పనిచేస్తుంది. యాక్టివ్గా ఉంటారు. ఉత్సాహంగా మారుతారు. కండరాల నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా రాత్రి పూట కాలి పిక్కలు పట్టుకుపోయే వారు బాదం టీని తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఈ టీని చక్కెర లేకుండా సేవిస్తే షుగర్ లెవల్స్ను కంట్రోల్లో ఉంచుకోవచ్చు. శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. గుండె ఆరోగ్యం మెరుగు పడుతుంది. బాదంపప్పులో ఉండే ఆరోగ్యకరమైన కొవ్వులు గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఈ పప్పులో పాలీ అన్శాచురేటెడ్, మోనో అన్శాచురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇవి రక్త నాళాల్లో ఉండే కొవ్వును కరిగిస్తాయి. దీంతో గుండె పోటు రాకుండా నివారించవచ్చు.

**ఎముకల దృఢత్వానికి..**
ఈ టీని తాగితే ఫైబర్ కూడా అధికంగా లభిస్తుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తుంది. ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకునేలా చేస్తుంది. కొందరు భోజనం చేసిన తరువాత టీ తాగుతుంటారు. అది తాగితే అసిడిటీ వస్తుంది. కానీ బాదం టీని సేవిస్తుంటే ఆహారం సులభంగా జీర్ణం అవుతుంది. గ్యాస్ సమస్య తగ్గుతుంది. అజీర్తి నుంచి బయట పడవచ్చు. ఈ టీలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా మారుస్తుంది. బాదం టీలో అనేక బి విటమిన్లు ఉంటాయి. ఇవి మెటబాలిజంను మెరుగు పరుస్తాయి. మెదడు యాక్టివ్గా ఉండేలా చేస్తాయి. బాదంపప్పులో ఉండే విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు చర్మానికి ఎంతో మేలు చేస్తాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. కనుక మీరు రోజూ తాగే టీ, కాఫీలకు బదులుగా బాదం టీని తాగితే ఎన్నో ప్రయోజనాలను పొందవచ్చు.



# మింగింది కక్కాలే.. నూక లేని బియ్యం పెట్టాలే!?




ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive





చీఫ్ ఎడిటర్ కట్టా రాఘవేందర్ రావ్ 9063524136, 9908658888

## కాపాడిన "సీఎం రేవంత్ రెడ్డి"ముందు మోకరిల్లాలే! "మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి" ని అబాసపాలు చేయాలని చూశారు!

## "నేటిధాత్రి" దెబ్బకు మిల్లర్లు విలవిల!

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

## "నేటిధాత్రి" కథనానికి ఢిల్లీలో "సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్" కేంద్ర సివిల్ సప్లై శాఖ మంత్రి "ప్రహల్లాద జోషి"తో మంతనాలు.



- మిల్లర్ల తరపున సీఎం రేవంత్ రెడ్డి "కేంద్రమంత్రి" కిమాట ఇచ్చారు?
- కాపాడిన సీఎం రేవంత్ రెడ్డి ముందు మోకరిల్లాలే!
- "ఢిల్లీ"లో రాష్ట్రం పరువు తీయాలని చూసిన మిల్లర్లు.
- రాష్ట్రంలో ప్రభుత్వాన్ని మోసం చేశామని ఒప్పుకోవాలె?
- "ఎఫ్ సిఐ" మేనేజర్ తో అడ్డదారి తొక్కుదాం అనుకున్నారు.
- అడ్డంగా ఇరికిన మిల్లర్లు.. మూసుకుపోయిన దొడ్డి దార్లు?
- బియ్యం లేని మిల్లర్లకు చుక్కలు!
- మిల్లర్ల దిమ్మ తిరిగి భైర్లు కమ్మిన కళ్ళు!
- తప్పు చేశామని ఒప్పుకోవాలె!

హైదరాబాద్, నేటిధాత్రి:

అత్యాశ కొంపకు చేటు అని పెద్దలు ఎప్పుడో చెప్పారు. కాని రాష్ట్రంలో బాయిల్డ్ రైస్ మిల్లర్లు పట్టించుకోలేదు. అందినంత దండుకుందామనుకున్నారు. దోచుకుందామనుకున్నారు. దాచుకుందామనుకున్నారు. కోట్లు కూడబెట్టుకుందామనుకున్నారు. ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నామన్న భయం కూడా లేకుండా బియ్యం బుక్కేశారు. అధికారుల అండతో, కావాల్సినన్ని వడ్లు పెట్టుకున్నారు. బియ్యం చేసి అమ్ముకున్నారు. కాని కేంద్రం ఏం చెబుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ఏం ఆదేశాలిస్తోందన్నది అసలే పట్టించుకోలేదు. రాష్ట్ర వ్యాప్తంగా వున్న సివిల్ సప్లయ్ అదికారుల్లో కొంత మంది అవినీతి పరుల మూలంగా ఏకంగా రాష్ట్ర ప్రభుత్వానికే చెడ్డ పేరు వచ్చేలా చేశారు. కేంద్రం ముందు రాష్ట్ర ప్రభుత్వం పరువు తీసేలా వ్యవహరించారు. దాంతో సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంజాయిషీ చెప్పుకోవాల్సి వచ్చిందని తెలుస్తోంది. ఇది దురదృష్టకరం. బాయిల్డ్ రైస్ మిల్లరు చేసిన తప్పుకు ప్రభుత్వం సమాదానం చెప్పుకోవాల్సి రావడం విచార కరం. ఒక రకంగా చెప్పాలంటే సిఎం. రేవంత్ రెడ్డి స్ధానంలో మరే ఎవరున్నా మిల్లర్ల తాట తీసేవారు. వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపేవారు. వారి ఆస్ధులు జప్తు చేయించేవారు. మిల్లులు మూసేయించేవారు. కాని మానవత్వం ప్రదర్శించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బాయిల్డ్ రైస్ మిల్లర్లు క్షమాపణలు చెప్పుకోవాలి. భవిష్యత్తులో అలాంటి తప్పులు చేయమని వేడుకోవాలి. కొంత మంది అక్రమ బాయిల్డ్ మిల్లర్లు చేసిన పొరపాటుకు సిఎం. రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు కేంద్రాన్ని ఒప్పించేందుకు నానా తంటాలు పడాల్సివచ్చింది. అయినా కేంద్రం ఇంకా ఒప్పుకుంటున్నందన్న నమ్మకం కూడా లేకుండా వుందని తెలుస్తోంది. అయినా కేంద్రం గత కొన్ని సంవత్సరాలుగా బాయిల్డ్ రైస్ తీసుకోమని ఖచ్చితంగా చెబుతూనే వస్తోంది. అయినా రాష్ట్రంలోని సివిల్ సప్లయ్ అదికారులు బాయిల్డ్ రైస్ మిల్లర్లకు వడ్లు ఎలా కేటాయిస్తున్నారు? ఎందుకు కేటాయిస్తున్నారు? పైగా పరిమితికి మించి ఎందుకు వారికి వడ్లు దారాదత్తం చేస్తున్నారు. ఆఖరుకు ఏమైంది. సివిల్ సప్లైశాఖ కొంత మంది మిల్లర్లకు కేటాయించిన 15లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పక్కదారి పట్టించారు. వడ్లను బియ్యం చేసి అమ్ముకున్నారు. ఎప్పటిలాగానే మొత్తం బియ్యం మాయం చేశారు. ప్రభుత్వానికి తీరిక లేదనుకుంటున్నారు. ప్రజా సమస్యల ముందు తమ విషయాలు ప్రస్తానవకు రావనుకున్నారు. బియ్యం అమ్ముకొని తిన్నా పట్టించుకోరనుకున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ తంతు జరుగుతూనే వుంది. కాని ఇప్పుడు మెడమీదకు వస్తుంతదని ఊహించలేదు. దాని నుంచి తప్పించుకునేందుకు ఓ ఎత్తుగడ వేశారు. ప్రభుత్వం కళ్లు కప్పి వారి బండారం బైట పడకుండా చూసుకుందామనుకున్నారు. కాని కదరలేదు. ఆ విషయం నేటిధాత్రి దృష్టికి వచ్చింది. బాయిల్డ్ రైస్ మిల్లర్ల వ్యవహారం మొత్తం వెలుగులోకి తెచ్చింది. రాష్ట్ర ప్రభుత్వ పెద్దలకు తెలియకుండా మాయా మశ్చీంద్ర నాటకాలాడదామనుకున్నారు. ఎఫ్‌సిఐ మేనేజర్ తో చేతులు కలిపారు. ఓ 20 కోట్లకు బేరం కుదుర్చుకున్నారు. అందులో ఒక కోటి రూపాయలు అడ్వాన్సు ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే ఈ విషయం నేటిధాత్రి బైట పెట్టింది. అక్రమ డీల్ ను వెలుగులోకి తెచ్చింది. దాంతో ఆ వ్యూహం బెడిసికొట్టింది. అప్పుడైనా జరిగింది రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చి మంత్రి ఉత్తమ్‌కు చెప్పుకున్నా సరిపోయేది. కాని మంత్రికి తెలియకుండానే వ్యవహారం నడిపిద్దామనుకున్నారు. ప్రభుత్వం కళ్లు గప్పి బియ్యం అమ్ముకున్న సంగతి వెలుగులోకి రాకుండానే అంతా చూసుకుందామనుకున్నారు. కాని విషయం నేటిదాత్రికి చేరింది. దాంతో నేటిధాత్రి కథనం రాసింది. ప్లాన్ వన్ ఫెయిల్ కావడంతో ప్లాన్ బి వేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్నే ఏకంగా ఇరికించే ప్రయత్నం చేశారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని బద్నాం చేయాలని చూశారు. గతంలో ఎప్పుడో మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి రాసిన ఉత్తరంతో కథ కానిచ్చేద్దామనుకున్నారు. ఎఫ్‌సిఐ మేనేజర్ అందుకు సిద్దమయ్యారు. కేంద్ర మంత్రి ప్రహల్లాద్ జోషిని ఒప్పించే బాధ్యత నాది అని ఎఫ్‌సిఐ మేనేజర్ మిల్లర్లను నమ్మించారు. మిల్లర్లు నమ్మారు. రాయబారాలు నడుతున్నారు. అందుకు అవసరమైన బేరాలు మేనేజర్‌తోబాయిల్డ్ రైస్ మిల్లరు నడుపుకున్నారు. ఆ సంగతి కూడా వెంటనే నేటిదాత్రి వెలుగులోకి తెచ్చింది. ఇక బాయిల్డ్ రైస్ మిల్లర్లకు అన్ని దారులు మూసుకుపోయాయి. నేటిధాత్రిలో వచ్చిన వార్త డిల్లీలో సంచనలం సృష్టించింది. కేంద్ర మంత్రికి దృష్టికి ఈ విషయం వెల్లింది. జరిగిన సంగతి మొత్తం ఆరా తీశారు. మిల్లర్ల మీద కేంద్ర మంత్రి కోపంతో ఊగిపోయారు? కేంద్రాన్ని, రాష్ట్రాన్ని మోసం చేయాలని చూశారన్న కోపం మంత్రి మిల్లర్ల మీద ప్రదర్శించారు. ఎట్టిపరిస్ధితుల్లో బాయిల్డ్ రైస్ తీసుకునే ప్రసక్తి లేదని తేల్చి చెప్పారు? మిల్లర్లు ఏదో అనుకుంటే ఏదో అయ్యింది. అదే సమయంలో సిఎం. రేవంత్‌రెడ్డి డిల్లీలో వుండడం మంచిదైంది. ఈ విషయంపై కేంద్ర మంత్రితో మాట్లాడేందుకు సిఎం. రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి వెళ్లినట్లు సమాచారం. ఆ సమయంలో కేంద్ర మంత్రి నేటిధాత్రి కథనాన్ని సిఎం. రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిల ముందు వుంచినట్లు తెలుస్తోంది. అప్పుడు సిఎం. రేవంత్ రెడ్డి ఈ ఒక్కసారి బాయిల్డ్ రైస్‌ను తీసుకునేందుకు ఒప్పించేందుకు ఎంతో శ్రమ పడ్డారని తెలుస్తోంది. సుమారు అరగంట పాటు సిఎం. రేవంత్ రెడ్డి ఈ ఒక్కసారి వున్న బాయిల్డ్ రైస్‌ను తీసుకోవాలని విజ్ఞప్తి చేసినట్లు విశ్వసనీయ సమాచారం. అయితే కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి ఒక్క కండీషన్‌కు ఒప్పుకున్నట్లు కూడా తెలిసింది. సహజంగా బియ్యంలో 16శాతం వరకు నూక వుంటుంది. కాని ఎక్స్‌పోర్టు క్వాలిటీ బియ్యంలో కేవలం 5శాతానికి మించి నూక వుండకూడదు. ఆ రకంగా 15లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం అప్పగిస్తే తీసుకునే ఆలోచన చేస్తామని చెప్పినట్లు సమచారం. అయితే ఇది పూర్తి స్ధాయి అదికారిక ఒప్పందం కాలేదు. మంత్రి పూర్తి స్ధాయి హామీ ఇవ్వలేదు. ఎందుకంటే బియ్యం నాణ్యత, 5శాతం నూక విషయంలో ఖచ్చితమైన నిబంధన పాటిస్తేనే తీసుకునేందుకు కేంద్రం అంగీకారం తెలిపింది. దాంతో మిల్లర్ల గొంతులో పచ్చి వెలక్కాయ పడింది. కేంద్ర ప్రభుత్వం బాయిల్డ్ రైస్‌ను అసలే అంగీకరించడం లేదని తెలిసినా, కమీషన్లకు కక్కుర్తి పడి సివిల్ సప్లై అధికారులు బాయిల్డ్ మిల్లులకు కేటాయించడమే తప్పు. ఆ కేటాయించిన వడ్లను ఆడించి, బియ్యం చేసి అమ్ముకోవడం మిల్లర్లు చేసిన మోసం. ప్రభుత్వం నుంచి ఒత్తిడి వచ్చే సరికి మరో మోసానికి దారి వెతుక్కున్నారు. అందుకే ఒక తప్పు వంద తప్పులు చేయిస్తుందని పెద్దలు చెప్పారు. ఓ వైపు సిఎం. రేవంత్ రెడ్డి ఎలాగో కేంద్రాన్ని ఒప్పించి వచ్చినట్లున్నారు. ఇప్పుడు ఒక వేళ ప్రభుత్వం కేంద్రానికి బియ్యం సమకూర్చమని మిల్లర్లను ఆదేశాలు జారీ చేస్తే ఒక్క బియ్యపు గింజ లేదు. కనీసం వడ్లు వున్నాయా? అదీ లేదు. అటు వడ్లు లేక, ఇటు బియ్యం లేక మిల్లర్లు ప్రభుత్వం ఏ క్షణమైనా ఆదేశాలు జారీ చేస్తే ఏం చేయాలన్నదానిపై తలలు పట్టుకుంటున్నారు. నిన్నటిదాకా ప్రభుత్వాన్ని ఆడించే స్ధాయిలో వున్నామన్న ధీమాతో వున్న మిల్లర్లు ఇప్పుడు కుడితో పడిన ఎలుకల్లా తయారయ్యారు. ప్రభుత్వానికి మిల్లర్లు మాట ఇచ్చినా రాబోయే పంట వరకు ఆగాలి. అంత వరకు ఆగే అవకాశం లేదంటే మిల్లర్లు పొరుగు రాష్ట్రాలనుంచి తక్షణం వడ్లు కొనుగోలు చేయాలి. తెచ్చి వాటిని బియ్యంగా మార్చాలి. అందులో ఇష్టాను సారం నూక వుంటే ఒప్పుకోరు. ఎగుమతులను దృష్టిలో వుంచుకొని 5శాతానికి మించి నూక వుండకూడదు. అలా బాయిల్డ్ బియ్యం సరఫరా చేయాలంటే మిల్లర్ల ప్రాణం తల నుంచి తోకకు వచ్చే పరిస్ధితి కనిపిస్తోంది. ఇప్పటికిప్పుడు వడ్లుకొని, బియ్యం చేసి, నూక 5శాతంతో ఎఫ్‌సిఐకి ఇవ్వాలంటే ఖర్చు తడిసి మోపెడౌతుంది. ఇంత కాలం తిన్నదంతా కక్కినట్లౌవుతుంది. ప్రభుత్వాన్ని మోసం చేస్తూ ఇంత కాలం మిల్లర్ల ఆటలు సాగాయి. కాని ఇకపై సాగేలా లేవు. వారు చేసే పొరపాట్లు వారి చేతనే చెప్పించుకున్నారు. వారి గోతులు వాళ్లే తవ్వుకున్నారు. బియ్యం పెట్టాలంటే నుయ్యి, పెట్టకపోతే వెనుక గొయ్యి లా తయారైంది మిల్లర్ల స్ధితి..పరిస్ధితి.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999